సాహితి
గత వారం పుస్తకాలపై విమర్శ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-10-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 245, పేజీలు : 10+4 వెల : 6.50

ఇరాన్ విమానానికి బాంబు బెదిరింపు 5లో

6న జోడో యాత్రకు సోనియా గాంధీ



## వాయుసేనలోకి 'ప్రచండ'

### స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన యుద్ధ హెలికాప్టర్లు

**న్యూఢిల్లీ :** స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన అత్యాధునిక తేలికపాటి యుద్ధ హెలికాప్టర్ 'ప్రచండ్' భారత వాయుసేనలోకి చేరింది. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నాలుగు 'ప్రచండ్' హెలికాప్టర్లను లాంఛనంగా వైమానిక దళంలోకి ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి, సైనిక ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
పర్వత ప్రాంతాల్లో మోహరింపు కోసం రూపొందించిన 'ప్రచండ్' హెలికాప్టర్లను హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్) తయారు చేసింది. దేశ సైనిక సామర్థ్యాన్ని పెంచేందుకు స్వదేశీ పరిజ్ఞానంతో తేలికపాటి హెలికాప్టర్లను సమకూర్చేందుకు 2020 మార్చిలో ప్రధాని మోడీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదముద్ర వేసింది. తొలుత 15 హెలికాప్టర్ల కోసం రూ.3887 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. వీటిలో 10 హెలికాప్టర్లను వాయుసేనకు, ఐదింటిని సైన్యానికి ఇవ్వాలని నిర్ణయించారు. అందులో భాగంగా సోమవారం నాలుగు 'ప్రచండ్' హెలికాప్టర్లను వాయుసేనలో ప్రవేశపెట్టారు. రానున్న రోజుల్లో మరిన్ని 'ప్రచండ్' హెలికాప్టర్లను సమ కూర్చుకుంటామని వాయుసేన అధికారులు ≫2

## స్వీడిష్ శాస్త్రవేత్తకు వైద్యంలో నోబెల్

### హోమినిన్ జినోమ్‌ను ఆవిష్కరించిన స్వాంటె పాబో



**స్టాక్‌హోం:** అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదిగా భావించే నోబెల్ పురస్కారం 2022కు వైద్యశాస్త్ర విభాగంలో స్వీడన్ శాస్త్రవేత్త స్వాంటెపాబోను ఎంపిక చేశారు. మానవ పరిణామక్రమంలో అంతరించిపోయిన హోమినిన్ జన్యువులను(జీనోమ్‌ను) ఆవిష్కరించినందుకు పాబోను ఈ బహుమతికి ఎంపిక చేశారు. స్వీడన్ స్టాక్‌హోంలోని కరోలిన్‌స్కా ఇనిస్టిట్యూట్‌లోని నోబెల్ బృందం ఈ బహుమతిని ప్రకటించింది. గతేడాది ఇదే రంగంలో ఉష్ణ గ్రాహకాలు, శరీర స్పర్శపై పరిశోధనలకు అమెరికాకు చెందిన డేవిడ్ జూలియస్, అర్డెమ్ పటాపౌటియన్‌లు సంయుక్తంగా నోబెల్ పురస్కారాన్ని గెలుచుకున్నారు. నోబెల్ గ్రహీతలకు 10 లక్షల స్వీడిస్ క్రోనర్లను(దాదాపు 9 లక్షలడాలర్లు) అందిస్తారు. ఈ బహుమతులను ఈ ఏడాది డిసెంబర్ 10న అవార్డు గ్రహీతలకు ≫2

## మునుగోడు సహా దేశంలోని 7 సీట్లకు నవంబర్ 3న ఉప ఎన్నిక




### 7న నోటిఫికేషన్, 14 దాకా నామినేషన్లు

**న్యూఢిల్లీ,అక్టోబరు 3:** దేశవ్యాప్తంగా ఆరురాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ఏడు అసెంబ్లీస్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. వచ్చేనెల 3వ తేదీ పోలింగ్ జరుగుతుందని, నవంబరు ఆరవ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుందని ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూలును విడుదలచేసింది. తూర్పు మహారాష్ట్రలోని అంధేరి, బీహార్‌లోని మోఖామా, గోపాల్ గంజ్, హర్యానాలో అదంపూర్, తెలంగాణలోని మునుగోడు, ఉత్తరప్రదేశ్‌లోని గోలా గోకర్నాథ్, ఒడిశాలోని ధామ్‌నగర్ స్థానాలకు ఉపఎన్నికలు జరగనున్నాయి.
వచ్చే శుక్రవారం ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అవుతుంది. నామినేషన్ల దాఖలుకు ఈనెల 14వ తేదీచివరిరోజు కాగా పరిశీలన15 వతేదీ, ఉపసంహరణకు తుదిగడువు ఈనెల 17 తేదీలుగా ఉంటాయని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీనితో ఇపుడు ఆరురాష్ట్రాల్లోను ఉప ఎన్నికల వేడి పతాకస్థాయికి చేరింది. వివిధ రాజకీయ పక్షాలు బిజెపిని అడ్డుకునేందుకు ఐక్యకూటమిగా అవతరించి ఉప ఎన్నికలనుంచే తమ కట్టవ్యూహం అమలుకు సిద్ధం అవుతున్నాయి.

**ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్**

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో మునుగోడులో ఉప ఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన రాజగోపాల్‌రెడ్డి.... అనంతరం బిజెపిలో చేరారు. ఇక్కడ బిజెపి,టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తలపడుతున్నాయి. మూడు పార్టీలకు ఈ విజయం తప్పనిసరి కావడంతో బాగా ఫోకస్ పెట్టాయి. బిజెపి దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే బిజెపి యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. దసరా తర్వాతి రోజు నుంచి మునుగోడుపై దండయాత్రకు కమలనాథులు సిద్ధమవుతున్నారు. 7వ తేదీ నుంచి మునుగోడుపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఫోక్ చేయనున్నారు. ప్రతి నేత,ప్రతి ఇంటిని టచ్ చేసేలా ప్రచారానికి సంబంధించిన ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. ఈనెల 7న మునుగోడులో అన్ని గ్రామాల్లో బిజెపి బైక్ యాత్రలు నిర్వహించనుంది. 10వ తేదీన బూత్ కమిటీ సభ్యులతో బండి సంజయ్ ఆధ్వర్యంలో మీటింగ్ జరగనుంది. 189 గ్రామాల్లో జరగనున్న బైక్ యాత్రలో స్టీరింగ్ కమిటీ సభ్యులు, మండల ఇన్‌చార్జీలు,ఇతర ముఖ్యనేతలు పాల్గొననున్నారు.

# కార్మిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం

- భద్రతపాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు
- ప్రతి కార్మికునికి విధిగా బీమా సౌకర్యం
- ప్రభుత్వ పారిశ్రామిక, కార్మిక చట్టాన్ని అమలుచేయని పరిశ్రమలు సీజ్: సిఎం జగన్




**విజయవాడ, అక్టోబరు3, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని కార్మిక భద్రతా చర్యలను సరిగ్గా పాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిర్ణయించింది. కార్మిక విధానాన్ని విస్మరించిన పరిశ్రమలను సీజ్ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇటీవల వివిధ పరిశ్రమలో చోటు చేసుకున్న పరిణామాలను అధ్యయనం చేసి ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని అమలుచేయని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది, ఆయా పరిశ్రమలను మూసివేయాల్సినసందర్భాలో అక్కడ పనిచేసే కార్మికులకు ప్రత్యామ్నయం కల్పించే దిశలో ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించింది. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఈ నిర్ణయాలను అమలు చేస్తోంది. ఇందుకు వీలుగా ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. ప్రతి కార్మికునికి విధిగా బీమా సౌకర్యం కల్పించే దిశలో ఆదేశాలను ప్రభుత్వం జారీ చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమలో సేఫ్టీ మేథడ్స్‌ను అమలు చేస్తోంది. ఇప్పటికే అన్ని పరిశ్రమలో కచ్చితంగా కార్మిక భద్రతా చర్యలు పాటించాలని ప్రభుత్వం కీలకాదేశాలు జారీ చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం ఈ చర్యలను చేపట్టింది. సమాచార, ప్రజాసంబంధాల విభాగం నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి కార్మిక సంక్షేమంపై సీఎం జగన్ అధికారులకు పలు సూచనలు చేస్తున్నారు. కార్మిక,పారిశ్రామిక విభాగాలకు చెందిన అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలక మార్గదర్శకాలు జారీ చేసారు. ఈ సందర్భంలో ఆయన రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలపై నిరంతర పర్యవేక్షణను కార్మిక శాఖ చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించిన నివేదికలను జిల్లా కలెక్టర్లు, కార్మిక శాఖలో ఉన్నతాధికారులు రాబట్టుకోవాలన్నారు. అభివృద్ధి చెందిన పాశ్చాత్యదేశాల్లో కాంప్లియన్స్ నివేదికలు ఇవ్వకపోతే భారీ జరిమానాలు విధిస్తారన్నారు. ఇటు వంటి విధానం మనం తీసుకునే భద్రతా చర్యల్లో ఇది అంతర్భాగం కావాలన్నారు. పారిశ్రామిక ప్రమాదాలు బాధ్యులైన వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎవరైనా ప్రమాదాల్లో మరణిస్తే రూ.50లక్షలు ఇచ్చే విధంగా పారిశ్రామిక భద్రతా చట్టంలో అంతర్భాగంగా రావాలన్నారు. ప్రమాదకర పరిశ్రమల పరిశీలనకు కమిటీలు ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి జగన్ అధికారులకు మార్గదర్శకాలను జారీ చేసారు. పరిశ్రమలో చోటు చేసుకుంటున్న ప్రమాదాల విషయంలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రమాదాలకు కారణాలను అన్వేషించాలన్నారు. ఎలాంటి పరిశ్రమలు ఏయే ప్రాంతాల్లో ఉన్నాయన్న దానిపై ఈ అట్లాస్‌లో వివరాలు పొందుపర్చాలన్నారు. కేటగిరి ప్రకారం ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్న దానిపై ఈ అట్లాస్ ఉపకరించే విధంగా ఉండాలన్నారు. పరిశ్రమలు దాఖలు చేసే కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా చూడాలన్నారు. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై పెట్టాలన్నారు.
కేవలం పరిశ్రమల్లోనే కాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కూడా నిబంధనలు అమలు చేయాల్సి వుందన్నారు. ప్రమాదాల నివారణ, కార్మికులకు భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్కరణలను చేపట్టిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన ప్రభుత్వం ఎంత గుణాత్మకంగా వ్యవహరిస్తోందో, అదే దిశలో కార్మికుల సంక్షేమం,భద్రత కోసం చర్యలు తీసుకుంటుందన్నారుఇండస్ట్రియల్ పార్కులను వీటన్నింటిని సూచిస్తూ ఇండస్ట్రియల్ అట్లాస్‌ను రూపొందించాలని నిర్ణయించామన్నారు. ఫ్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం,థర్డ్ పార్టీ తనిఖీలు జరగాలన్నారు. పరిశ్రమల భద్రత, పర్యావరణ పరిరక్షణకు అమలు చేస్తున్న నిబంధనల పరిశీలనకు జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అందుకు సంబంధించి ఉత్తర్వులను జారీ చేసినట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. జిల్లాస్థాయి కమి ≫2

## తెలంగాణ సర్కార్‌కు రూ.3,800 కోట్ల జరిమానా

### మార్గదర్శకాలు పాటించడం లేదంటూ ఎన్‌జిటి ఆగ్రహం

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త :** జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ)లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. తాను ఇచ్చిన తీర్పును అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాకుండా భారీగా 3,800 కోట్ల రూపాయల మేర జరిమానా విధించింది. ఘన, ద్రవ్య వ్యర్థాల నిర్వహణలో గతంలో జారీ చేసిన మార్గదర్శకాలు, తీర్పులు అమలు చేయలేదంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని జాతీయ హరిత ట్రైబ్యునల్ తప్పుపడుతూ 3,800 కోట్ల రూపాయల చొప్పున జరిమానా చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ మొత్తాన్ని రెండు నెలల్లో ప్రత్యేక అకౌంట్‌లో జమ చేయాలని ఆదేశించింది. తదుపరి వ్యర్థాల నిర్వహణకు సత్వర చర్యలు చేపట్టి వాటి పురోగతిని గూర్చి తెలియచేయాలనితెలిపింది. కాగా తెలంగాణలోని మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య, వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేయడం ≫2



### కరోనా సమాచారం

| ప్రపంచంలో | |
|---|---|
| మొత్తం బాధితులు | 62.35 కోట్లు |
| మరణాలు | 65.50 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 2991 |
| మరణాలు | 8 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 73 |
| మృతులు | 0 |

## 'సుప్రీం' ఆదేశాలమేరకే 'దసపల్లా'పై సర్కార్ నిర్ణయం



### అత్యున్నత న్యాయస్థానం తీర్పును అమలు చేయాల్సిందే

తీర్పులన్నీ గత ప్రభుత్వాల హయాంలోనివే

టిడిపి కార్యాలయం కూడా దసపల్లా భూముల్లోనిదే

అసత్యకథనాలను తీవ్రంగా ఖండిస్తున్నా: వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, అక్టోబరు 3, ప్రభాతవార్త:** దసపల్లా భూములపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఆ భూములపై టిడిపి అనుకూల పత్రికల్లో ప్రచురించిన అసత్య కథనాలను, ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. దసపల్లా భూములవివాదంలో భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలుచేయాల్సిన అనివార్య పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. దసపల్లా భూముల్లో మొత్తం 82 ఎకరాలకు సంబంధించిన వివాదంపై టిడిపి హయాంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు అప్పటి అడ్వకేట్ జనరల్ సూచనలకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దసపల్లా భూముల వివాదంపై వివిధ అప్పీళ్ల దశలు ముగిసిన అనంతరం డివిజన్ బెంచ్ ఆదేశాలను ఆమోదించడం జరిగిందన్నారు. దసపల్లా హిల్స్ సర్వే నెంబర్ 1197, 1196, 1028, 1027లోని భూములకు రాణి కమలాదేవిని యజమానిగా నిర్ధారిస్తూ భారత అత్యున్నత న్యాయ స్థానం తీర్పు చెప్పిందని వివరించారు.
ఆ మేరకు 2015 ఫిబ్రవరి 25న టిడిపి హయాంలోనే సుప్రీంకోర్టు అడ్వకేట్ జనరల్ వేణుగోపాల్ రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేసినట్టు వివరించారు. భారత అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల్ని రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా అమలుచేయాల్సిందే తప్ప.. మరో మార్గం లేదన్నారు. ఆ మేరకు దసపల్లా భూములకు సంబంధించి హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశాలను ఆమోదించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు విజయసాయిరెడ్డి వివరించారు. అయితే... కొన్ని పత్రికలు... కొందరు వ్యక్తుల రాజకీయ, స్వార్థ ప్రయోజనాలను ≫2

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు అభినందనీయం

### శ్రీవారిని దర్శించుకున్న గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్

**తిరుమల,అక్టోబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠంలో జరుగుతున్న శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భక్తులను ఆకట్టుకునేలా పుణ్యక్షేత్రం తిరుమలను, స్వామివారి ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అభినందించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఏడవరోజు సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర గవర్నర్ హరిచందన్ కుటుంబసభ్యులతో తిరుమలకు చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికారు. ఆలయంలో గవర్నర్ దంపతులు తొలుత ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని ఏడుకొండల వెంకన్నను దర్శించుకుని, ఆశీస్సులందుకున్నారు. అద్దాలమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఓ ధర్మారెడ్డి శ్రీవారి ప్రసాదాలను,చిత్ర పటాన్ని అందించారు.






సోమవారం నెల్లూరులో వెంకయ్య నాయుడు ఆత్మీక అభినందోత్సవంలో ప్రసంగిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

## వెంకయ్య వ్యక్తిత్వం స్ఫూర్తిదాయకం

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడి ఆత్మీయ అభినందన సభలో స్పీకర్ ఓమ్ బిర్లా

ట్రస్టు ఉచితంగా శిక్షణ, భోజనవసతి ఇవ్వడం విశేషమన్న స్పీకర్

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** వెంకయ్యనాయుడు వ్యక్తిత్వం..మాతృభూమి పట్ల ఆయనకున్న అంకితభావం..అన్నింటినీ మించి పేద, అణగారిన వర్గాలకు సేవచేయాలన్న వారి అలుపెరుగని ఉత్సాహం ఆదర్శనీయమైనవని లోక్‌సభ స్పీకర్ ఓమ్‌బిర్లా పేర్కొన్నారు. సోమవారం నెల్లూరులోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో జరిగిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడి ఆత్మీయ అభినందనసభకు స్పీకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేసినా వెంకయ్యనాయుడు తమదైన విలక్షణమార్గంలో ప్రజలకు దగ్గరగానే వున్నారన్నారు. తాను ఆయన మార్గదర్శకత్వం, సలహాలు, సూచనలను స్వాగతిస్తానని వెంకయ్యనాయుడు ఆలోచనల నుండి స్ఫూర్తిని పొందుతూనే వున్నానన్నారు. లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించిన సమయంలో ఆయన అందించిన సలహాలు- సూచనలు మరువలేనివన్న ఓమ్‌బిర్లా తర్వాత కాలంలో అవి తనకెంతో ఉపయోపడ్డాయన్నారు. ముప్పవరపు వెంకయ్యనాయుడు దశాబ్దాలుగా వేలాది మంది పార్టీ కార్యకర్తల జీవితాలను ప్రభావితం చేశారన్న ఆయన వారిని రాజకీయాలలో ఉన్నతమైన విలువలు కలిగివుండే నిజమైన వ్యక్తులుగా తీర్చిదిద్దారన్నారు.
వెంకయ్యనాయుడు దిశానిర్దేశంతో కొనసాగుతున్న స్వర్ణభారతిట్రస్ట్ ఎంతో ప్రత్యేకమైనదిగా పేర్కొన్న లోక్‌సభ స్పీకర్ ఉచిత శిక్షణ-ఉచిత భోజనవసతితో సాగే ట్రస్ట్ కార్యకలాపాలు తనను ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. ట్రస్ట్ నిబద్ధత వెనుక వెంకయ్యనాయుడి దార్శనికత, అంకితభావం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయన్నారు. ట్రస్ట్‌లో నేడు ప్రారంభించిన డ్రోన్ పైలెట్‌శిక్షణా కార్యక్రమాన్ని ఒక ఉదాహరణగా తీసుకుంటే అది రైతులకేకాకుండా అన్ని రంగాలలో యువత ఉపాధి పొందేందుకు ఎంతో సహాయపడుతుందన్నారు. డ్రోన్ల వినియోగం ద్వారా వ్యవసాయరంగంలో ఎరువులు, పురుగుమందుల పరిమాణాన్ని చక్కగా వినియోగించుకోవచ్చన్న ఓమ్ బిర్లా ఇటువంటి సాంకేతిక వినియోగం వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పు ≫2



అహ్మదాబాద్‌లోని సబర్మతి ఆశ్రమంలో సోమవారం రాష్ట్రపతి ముర్ము గాంధీ చరఖా తిప్పుతూ నూలు వడికిన దృశ్యం

# కార్మిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం

≫ టీలు ఆయా పరిశ్రమలన్నింటిని మూడు నెలలలోపు తనిఖీ చేసి, నివేదికలను సమర్పించాల్సి ఉంటుంది. ప్రమాదకర పరిశ్రమలు, ఖనిజాలు, రసాయనాల నిల్వచేసి, తయారు చేసేవి, రక్షణ రంగానికి అవసరమైన పేలుడు పదార్థాల నిల్వ, తయారీ కర్మాగారాలు, ప్రమాదాలు జరగడానికి ఆస్కారమున్న రెడ్ కేటగిరిలో ఉండే పరిశ్రమలపై ఖచ్చి తంగా జిల్లా స్థాయి కమిటీలు పర్యవేక్షణ నిర్వహించాల్సి ఉంటుంది. అందుకు అనుగుణంగా నివేదికను రూపొందించి అందజేయాల్సి వుంటుంది. ఈ కమిటీల్లో చైర్మన్‌గా జిల్లాజాయింట్ కలెక్టరు, ఇన్‌స్పెక్టరు ఆఫ్ ఫ్యాక్టరీస్, ఇన్‌స్పెక్టరు ఆఫ్ బాయిలర్స్, కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి, డిప్యూటి ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరు, జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి, జిల్లా పరిశ్రమలశాఖ అధికారులుంటారు.

కమిటీల విధివిధానాలపై ఇప్ప టికే అధికారులు రూపొందించిన నివేదికలపై. ముఖ్యమంత్రి జగన్ తాజా అంశాలపై అధికారులను ఆరా తీసారు. ఈ కమిటీలు గుర్తించిన లోపాలను సరిచేసి, అందుకు సంబంధించిన నివేదికను నిర్దేశిత నమూనాలో 30రోజులలోపు పరిశ్రమల నిర్వాహకు లకు అందించాలన్నారు. ఈ కమిటీల నివేదికలను ఖచ్చితంగా ఆయా కంపెనీలు, ఫ్యాక్టరీలు అమలు చేసి తీరాల్సి వుంటుందని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో పారిశ్రామిక భద్రత కోసం ప్రత్యేక విధానాన్ని అమలులోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పర్యవేక్షణ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పరి శ్రమలో ఎటువంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక ప్రమాదాల నివారణకు ఒక పారిశ్రామిక భద్రత విధానం ఉండాలని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు. ఈ దిశలోనే గతంలో మనం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా సేఫ్టీ పాలసీని తీసుకుని రావడం జరుగుతుందన్నారు. పరిశ్రమల భద్రత కోసం ప్రస్తుతమున్న రెగ్యులేటరీ వ్యవస్థలన్ని సెఫ్టీ పాలసీ కిందకు తీసుకుని రావాలనే దిశలో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు. ప్రభుత్వ విభాగాలు కొనుగోలు చేసే వస్తుసేవల్లో కనీసం 25శాతం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల నుంచి కొనుగోలు చేసే విధంగా ఆదేశాలు జారీ చేసామన్నారు.

అందులోను నాలుగు శాతం ఎస్సీ, ఎస్టీ మహిళా యాజమాన్యాలు నిర్వహిస్తున్న సంస్థల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. ఇలా చేసిన కొనుగోళ్లకు చెల్లింపులు ఎప్పటికప్పుడు జరుగుతాయని స్పష్టం చేసారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నూతన పారిశ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించాలన్నారు.

# 'స్వర్ణభారత్' సేవలు అద్వితీయం

## లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

**వెంకటాచలం(నెల్లూరు), అక్టోబర్ 3 ప్రభాతవార్త:** అంత్యోదయ మార్గంలో గ్రామీణ ప్రజలకు, యువతకు, అణగారిన వర్గాలకు స్వర్ణభారత్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమని లోక్‌సభ సభాపతి ఓం బిర్లాతెలిపారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని, స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఏర్పాటు చేసిన ప్రతిభ పురస్కారాలు కార్యక్రములో వెంకయ్యనాయడుతో కలిసి లోక్‌సభ సభాపతి బిర్లా పాల్గొన్నారు. ముందుగా అక్షర విద్యాలయంలో సోమా సాంకేతిక శిక్షణా సంస్థ ద్వారా యువతకు ఉచితంగా పలు శిక్షణా కార్యక్రమాలు పరిశీలించారు. సోమా అతిది గృహములో ఏర్పాటు చేసిన విజయ సారది డ్రైవింగ్ పాఠశాలను ప్రారంభించారు. స్వామి వివేకానంద విగ్రహనికి పూలమాలలు వేసి నివాళ్లుర్పించారు. అక్కడ నుంచి స్వర్ణభారత్ ట్రస్ట్‌కు చేరుకోని ట్రస్ట్ అందిస్తున్న పలు సేవా కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పారా మెడికల్ కోర్సు శిక్షణ కేంద్రాన్ని, కౌసల్య సదన్‌లో ఏర్పాటు చేసిన ప్రజ్ఞడ్రోన్ పైలట్, ట్రైనింగ్ కేంద్రాన్ని ప్రారంభించి అక్కడ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సభాపతి బిర్లా మాట్లడుతూ జీవితంలో యువత నిలదొక్కకునేందుకు డ్రైవింగ్, శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం, అదే విదంగా ఈరోజు పుష్కలమైన అవకాశాలు ఉన్న డ్రోన్ పైలట్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం అనందంగా ఉందిని తెలిపారు. కోవిడ్ సమయంలో వైద్య శిబ్బది కోరత ప్రస్పటంగా కనిపించిందని, ఈ నేపద్యంలో పారా మెడికల్ కోర్సులు ద్వారా వైద్య రంగములో సహయకుల కోరత తీరగలదని ఆకాంక్షించారు. పార్టీలో వెంకయ్యనాయడుని విద్యార్థి దశ నుంచి చూస్తు, అనేక విషయాలు నాయడు వద్ద నుంచి నేర్చుకున్నామన్నారు. ఇప్పుడు ఈస్దితికి రావటానికి వెంకయ్యనాయడు కృషి ఉందన్నారు. రాజకీయాలతో సంబందం లేకుండా నాయుడు అందిస్తున్న సేవలు స్పూర్తినిచ్చాయన్నారు. ఈతరానికి స్పూర్తిని పంచే నాయకుల్లో అయన ప్రధమ స్దానంలో ఉంటారని తెలిపారు రాజకీయాలల్లో బీజిగా ఉన్నా, స్వర్ణభారత్ ట్రస్ట్‌లు ఏర్పాటు ఎంతో మంది నగ్రామీణ యువతకు ఉపాది విద్య అవకాశాలు కల్పించి ఎంతో మందికి ఆదర్శంగా నిలచారన్నారు.

మహిషాసుర మర్దనినృత్యం ప్రదర్శించిన మెయిళ్ల అశ్రతారెడ్డినివెంకయ్యనాయడు, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా సన్మానించారు. ఈకార్యక్రంలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, సుజనాచౌదరి ,జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎస్పీ విజయరావు, జేసి కుర్మానాద్. నగర కమిషనర్ హరిత, ఆర్డివో మాలోల, ట్రస్ట్ చెర్మన్,, కామినేటి శ్రీనివాసరావు, స్వర్ణభారత్ ట్రస్టీ దీపావెంకట్, ముప్పవరపు పౌండేషన్ చెర్మన్ హర్షవర్ధన్ నాయడు, గంగాదార్‌శాస్త్రీ, తదితరులు పాల్గొన్నారు.



సోమవారం వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ కార్యక్రమంలో స్పీకర్ ఓంబిర్లాను సన్మానిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

# స్ఫూర్తిదాయకం

≫ లను తీసుకువస్తుందన్నారు. ఉద్పాతకత పెరుగు తుందని.. రైతులు ఆర్థికంగా మరింతగా బలపడేందుకు సహాయపడుతుందన్నారు. తద్వారా అన్నదాతలు ఆత్మనిర్భరమార్గంలో పయనిస్తారన్న ఆయన ఈ విధంగా అనేకమైన కీలకమైన రంగాలలో సాధికారతకు పెద్దపీట వేస్తూ స్వర్ణభారతిట్రస్ట్ కీలకపాత్ర పోషిస్తోందన్నారు.

**ప్రజల గురించి ఆలోచించినందునే ఉన్నతస్థాయి : వెంకయ్యనాయుడు**

సన్మానగ్రహీత..మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎప్పుడూ ప్రజల గురించి ఆలోచించడం..వారి సంక్షేమాన్ని పట్టించుకోవడమే తనను ఉన్నతస్దానానికి చేర్చింద న్నారు. నా ఇన్నేళ్ల అనుభవం నుండి సూచన ఒక్కటేనన్న ఆయన ఇతరపార్టీల వారు మన ప్రత్యర్థులేకానీ..శత్రువులు కాదని అందరూ భావించాలన్నారు. నెల్లూరు ఆత్మీయ అభినందనోత్సవంలో భాగంగా మిత్రులు ఏర్పాటు చేసిన ర్యాలీకి ప్రజల నుండి లభించిన స్పందన మరువలేనిదన్న వెంకయ్యనాయుడు నన్ను గుండెల్లో పెట్టుకున్న వారి అభిమానం నిరుపమానమైందన్నారు. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇతర మిత్రులు నిర్వహించిన ఈ ఆత్మీయ అభినందనోత్సవంలో చిరకాలమిత్రులు.. శ్రేయోభిలాషులు, ఆత్మీయులు, పురప్రముఖులను కలవడం ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. పార్టీలకతీతంగా జిల్లా ప్రజలు చూపిన ఆదారాభిమానాలు..అందించిన సహకారం..తోడ్పాటు వల్లే తాను ఈరోజు ఉన్నత మైన స్థానంలో నిలిచానన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యానాయుడుకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు.

కాగా ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి (నెల్లూరు), మాగుంట శ్రీనివాసులరెడ్డి (ఒంగోలు), ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణచక్రవర్తి, వాకాటి నారాయణరెడ్డి, నెల్లూరు నగర మేయర్ స్రవంతి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరురూరల్), రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి (కావలి), కిలివేటి సంజీవయ్య (సూళ్ళూరుపేట), మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ధ్వారకానాథ్, స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, ఏపి స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ మేరుగ మురళి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దొంతు శారద, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పొనకా దేవసేన జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు కమీషనర్ హరిత, నెల్లూరు ఆర్‌డిఓ మలోల, తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నరేగా బకాయిల చెల్లింపునకు కేంద్ర మంత్రి సానుకూలం

## ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు

**తిరుపతిరూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి చెల్లించాల్సిన బకాయిలు రూ.1453 కోట్ల రుపాయాల చెల్లించుటకు కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి బుడి ముత్యాలనాయుడు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సవివరంగా తెలియజేసి, కేంద్రం నుండి రావాల్సి నరేగా బకాయిలను విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. కేంద్ర అనుసంధాన పథకాలలో పేదలకు కొన్ని వెసులుబాటు కోసం వినతిపత్రం అందించినట్లు తెలిపారు. పండ్ల తోటల రైతులకు 05 ఎకరాల వరకే వెసులబాటు ఉందని, 10 ఎకరాలు ఉన్న రైతులను పెద్ద రైతులుగా గుర్తిస్తున్నామని, పెద్దరైతుల పంటలు పండక పేద రైతులు గానే ఉండిపోతున్నారన్నారు. 10 ఎకరాలకు అర్హత ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కోరామని తెలిపారు.

# జరిమానా

≫ లేదని పర్యా వరణ సురక్షా అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన పిటీషన్‌ను 2014 సంవత్సరంలో సుప్రీంకోర్టు ధర్మాసనం జాతీయ హరిత ట్రైబ్యునల్‌కు బదిలీ చేసింది. 351 నదీ పరీవాహక ప్రాంతాలు, 124 నగరాల్లో గాలి కాలుష్యం, 100 కాలుష్య కారక పారిశ్రామిక ప్రాంతాలు, అక్రమ ఇసుక మైనింగ్‌లపై చర్యలు తీసుకోవాలని సురక్షా స్వచ్ఛంద సంస్థ పిటీషన్ వేసింది. అయితే రెండు విషయాలను మాత్రమే ట్రైబ్యునల్ విచారణకు స్వీకరించింది.

# వైద్యంలో నోబెల్

≫ అందజేస్తారు. వివిధ భాగాల్లో నోబెల్ పురస్కారం కోసం ఎంపికైనవారి పేర్లను వరుసగా వారంరోజులపాటు వెల్లడిస్తారు. మంగళవారం భౌతికశాస్త్రం, బుధవారం రసాయనశాస్త్రం, గురువారం సాహిత్యం, శుక్రవారం ప్రపంచ శాంతికి కృషి చేసినవారిని, అక్టోబర్ 10న అర్థశాస్త్రంలో ఎంపికైనవారి పేర్లను ప్రకటిస్తారు.

స్వీడన్‌కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్తగా పేరుగాంచిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరుమీద వివిధ రంగాల్లో కృషి చేసినవారికి ప్రతిఏటా ఈ బహుమతులను అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ బహుమతుల కోసం కొంత ధనాన్ని సమకూర్చిన నోబెల్ ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. తన మరణానంతరం వివిధ రంగాలలో కృషి చేసినవారికి తన పేరుమీద అవార్డులు ప్రదానం చేయాలని ఆయన ట్రస్ట్‌కు సూచించారు. 1896లో నోబెల్ మరణించగా, 1901 నుంచి ఆయన ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:03/10/22

DAY - SINGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 656472
2nd Prize Rs.7000/- 48332
3rd Prize Rs.3500/-
16232 20971 48468 59657 64026
64584 70701 73007 79651 82597
4th Prize Rs.200/-
0494 1142 5224 5328 5628 6613 7113
7791 8578 9371
5th Prize Rs.100/-
1787 1885 2297 2865 2990 3933 4842
6357 8132 9082
6th Prize Rs.50/-
0182 1921 3646 4844 6212 7429 8833
0240 2156 3725 4985 6220 7556 8873
0253 2269 3856 5095 6274 7587 9036
0583 2310 3872 5234 6328 7613 9095
0642 2406 4008 5350 6386 7645 9112
0717 2609 4073 5681 6444 8004 9256
0905 2628 4113 5856 6695 8017 9326
0969 2759 4229 5862 6736 8096 9386
1119 2779 4239 5906 6862 8110 9703
1293 2959 4256 5974 6870 8165 9709
1430 2962 4385 6045 6914 8170
1443 3356 4480 6076 6959 8201
1543 3423 4558 6102 7130 8340
1550 3473 4707 6151 7140 8563
1789 3639 4824 6163 7304 8615

DAY - KUIL SERIES Dr No:155
1st Prize Rs.100000/- 759319
2nd Prize Rs.7000/- 37253
3rd Prize Rs.3500/-
01247 06648 13911 25634 29727
34054 62330 74934 87380 90893
4th Prize Rs.200/-
0601 0816 2643 2825 4131 5530 5824
6586 7178 7299
5th Prize Rs.100/-
0088 2019 2046 3102 3270 3280 4784
6562 6835 8228
6th Prize Rs.50/-
0081 0873 2796 4644 5944 7640 9143
0124 1160 2914 4740 5946 7658 9202
0220 1282 3198 4777 6087 7908 9206
0271 1474 3202 4792 6134 7947 9480
0344 1525 3357 4798 6223 8009 9500
0373 1570 3389 4886 6498 8035 9569
0455 1600 3396 4945 6724 8096 9752
0513 1640 3428 5083 6732 8177 9834
0553 1853 3635 5109 6891 8258 9852
0574 1968 3647 5141 7133 8307 9993
0680 2050 3775 5181 7268 8414
0733 2224 4224 5230 7345 8516
0812 2562 4526 5411 7479 8664
0833 2579 4529 5581 7537 8744
0845 2612 4614 5724 7557 9024

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:03/10/22

DAY - ROSA SERIES Dr No:155
1st Prize Rs.100000/- 437951
2nd Prize Rs.7000/- 68980
3rd Prize Rs.3500/-
11240 25707 26192 37692 41082
54283 54456 61060 94047 99817
4th Prize Rs.200/-
0865 2845 3025 4449 4916 7281 7412
8656 9332 9783
5th Prize Rs.100/-
0266 3932 6270 6618 6728 7455 7935
8195 9160 9981
6th Prize Rs.50/-
0152 1432 3719 5397 6197 7743 9225
0283 1530 3842 5401 6199 7793 9242
0306 1664 3883 5416 6264 7804 9339
0395 2144 4100 5575 6266 8060 9474
0440 2238 4122 5610 6398 8191 9535
0521 2386 4150 5625 6455 8264 9588
0526 2398 4286 5634 6632 8288 9641
0531 2422 4462 5680 6683 8379 9692
0611 2577 4489 5739 6820 8415 9806
0635 2993 4934 5789 7119 8654 9873
0938 3032 4983 5795 7202 8860
1256 3160 5083 5834 7339 8922
1309 3171 5187 6105 7347 9029
1394 3335 5211 6163 7427 9063
1419 3351 5254 6195 7532 9098

DAY - DEER SERIES Dr No:155
1st Prize Rs.100000/- 279438
2nd Prize Rs.7000/- 62102
3rd Prize Rs.3500/-
17842 17853 20203 33699 39678
41247 45291 57027 80350 80662
4th Prize Rs.200/-
1401 3805 4329 4823 5199 5461 7207
8018 8749 9585
5th Prize Rs.100/-
1650 1714 2290 2333 3130 4323 4774
6689 7358 7433
6th Prize Rs.50/-
0153 2241 3956 4744 6041 7155 8965
0236 2243 3962 4814 6047 7335 8968
0318 2463 3977 4819 6080 7571 9040
0439 2608 4024 4891 6088 7642 9050
0650 2687 4033 5064 6193 7691 9066
0729 2790 4047 5180 6241 7967 9219
0821 2900 4154 5270 6411 7997 9221
0955 3195 4155 5273 6547 8007 9660
0997 3379 4179 5321 6554 8102 9934
1113 3420 4369 5331 6711 8180 9943
1153 3435 4408 5427 6733 8350
1429 3543 4567 5767 6872 8682
1553 3570 4574 5787 6876 8690
1982 3780 4673 5895 6946 8789
2238 3793 4723 5963 7097 8865

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:03/10/22

DAY - THANGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 988827
2nd Prize Rs.7000/- 58806
3rd Prize Rs.3500/-
20030 25399 36542 43138 55223
55348 56632 58299 65938 81387
4th Prize Rs.200/-
0028 0515 1885 2307 2497 3532 5049
6172 8463 9116
5th Prize Rs.100/-
0489 0822 0878 1153 3442 4102 4394
7160 8706 9541
6th Prize Rs.50/-
0035 1206 2961 4558 6223 7102 8367
0175 1258 2992 4650 6325 7119 8602
0258 1285 3120 4723 6394 7148 8877
0304 1530 3132 4801 6439 7303 8937
0413 1566 3184 5027 6495 7309 9099
0466 1671 3306 5134 6531 7398 9145
0476 1786 3333 5218 6600 7436 9187
0478 1994 3513 5236 6617 7442 9253
0586 2055 3591 5248 6627 7455 9345
0596 2199 3813 5575 6792 7536 9642
0662 2293 4018 5610 6808 7546
0688 2457 4052 5651 6860 7744
0772 2475 4130 6072 6949 7900
0774 2558 4326 6104 7000 8210
0960 2801 4555 6126 7091 8318

DAY - VAIRAM SERIES Dr No:14
1st Prize Rs.50000/- 355746
2nd Prize Rs.7000/- 73527
3rd Prize Rs.3500/-
56330 61113 69185 73448 76648
80035 89474 91306 94917 97573
4th Prize Rs.200/-
0227 1881 2579 2847 3540 5054 5910
8088 8432 9983
5th Prize Rs.100/-
1256 1467 2413 2748 2880 6283 6379
7208 9799 9999
6th Prize Rs.50/-
0029 1188 2984 4129 6197 7606 9262
0040 1308 3166 4292 6279 8004 9367
0123 1326 3186 4371 6333 8194 9450
0138 1383 3274 4530 6539 8340 9616
0150 1397 3321 4537 6554 8447 9682
0214 1413 3411 4892 6581 8464 9703
0301 1427 3427 4950 6595 8723 9766
0431 1442 3456 5114 6601 8865 9787
0492 1487 3499 5223 6785 8934 9820
0511 1717 3506 5320 6877 8991 9968
0605 2196 3626 5600 6907 9028
0610 2217 3769 5792 6958 9090
0788 2356 3958 5876 6963 9126
0966 2410 4088 5914 7031 9166
1021 2454 4106 6132 7231 9189

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:03/10/22

DAY - NALLANERAM SERIES Dr No:155
1st Prize Rs.50000/- 275767
2nd Prize Rs.7000/- 89753
3rd Prize Rs.3500/-
01557 19702 27129 32732 38405
40466 45502 52859 64288 94918
4th Prize Rs.200/-
0388 1089 1664 2133 2814 4269 4724
4859 5009 8916
5th Prize Rs.100/-
2041 2348 4014 4196 5466 7419 7662
7701 8418 8840
6th Prize Rs.50/-
0211 1677 3303 4262 6164 7612 9235
0471 1786 3306 4302 6203 7774 9382
0514 1808 3324 4809 6323 7812 9511
0633 1924 3458 4831 6354 7926 9706
0642 1938 3741 4853 6418 7940 9818
0650 1992 3793 5021 6455 8014 9830
0744 2275 3810 5122 6459 8042 9844
0912 2581 3860 5373 6560 8400 9861
0915 2678 3881 5420 6931 8416 9929
1246 2728 4002 5444 7126 8677 9974
1277 2858 4024 5455 7266 8913
1382 3125 4110 5473 7291 8934
1438 3136 4123 5555 7479 9099
1611 3159 4169 5950 7500 9159
1635 3192 4222 5976 7598 9224

DAY - MANI SERIES Dr No:14
1st Prize Rs.50000/- 829410
2nd Prize Rs.7000/- 12124
3rd Prize Rs.3500/-
18717 23735 46401 48446 50084
52522 64872 77104 80588 98027
4th Prize Rs.200/-
1076 1192 3155 5198 5602 6434 7125
7349 8240 8586
5th Prize Rs.100/-
0136 0380 3002 4915 5030 5672 7201
8426 8957 9128
6th Prize Rs.50/-
0021 1648 3153 4825 6538 7580 8831
0165 1694 3230 5229 6621 7651 9329
0397 1741 3278 5246 6699 7691 9440
0438 1787 3592 5272 7002 7739 9447
0620 1849 3923 5346 7010 7871 9487
0633 1953 3966 5361 7013 7891 9573
0813 2014 4123 5411 7025 7902 9662
0934 2165 4139 5589 7105 8116 9716
1108 2420 4167 5722 7121 8237 9866
1212 2579 4283 5900 7148 8304 9989
1247 2663 4418 6115 7174 8464
1444 2713 4435 6201 7368 8493
1514 2759 4474 6256 7407 8527
1543 3092 4622 6304 7470 8625
1587 3125 4791 6440 7517 8686

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:03/10/22

DAY - KUMARAN SERIES Dr No:155
1st Prize Rs.50000/- 774935
2nd Prize Rs.7000/- 58419
3rd Prize Rs.3500/-
18919 20793 29142 31619 34588
44018 58382 58789 69398 86540
4th Prize Rs.200/-
0216 0927 1438 3643 3689 4135 4358
4529 6269 7822
5th Prize Rs.100/-
3361 3961 4112 5309 6288 6478 7309
8302 9428 9622
6th Prize Rs.50/-
0380 1521 2946 4362 6183 7624 9089
0399 1528 2962 4431 6201 7804 9236
0667 1588 3137 4526 6360 7820 9290
0797 1646 3309 4823 6455 7863 9313
0832 1920 3487 5013 6509 7898 9532
1101 2218 3535 5017 6591 7904 9594
1163 2220 3719 5185 6596 7970 9605
1175 2284 3725 5211 6608 7973 9641
1248 2487 3757 5286 6711 8128 9824
1276 2538 3859 5393 6768 8213 9857
1360 2582 3920 5413 7237 8264
1378 2604 3943 5444 7345 8286
1449 2637 4061 5688 7423 8644
1482 2688 4077 5872 7572 8832
1492 2695 4327 6004 7593 9085

DAY - VISHNU SERIES Dr No:155
1st Prize Rs.50000/- 936380
2nd Prize Rs.7000/- 35256
3rd Prize Rs.3500/-
09668 22444 29155 29456 40556
86181 90264 92017 95284 96381
4th Prize Rs.200/-
1048 1766 2450 2779 3363 4790 6651
7846 8493 9582
5th Prize Rs.100/-
1117 1959 2870 2900 3089 3822 4482
7366 7722 8259
6th Prize Rs.50/-
0196 1695 3080 4908 6288 7267 8393
0365 1825 3190 5032 6391 7320 8686
0428 1880 3262 5096 6433 7481 9281
0506 2079 3388 5219 6460 7491 9369
0679 2144 3464 5298 6586 7506 9372
0746 2377 3479 5320 6720 7541 9491
0767 2399 3646 5409 6824 7604 9520
0773 2677 3770 5493 6838 7626 9735
0863 2700 3899 5661 6843 7798 9792
1019 2805 3929 5701 6934 7830 9856
1216 2943 4245 5812 6937 7931
1250 2987 4338 5951 7036 7999
1425 3046 4504 6083 7109 8072
1624 3052 4513 6137 7119 8208
1649 3061 4819 6271 7203 8274

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:03/10/22

DAY - SWARNALAXMI SERIES Dr No:155
1st Prize Rs.50000/- 468703
2nd Prize Rs.7000/- 92105
3rd Prize Rs.3500/-
13145 13980 24595 35624 46324
46415 57709 68942 79847 81920
4th Prize Rs.200/-
2587 4190 5882 6633 6991 7009 7655
7715 8496 9565
5th Prize Rs.100/-
1181 1290 2741 2869 3027 3467 5408
6488 6902 7953
6th Prize Rs.50/-
0180 2063 3659 5144 6284 7539 9190
0389 2127 3672 5193 6330 7591 9258
0700 2164 3724 5245 6387 7633 9289
0718 2261 3728 5392 6649 7767 9307
0794 2265 3760 5506 6733 7831 9524
1081 2440 3924 5543 6740 7931 9527
1264 2466 3994 5581 6802 8161 9620
1316 2468 3998 5620 6811 8232 9799
1348 2602 4025 5670 6897 8342 9857
1400 2634 4187 5770 6976 8649 9910
1430 2969 4360 5843 7070 8658
1800 3076 4386 6002 7156 8770
1820 3098 4432 6025 7173 8881
1919 3111 4787 6052 7283 8910
1971 3623 4971 6169 7463 9007

DAY - LION SERIES Dr No:14
1st Prize Rs.50000/- 612474
2nd Prize Rs.7000/- 45305
3rd Prize Rs.3500/-
12142 23333 34553 45920 56885
67893 78415 89252 91297 91624
4th Prize Rs.200/-
2053 3061 3738 6048 6728 8062 8369
8396 8641 9522
5th Prize Rs.100/-
2284 3351 4826 6212 7113 7509 7711
8905 9167 9546
6th Prize Rs.50/-
0050 1840 3337 4785 6555 8187 9038
0084 1885 3350 4956 6638 8227 9093
0377 2045 3395 5055 6640 8316 9297
0383 2057 3732 5150 6779 8412 9471
0954 2135 3811 5480 6876 8423 9687
0992 2280 3852 5723 6958 8437 9745
1229 2289 4059 5873 6987 8471 9793
1257 2308 4197 6018 7309 8497 9812
1291 2475 4206 6111 7352 8528 9906
1439 2584 4310 6218 7455 8541 9907
1553 2705 4427 6340 7708 8608
1648 2819 4484 6353 7762 8624
1729 3071 4493 6422 7784 8626
1792 3097 4652 6492 7910 8681
1818 3188 4673 6510 8120 8888

# రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సిఎం దసరా శుభాకాంక్షలు

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసారు. దుష్టత్వంపై మంచితనం సాధించిన మహా విజయంగా విజయదశమిని గవర్నర్ హరిచందన్ అభివర్ణించారు.దేశ ప్రజలంతా సంఘటితంగా జరుపుకునే ఈ పండుగ మానవతా విలువలకు, సమైక్యతను ప్రభోదిస్తోందన్నారు. ప్రజలంతా కలిసి, మెలిసి దసరా ఉత్సవాలను ఆనందంతో జరుపుకోవాలన్నారు. ప్రజలంతా దసరా సందర్భంగా ఒకరికొరం తోడుగా కలిసి ఉంటామని నిర్ణయం తీసుకోవాలన్నారు.

**సిఎం జగన్ శుభాకాంక్షలు**

రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి చెడుపై మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తులు సాధించిన విజయానికి గుర్తు అన్నారు. సంప్రదాయక సంస్కృతులకు వన్నె తీసుకుని వచ్చే విధంగా దసరా పండుగ జరుపుకుంటున్నామన్నారు. జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో, సిరిసంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని కోరుకుంటూ తెలుగు ప్రజలందరికీ సిఎం జగన్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# వాయుసేనలోకి 'ప్రచండ'

≫ తెలిపారు.

**కార్గిల్ యుద్ధం తర్వాత తేలికపాటి యుద్ధ విమానాలపై దృష్టి పెట్టిన సైన్యం**

వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో కార్గిల్ పర్వత ప్రాంతం నుంచి పాక్ మూకలను తరిమికొట్టేందుకు భారత్ యుద్ధం చేయాల్సి వచ్చింది. 1999లో జరిగిన ఈ యుద్ధం సందర్భంగా తేలికపాటి యుద్ధ హెలికాప్టర్ల అవసరాన్ని సైన్యం గర్తించింది. 'ప్రచండ్' లికాప్టర్లు ఇప్పటికే సైన్యానికి అందుబాటులో ఉన్న 'ధ్రువ్' హెలికాప్టర్లను పోలి ఉంటాయి. రెండు ఇంజిన్లు కలిగిన 'ప్రచండ్' హెలికాప్టర్ 5.8 టన్నుల బరువుంటుంది. గాల్లో క్షిపణులను టార్గెట్ చేసేందుకు ఎయిర్ టు ఎయిర్ గన్స్ ఈ హెలికాప్టర్లకు ఉంటాయి. 20 ఎంఎం టర్రెంట్ గన్స్, రాకెట్ వ్యవస్థతోపాటు ఇతర ఆయుధాలను ప్రయోగించే ఏర్పాట్లను ఇవి కలిగిఉంటాయి. పర్వత ప్రాంతాల్లో యుద్ధ ట్యాంకులు, డ్రోన్లు, బంకర్లను ఈ హెలికాప్టర్లు టార్గెట్ చేయగలవు. రాత్రివేళల్లోనూ ఇవి పని చేయగలవు. సముద్ర, ఎడారి ప్రాంతాలతోపాటు అత్యంత చలితో ప్రతికూల వాతావరణం కలిగి ఉండే సియాచిన్ ప్రాంతంలోనూ ఈ హెలికాప్టర్ల పనితీరును పరిశీలించారు.

# 'దసపల్లా'పై సర్కార్ నిర్ణయం

≫ కాపడటం కోసం పనిగట్టుకుని ఈ భూములపై తప్పుడు వార్తలను ప్రచురించినట్టు ఆయన వివరించారు. గతంలో సర్క్యూట్ హౌస్ (ప్రభుత్వ అతిథి గృహం), తూర్పు నౌకాదళంతో పాటు ఇతర కార్యాలయాల ఏర్పాటుకు సేకరించిన దసపల్లా భూములకు ప్రభుత్వం పరిహారం చెల్లించిందన్నారు. ప్రభుత్వ భూములైతే పరిహారం చెల్లించాల్సిన అవసరంలేదన్నారు. దసపల్లా భూములు ప్రయివేటు వ్యక్తుల ఆధీనంలో వున్నందున పరిహారం చెల్లించాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో వాటికి వచ్చిన నష్టమేమీ లేదని వివరించారు. వీటిని కూల్చివేస్తారంటూ చేస్తున్నది కేవలం దుష్ప్రచారమేనని పేర్కొన్నారు. అందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. కేవలం కొందరి రాజకీయ ప్రయోజనాల కోసం సృష్టించిన కుట్రపూరిత వదంతుల మాత్రమేనని వివరించారు. దసపల్లా భూముల్ని ప్రభుత్వం 22ఎ నుంచి తొలగిస్తే సుమారు 40 ఎకరాల పరిధిలో ఉన్న 500 మంది గృహ యజమానులు, అపార్టుమెంట్లలో ఉంటున్న ఫ్లాట్ యజమానులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. 64 మంది ప్లాట్ల యజమానులు మాత్రమే తమ పరిధిలో ఉన్న 20 శాతం భూమిని అస్యూర్ డెవలపర్స్‌కి అప్పగించారు తప్ప మిగిలిన వారెవ్వరూ ఇవ్వలేదన్న విషయం స్పష్టంగా తెలుస్తోందన్నారు.

గతంలో టిడిపి కార్యాలయం విషయంలోనూ ఇదే జరిగిందన్నారు. దసపల్లా భూముల వ్యవహారం కోర్టు పరిధిలో ఉన్నందున యాజమాన్య హక్కులు ఖరారయ్యే వరకు తాత్కాలిక నిర్మాణం చేపట్టాలని ఆదేశిస్తూ... అప్పటి కలెక్టర్ టిడిపికి భూమిని ఇచ్చారన్నారు. అనంతరం రాణి కమలాదేవికి అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో టిడిపి ఆ స్థలంలో శాశ్వత నిర్మాణాన్ని చేపట్టిందని వివరించారు. అంటే... రాణి కమలాదేవితో కుమ్మక్కై టిడిపి శాశ్వత నిర్మాణాలు చేపట్టినట్లా? అని ప్రశ్నించారు. దసపల్లా భూములనేవి ప్రయివేటు ఆస్తికి సంబంధించిన అంశమని, ప్రభుత్వ భూమి కాదని, ఈ విషయం తాము చెప్పడం లేదని, హైకోర్టు, సుప్రీంకోర్టులు కూడా స్పష్టంచేశాయని పేర్కొన్నారు.

న్యాయస్థానాల తీర్పులు కూడా మా ప్రభుత్వంలో వచ్చినవి కాదని, ఈ తీర్పులు గత ప్రభుత్వంలో వచ్చిన తీర్పులనే విషయాన్ని మరిచిపోవద్దు అని పేర్కొన్నారు. తమ తీర్పును అమలుచేయని పక్షంలో కోర్టు ధిక్కరణగా పరిగణించి.. చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు స్పష్టంచేసిన నేపథ్యంలో కోర్టు తీర్పును అమలు చేయటం మినహా ప్రభుత్వం ముందు మరో మార్గం లేదన్నారు. అత్యున్నత న్యాయస్థానాలు కంటెంప్ట్ ప్రొసిడింగ్స్ ఇస్తాం.. అన్నప్పటికీ కోర్టు తీర్పుల్ని మా ప్రభుత్వం అమలు చేసేందుకు వీల్లేదని, వాటిని మా ప్రభుత్వం ఉల్లంఘించాలని టిడిపి, ఎల్లో మీడియా చెప్పదలచుకున్నారా? అంటూ విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రయివేటు భూముల వ్యవహారంలో మా ప్రభుత్వ ప్రమేయం, మా పార్టీ ప్రమేయం అన్నవి పూర్తిగా సత్యదూరమైన ఆరోపణలు మాత్రమేనని పేర్కొన్నారు. ప్రభుత్వంపైన, వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటరీ పార్టీ నేత అయిన నాపైన, నా కుటుంబ సభ్యులపైన ఈ అంశంపై చేసిన ఆరోపణలు అసంబద్ధం, అవాస్తవమని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

**4-10-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం, కార్తి హస్త
నవమి మ.01-10; ఉత్తరాషాఢ రా.10-44
వర్జ్యం ఉ.07-51 ల 9-20
తిరిగి వర్జ్యం రా.2-27 ల 03-56
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్మహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృషభం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. ధన ప్రాప్తి.

**మిథునం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**కర్కాటకం:** నూతన వాహనం కొనుగోలు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభాలు అధికం. చర్చలు ఫలిస్తాయి.

**కన్య:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. చిరు వ్యాపారులకు బాగుంటుంది. ధన యోగం.

**వృశ్చికం:** అదనపు ఆదాయం లభిస్తుంది. ఖర్చులు కూడా అలాగే ఉంటాయి.

**ధనుస్సు:** సమయస్ఫూర్తితో వ్యవహరిస్తారు. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణ సూచన.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభం.

**మీనం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సచివాలయాలతో నూతనశకం ఆరంభం : మంత్రి పెద్దిరెడ్డి



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

**చౌడేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** సచివాలయాల వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో నూతనశకానికి ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి నాంది పలికారని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలంలోని దిగువపల్లి, పెద్దకొం డామర్రి, ఆమినిగుంట పంచాయతీ గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయాలు, రైతు భరోసా, విలేజ్ క్లినిక్ భవనాలను ప్రారంభించారు. విప్లవాత్మక ఆదర్శ వంతమైన నిర్ణయాలు తీసుకోవ డంలో సీఎం వైఎస్. జగన్మోహన్‌రెడ్డికి దేశంలో ఎవరూ సాటి లేరన్నారు. సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రభుత్వం నేరుగా ప్రజల ఇంటికి వెళ్లి సంక్షేమ ఫలాలనందిస్తోందన్నారు. అంతేకాకుండా లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించాయన్నారు. ఇతర రాష్ట్రాల్లో సైతం సచివాలయ వ్యవస్థను తీసుకురావాలని రాష్ట్రానికి వచ్చి అధ్యయనం చేస్తున్నాయని, ఇతర దేశాల్లోనూ రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుకు చొరవ చూపుతున్నారన్నారు. దేశానికే ఆదర్శవంతమైన పాలన అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానికి దక్కిందని, రాబోయే కాలంలో ప్రజలు ఆదరిం చాలని ఆయన కోరారు.

అనంతరం కొలింపల్లి క్రాస్ వద్ద దివంగత వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ఎమ్మెల్సీ భరత్, టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, జడ్పీటీసీ నడింపల్లి దామోదర్‌రాజు, ఎంపీపీ గాజుల రామ్మూర్తి, మాజీ ఎంపీపీలు రుక్మిణమ్మ, రెడ్డిప్రకాష్, ఆయా పంచా యతీలకు చెందిన వైకాపా నాయకులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేన్సర్‌పై అవగాహన కోసం 9న పరుగు

## టీషర్టులు,వాల్‌పోస్టర్లు,మెడల్స్ ఆవిష్కరించిన గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్సను పొందితే ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా నయం అవుతుందని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పేర్కొన్నారు.ఈ వ్యాధిని నియంత్రించేందుకు ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు.ప్రభుత్వం కూడా క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకు అండగా ఉంటుందని తెలిపారు.రాజ్‌భవన్ ద్వారా విడుదలైన ఒక ప్రకటనను అనుసరించి క్యాన్సర్‌పై అవగాహన కలిగించేందుకు ఈ నెల 9న గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్-2022ను నిర్వహిస్తుంది,ఇందుకు సంబంధించిన టీషర్టులు, వాల్‌పోస్టర్లు, మెడల్స్‌ను గవర్నర్ హరిచందన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన క్యాన్సర్ వ్యాధి ప్రాణాంతకమనే భయం పోవాలన్నారు.ఈ వ్యాధి నియంత్రణకు ఆధునిక చికిత్సా విధానాలు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఈ వ్యాధిపై ప్రతి సామాజిక కార్యకర్త అవగాహన కలిగివుండాలన్నారు.ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.గౌతంరెడ్డి,డైరెక్టర్ డాక్టర్ డేనియల్,డెర్మటాలాజిస్టు డాక్టర్ లిఖితారెడ్డి రాజ్‌భవన్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మూడురాజధానులతోనే పాలన వికేంద్రీకరణ సాధ్యం

## ఎమ్మెల్సీ, జిల్లా వైఎస్సార్సీఅధ్యక్షుడు భరత్

**కుప్పం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధి, పాలన వికేంద్రీకరణ మూడు రాజధానులతోనే సాధ్యమవుతుందని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ పేర్కొన్నారు. సోమవారం కుప్పంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయాన్ని చిత్తూరు జిల్లా ప్రజలు, వైకాపా శ్రేణులు ఆహ్వానిసున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీకి రాష్ట్రం ఏమైనా పర్వాలేదు అమరావతి మాత్రం రాజధాని అయిపోవాలి అనే రీతిలో వ్యవహరించడం దారుణమన్నారు. కేవలం 29 గ్రామాలతో కూడిన అమరావతి రాజధానితో రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్ట పోతారని పేర్కొన్నారు. పాలన వికేంద్రీకరణ అవసరమన్నారు. అమరావతిలో పాలన రాజధాని, విశాఖపట్నంలో కార్యనిర్వాహక రాజధాని, కర్నూలులో జ్యూడీషియల్ రాజధాని ఏర్పాటైతే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఇదివరకే విశాఖపట్నం అభివృద్ధి చెందిన నగరమని ఈ నగరానికి మరికొంత నిధులు కేటాయిస్తే సరిపోతుందన్నారు. అమరావతి నగరానికి మాత్రమే లక్షల కోట్లు పెట్టి అభివృద్ధి చేస్తే మిగతా ప్రాంతాల అభివృద్ధి వద్దా అని ప్రశ్నించారు. కేవలం అమరావతి ప్రాంతంలో భూములు, రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే రాజధానిగా ఉండాలని తెదేపా పట్టుబడుతుండడం భావ్యం కాదన్నారు. అమరావతి రాజధాని కోసం యాత్ర చేస్తున్న వారి మనసు మారాలని వారు కూడా మూడు రాజధానులను స్వాగతించాలని



మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్

అమ్మవారిని విజయదశమి సందర్భంగా ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, వైస్ ఛైర్మన్ మునస్వామి, ఎంపిపి అశ్విని మురుగేష్, శాంతిపురం కన్వీనర్ దండపాణి, వైకాపా నేత మురళి పాల్గొన్నారు.

# రైల్వే పాదచారుల వంతెనకు మళ్లీ బ్రేక్..



రైల్వేకాలనీ ఎఫ్‌ఓబి మీదుగా వెళ్లారనిబ్రిడ్జినే మూసివేసిన రైల్వే.

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** ఎక్కడైనా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే, ఎంపిలు వస్తున్నారంటే సహజంగా మూసేసిన దారులు తెరుచుకుంటాయి. రాష్ట్రంలో సాక్షాత్తు అధికార వైకాపాకిచెందిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి ఇటీవల గుంతకల్లుకు విచ్చేశారు. ఈ సమయంలో తమ వాహనాలను రైల్వే కాలనీ ఎఫ్‌ఓబి సమీపంలోని సిఅండ్‌డబ్ల్యూ డిపో వద్ద ఉంచి ఎఫ్‌ఓబి మీదుగారైల్వే స్టేషన్‌లోకి వెళ్లారు. ఇదే సమయంలో రైల్వే అధికారి ఒకరు రైల్వే స్టేషణ్‌లోకి వెళ్లేందుకు రావడం, ఎమ్మెల్యేప్రకాష్‌రెడ్డి వాహనాలనుచూసి, ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. తాము ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అనుచరులమని ఎంత చెప్పినా వినకుండా తన సిబ్బందితో ఎమ్మెల్యే, వారి అనుచరుల వాహనాలను ఫోటోలు తీయించారు. తన వాహనంలో కూర్చున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వద్దకు ఆయన అనుచరులు ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఇదే సమయంలో సదరు అధికారికూడా వాహనంలో కూర్చున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని చూసి సారీ చెప్పడం జరిగిపోయింది. సీన్ కట్ చేస్తే.. ఈ సంఘటన జరిగిన నాటి నుంచి రైల్వే రవ ఆగుల, ప్రజలకుఎంతో ఉపయోగకరంగా ఉండే రైల్వే కాలనీ ఎఫ్‌ఓబిను మూసి వేశారు. గుంతకల్లు రైల్వే డివిజన్‌ప్రధాన కేంద్రంలో ఉత్తర-దక్షిణప్రాంతాల వారధిగాప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ వంతెన మూసి వేయడం పట్ల ప్రజలు ప్రయాణికులే కాకుండా రైల్వే స్కిబ్బందికూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 1981 జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా నాటి డిఆర్‌ఎం ఎం.రామారావు ఈ ఎఫ్‌ఓబి ప్రారంభించారు.

ఈ వంతెన ద్వారా ఇరువైపులా ఉండే రైల్వే కాలనీ వాసులు, కార్యాలయాలలో పనిచేస్తున్న సిబ్బందికి ఈ వంతెన ఎంతో ఉపయోగకరంగా ఉంది. కరోనా సమయంలోనూ ఈ వంతెనను మూసివేశారు. ప్రస్తుం ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సంఘటనను ఆసరాగా చేసుకుని ఈ వంతెనను మూసివేయడం పట్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైలు ప్రమాదాలు సంభవించినప్పుడు, గంటల వ్యవధిలో రైలు మార్గాన్ని పునరుద్ధరించిరైళ్ల రాకపోకలను పునరుద్ధరించే రైల్వే శాఖ, ఏఓ సాకులు చూపుతూ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ ఎఫ్‌ఓబిని పునరుద్ధరించక పోవడం పట్ల ప్రజలు, ప్రయాణికులు, రైల్వే స్కిబంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున రైల్వే శాఖ ఇప్పటికైనా స్పందించి ఈ వషయంపై దృష్టి సారించి ఈ రైల్వే కాలనీ ఎఫ్‌ఓబిని తక్షణం పునరుద్ధరించాలని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

# డాక్టర్ జ్యోతిలాల్ నాయక్‌కు ఉత్తమ అవార్డు



డాక్టర్ జ్యోతిలాల్ నాయక్‌కు అవార్డు, ప్రశంసాపత్రం అందచేస్తున్న మంత్రి చెన్నుబోయిన

**ఎ కొండూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రేపూడి తండా గ్రామంలో ఒక నిరుపేద గిరిజన (లంబాడా) కుటుంబంలో జన్మించి ప్రముఖ విద్యావేత్త డాక్టర్ భరోతు జ్యోతిలాల్ నాయక్ అంతర్జాతీయంగా ప్రచు రించిన సాంకేతిక వ్యాసాలు, విద్యా వ్యవస్థకు చేస్తున్న సేవలను ట్యూటర్ ఫ్రైడ్ మరియు రాజారత్న కిట్ ఆర్గనైజేషన్ ఒక స్వచంద సంస్థ అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర బిసి సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి చెన్నుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ చేతుల మీదుగా డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం కిట్స్ కళాశాలలో డాక్టర్ భరోతు జ్యోతిలాల్ నాయక్‌కు అందచేశారు. ఈ అవార్డు ప్రశంసాపత్రం కార్యక్రమంలో రాష్ట్ర మంత్రితో పాటు మాజీ సిబిఐ జెడి వివి లక్ష్మీనారాయణ తెలంగాణ రాష్ట్ర బిసి కమీషన్ ఛైర్మన్ వకుళాభరణం మోహనకృష్ణ, తెలంగాణ రాష్ట్ర బిసి కమీషన్ మాజీ ఛైర్మన్, రాములు తదితరులు పాల్గొన్నారు. ఎ కొండూరు మండలం రేపూడి తండా గ్రామానికి చెందిన ఆర్‌ఎంపి డాక్టర్ భరోతు పీక్లానాయక్ తిరుపతమ్మ గిరిజన నిరుపేద దంపతుల కుటుంబంలో జన్మించిన డాక్టర్ జ్యోతిలాల్ నాయక్ ట్రిపుల్ ఐటి నూజివీడులో సహా సహాయ ఆచార్యునిగా పనిచేస్తూ ఐటిఎపి 2022 ఉత్తమ ఆచార్య అవార్డుకు ఎంపికై రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖుల సమక్షంలో అవార్డు ప్రశంసాపత్రం అందుకోవడం పట్ల తిరువూరు నియోజకవర్గంలోని ఎ కొండూరు మండలం అధిక సంఖ్యలో నివసించే గిరిజనులు, గిరిజన సర్పంచ్‌లు డి.రాముడు, మురళీకృష్ణ పలువురు గిరిజన లంబాడా పెద్దలు తమకు ఎంతో గర్వకారణమని అవార్డు ప్రదానం పట్ల డాక్టర్ జ్యోతిలాల్ నాయక్‌కు అభినందనలు తెలిపారు. ఈ అవార్డు అందచేయడం పట్ల డాక్టర్ జ్యోతిలాల్ నాయక్ ఆర్‌ఆర్ కిట్స్ ఐటిఎపికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆంధ్రాకు పట్టిన గ్రహణం పచ్చ కుల మీడియా



## చిన్నారి ప్రాణాలకు శ్రీరామరక్షలా నిలిచిన సీఎం: ఎంపీ విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** ఆంధ్రాకు పట్టిన గ్రహణం పచ్చకుల మీడియా అని వైఎస్సార్ సీపీ జాతీయప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి. విజయసాయి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు కోసం విశ్వసనీయతను పూర్తి వదిలేసిందని దుయ్యబట్టారు. ఏపీ ప్రతిపక్ష నేతను లేపి నిల్పోబెట్టినా ప్రయో జనం ఉండదన్న ఆయన ప్రజా సేవలో ఉన్న మర్యాదస్తులు మీద కుల పిచ్చితో విషం చిమ్ముతోందని దుయ్యబట్టారు. దసపల్లా భూముల పేరుతో నీచపు రాతలు రాయించడం దాంట్లో భాగమేనని చెప్పారు. టీడీపీ అనుకూల పత్రికల్లో ప్రచురిం చిన అసత్య కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. సోమవారం పలు అంశా లపై సోషల్ మీడియా వేదికగా స్పందించారు. అబద్ధాలను పదే పదే చెప్పి ప్రజ లను నమి ్మంచవచ్చన్న గోబెల్స్ చివరకు ఏమయ్యాడని ఆయన ప్రశ్నించారు. నమ్మించడానికి, యుద్ధంలో గెలవడానికి చాలా వ్యత్యాసం ఉందని తెలుసుకునే సరికి ఏమీ మిగల్లేదన్నారు. చివరకు ప్రాణం కూడా అసత్యాలకట్టు కథలపై ఆధార పడిన వారి రాజకీయ ముగింపు అలాగే ఉంటుందన్నారు. సీఎం జగన్ నేతృత్వం లోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయి సాగు, రవాణాపై ఉక్కుపాదం మోపిందని చెప్పారు. ఫలితంగా భారీ మొతా ్తలో గంజాయి పట్టుబడిందని, గంజా యిని పట్టుకుంటే స్వాగతించకుండా ప్రభుత్వంపై బురద చల్లడం ఏమిటిని ప్రశ్నిం చారు. స్వాధీనం చేసుకున్న గంజాయి పరిమాణమే ప్రభుత్వ పనితీరుకు గీటురా యన్నారు. ఓచిన్నారి ప్రాణాలకు సీఎం జగన శ్రీరామ రక్షలా నిలిచారన్నారు. అరుదైన కాలేయ వ్యాధికి గురైన చిన్నారి వైద్యం కోసం కోటి రూపాయల మం జూరు చేశామన్నారు.గతంలో కోనసీమ జిల్లా పర్యటనలో ఆ చిన్నారి వ్యాధి గురించి వినిచలించిపోయిన సీఎం జగన్ పాప ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఎన్ని లక్షలు ఖర్చయినాజీవితాంతం వైద్యం చేయిస్తానని భరోసా ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.

# గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్ శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్ సమీక్ష

## సమీక్షలో పాల్గొన్న తిరుపతి, చిత్తూరు ఎంపీలు

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, అనకాపల్లి ఎంపీ సత్యవతి



**విశాఖపట్నం (అల్లిపురం) అక్టోబర్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధిపై కేంద్ర గ్రామిణాభివృద్ధి, పంచాయి తీరాజ్ శాఖా మంత్రి గిరిరాజ్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని సోమవారం తిరుపతి పద్మావతి అతిథి గృహంలో నిర్వహించిన ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా నిర్వహించారు. ఈ సమీక్షలో తిరుపతి ఎంపీ గురుమూర్తి, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి ఎంపీ కె సత్యవతి పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ సిఎం ముత్యాల నాయుడు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావలసిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని అభ్యర్థించడం జరిగిందని తెలిపారు. అందుకు కేం ద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు గురించి ఎంపీ గురుమూర్తి ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బాలాజీ, చిత్తూరు డ్వామా పీడీ బి.చంద్రశేఖర్, డి.ఆర్.డి.ఎ. పీడీ జ్యోతి, ఇ.జి.ఎస్ డైరెక్టర్ చిన తాతయ్య, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అష్టమి సందర్భంగా కిటకిట లాడిన అమ్మవారి ఆలయాలు



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** ' దుర్గాష్టమి. సోమవారం. సాధారణంగానే దుర్గాష్టమి రోజు ఆలయాలకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. సోమ వారం దుర్గా ష్టమి రావటంతో శ్రీకాళహస్తీశ్వ రాలయంతో పాటు అనుబంధ ఆలయాలు శక్తి ఆలయాలు కిట కిట లాడాయి. ముఖ్యంగా మహిళా భక్తులు విశేషంగా హాజరై అమ్మవార్లకు మొక్కులు తీర్చుకొనుటకు ఆలయాలు కిట కిటలాడాయి. అమ్మవారికి నిర్వహించే అభిషేకాల్లో మహిళ భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా దేవస్థానం కనకాచలంపై వెలసిన దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. కనకాచలంను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు.ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరాలయానికి ధర్మకర్తల మండలి ఉండటంతో ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముందుగానే ఆలయాన్ని ముస్తాబు చేయించారు.ఈ ఆలయానికి మహాకుంభాభిషేకం జరిపి అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.అలాగే భక్తుల సౌకర్యార్థం చక్కగా షెడ్డులను ఏర్పాటు చేసారు. అంతేకాక కొండపై వెలసిన దేవేరి దుర్గమ్మను దర్శించుకోలేని వారి కోసం కొండ దిగువ భాగాన కృష్ణారెడ్డి మండపంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. మహిళా భక్తులకు మొక్కులు తీర్చుకొనుటకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. ఎప్పటి కప్పుడు శుభ్రం చేయటానికి సదుపాయాలు కల్పించారు. ఇక్కడ మహిళా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం దశలవారి అభివృద్ధిని చేపట్టారు. ఒక నాడు కేవలం చిన్న గుడికి పరిమితమైన కనకాచలం నేడు దర్శనీయ స్థానాల్లో ఒకటిగా విరాలజిల్లుతుంది. అయితే దసరా సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికెసాగర్‌బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు కన్నుల పండువగా అమ్మవారికి సారెను అందించారు. విజయవాడ కనకదుర్గమ్మకు ఆలయం తరఫున సారె అందించుటకు వెళ్ళటంతో ఎఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ధార్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తిలో దేవస్థానంతో పాటు అనుబంధ దేవాలయాలు చాలా ఉన్నాయి అన్ని చోట్ల దసరా పూజలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. దేవ స్థానంకు అనుబంధంగా ముత్యాలమ్మ, ఏడుగంగమ్మలు నిలుచుస్థలం, కొత్తపేటలోని శీతలాంబఆలయం, జయరామారావు వీధిలోని శీతలాంబ ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. ఇక ఆలయంలో బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయం,బొమ్మల కొలువులో ఏర్పాటు చేసిన అలంకారాలు భక్తుల్ని ఎంతో ఆకట్టుకుంటుంది. సోమవారం దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారి ఆలయాలు మహిళా భక్తులతో కిట కిట లాడాయి. ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ' దుర్గమ్మ మాల ధరించి' కనబడ్డారు. ఎర్రటి చీరల్లో వారు దర్శనమిచ్చారు.ఃభవాని మాలకు విశేష ఆదరణ వస్తుంది'.గతంలో కేవలం ఒక్క అయ్యప్ప మాలకేపరిమితమైన భక్తులు నేడు గోవిందమాల అంటూ పసుపు పచ్చ దుస్తులతో భవాని మాల అంటూ ఎర్రటి దుస్తుల్లో, సుబ్రమణ్యం స్వామి మాల అని ఆకుపచ్చ దుస్తుల్లో భక్తి భావం ఉట్టిపడేటట్లు కనబడుతున్నారు. ఆలయాలకు కొత్త కళ ఆపాదిస్తున్నారు.

### విశేష అలంకరణల్లో అమ్మవారు

శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో వెలసిన దేవేరి ఆలయాల్లో వెలసిన మూల విరాట్టులకు నిర్వాహకులు వివిధ రూపాల అలంకారాలు నిర్వహించారు.ముత్యాలమ్మ ఆలయం,ఏడుగంగమ్మల ఆలయంలో వెలసిన అమ్మవారికి మహాగౌరీ అలంకారం జరిపారు.కనకాచలంపైవెలసిన అమ్మవారికి సరస్వతి దేవి ఆలంకారాన్ని జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బండాసుర వధ అలంకారాన్ని జరిపారు.

BAJAJ FINSERV

బంగారు వస్తువులు వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

సంబంధిత మరియు సాధారణ ప్రజానీకానికి BFL ఇక్కడ తెలియచేయునది ఏమనగా గోల్డ్ లోన్ పొందే సమయంలో కస్టమర్లు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు అందచేసిన బంగారు ఆభరణాలు, ఈ క్రింద పేర్కొనబడిన ఖాతాల్లో ఉన్నవి "ఉన్నవి ఉన్నట్లుగా మరియు యథాతథంగా" ఈ క్రింది వేదికలో ఉదయం 10:00 గంటలకు వేలం వేయబడతాయి. ఈ క్రింద పేర్కొనబడిన లోన్ ఖాతాల్లో కస్టమర్లు లోన్ మొత్తాన్ని చెల్లించకపోవడం వలన లేదా నోటీసుల్ని పునరావృతం చేస్తున్నా కూడా కావల్సిన సెక్యూరిటీ డిపాజిట్ కేటాయించడంలో విఫలమైనందున ఈ మేరకు చర్య తీసుకోవడమైంది. వేలం వేసే రోజు నగదు రూపంలో బిడ్డర్స్ రూ.25,000 ధరావతు డిపాజిట్ చేయవలసిందిగా అభ్యర్థించడమైంది. బిడ్డర్స్ తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ కార్డ్‌ల్ని వేలం వేసే వేదిక వద్దకు తీసుకురావాలి. వేదిక మరియు వేలం తేదీలో మార్పు ఏదైనా ఉంటే, వేలం కేంద్రం వద్ద ప్రదర్శించబడతాయి. ఈ క్రింది వెబ్ లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/gold-loanbidder-tncpdf. సందర్శించడం ద్వారా ఈ వేలం ప్రకటనకు సంబంధించిన పూర్తి నియమాలు మరియు షరతుల్ని ("టీఅండ్‌సీలు") దయ చేసి చదవండి. మీ బిడ్ సమర్పణ పేర్కొనబడిన నియమాలు మరియు షరతుల్ని ఆమోదించినట్లుగా భావించబడుతుంది. పబ్లిక్ వేలం (ఆక్షన్) సేల్ లేనప్పుడు/ఫెయిల్ అయినప్పుడు/రద్దయినప్పుడు, BFL, బారోయర్ (ర్ల) (అప్పు తీసుకునే వారి) సూచన మేరకు, తాకట్టు పెట్టిన (ప్లెడ్జ్) నగలను ప్రయివేటు సేల్ ద్వారా విక్రయించే హక్కుని కూడా కలిగి ఉండగలదు.

అదోని (15-10-22): P4J4GOL3000228 అక్కయ్యపాలెం జీఎల్ GI (15-10-22): PI90GOL3038798, 3026974, 3026901, 3017988, 3018067, 3017917, 2938172, 2937771, 2938141, 2938153, 3014726 అమలాపురం (15-10-22): P5T2GOL3004480, 2937012, 3037116, 2988773 అనకపల్లి (15-10-22): P570GOL3017869, 3017934, 2961960, 2966362, 2966431, 2984899, 2984943, 3031813, 2943320 అనంతపూర్ (15-10-22): P567GOL3021893, 3021904, 3021834, 3000838, 2958571, 3000711 చీరాల (15-10-22): P6R9GOL2955755, 2956095, 3030906, 2937118, 3013664, 2945925, 3008804 డాబాగార్డెన్స్ జీఎల్ (17-10-22): PI55GOL2983623, 3014889, 3014834 ద్వారకానగర్ జీఎల్ (17-10-22): PI52GOL2996630, 3031661, 3038682, 3038468, 2933499, 3038580, 3043976, 3038649, 3038368 ఏలూరు (17-10-22): P566GOL3001376, 3000168, 3000140, 2945793, 2955655, 2955617, 3019513, 3022081, 2955450, 2954944, 2955047, 3010776, 3032458 గిద్దలూరు (17-10-22): PU35GOL3004153, 2995123, 2995184 గుడివాడ (17-10-22): P563GOL2973466 గూడూర్ (17-10-22): P5N7GOL2986019, 2962092, 2961944, 2982743, 2962144 గుంతకల్ (17-10 22): P6Q1GOL2948113 గుంటూర్ (17-10-22): P443GOL3014591, 2930505, 2930513, 2966882, 3017722, 3032709, 3038450, 3017885, 3017833, 3036877 హెచ్‌బి కాలోని జీఎల్ (17-10-22): PI58GOL2989494, 3006192, 2989196 జగ్గయ్యపేట (17-10-22): P6I2GOL3024508 జంగారెడ్డిగూడెం (18-10-22): PU29GOL3014254, 3004549 కాకినాడ (18-10-22): P469GOL3043238, 3026589, 2984919, 2972403, 2928637, 2928601, 2950709, 2987942, 2928781, 2928855, 2928725, 2928683, 2928532, 2928519 కంచర పాలెం జీఎల్ (18-10-22): PI54GOL2988235, 3004351, 2967240, 3038214, 2962021, 2962085, 2939140, 2956617, 2975645, 2975662, 2976094, 2956723, 2956623, 2956769, 3014319, 2963136, 2992245, 2963051, 2992537, 2934183, 3010157, 2975320, 3037854, 2930197 కొత్తపేట గుంటూర్ (18-10-22): P73FGOL3009464, 3008410, 2941876, 2931917, 3012501, 3022460, 3022240, 3022315, 2990925, 3004641, 2992602, 2967094 కూర్మన్నపాలెం జీఎల్ (19-10-22): PI57GOL3003619, 3005452, 3037770, 2928830, 3003745, 2990604, 3018145, 2983395, 3009515, 2958341, 2958440, 2958277 కర్నూల్ (19-10-22): P482GOL3013535, 3014057, 3014002, 3032832, 3032879, 3032861, 3000833, 3004162, 3040986, 3000842, 2966176, 3014159, 3014090, 2937974, 2932357, 3005336, 3009172, 3014690, 2995701, 2995574, 3027753, 3027776, 3027651 మచిలీపట్నం (19-10-22): P5L7GOL2991065, 2956720, 2942782 మదనపల్లె (19-10-22): P6Q8GOL3008788, 3008825, 3041166, 3019714 మధురవాడ జీఎల్ (19-10-22): PI93GOL2974590, 2983835, 3023959 మార్కాపూర్ (19-10-22): PW03GOL2995972, 2946045, 2946839, 2946396, 2951516, 2951551, 2951648, 2951415, 2951621, 2951693, 2940506, 2940582, 2940649 మర్రిపాలెం జీఎల్ (19-10-22): PI94GOL3030774, 2933801 నంద్యాల్ (19-10-22): P4J5GOL2933909 నరసారావుపేట (20-10-22): P6W7GOL3033063, 3033042, 2982371, 2982144 నెల్లూర్ (20-10-22): P468GOL2998288, 3012511, 2958524, 2957608, 2957666, 2957487, 2991450, 2991530, 2958497, 2958544, 3009270, 2952299, 2958371 నెల్లూరు జీఎల్(20-10-22): P19IGOL2998371, 2998361, 2934196, 2980078, 2984285, 2993390, 2998456, 2998355, 2996367, 2998495, 2998440, 2989149, 2957605, 2957663, 3043511 Old పాత గాజువాక జీఎల్ (20-10-22): PB47GOL3030802, 3042878, 2987296, 2990607, 2987344, 2929892, 2979245, 2982074, 2987131, 2982117, 2993322, 3036573, 3017750, 3017585, 3017641, 2951155, 2962084, 2957183, 2957286, 2979259, 3018988, 2987142, 2966707, 2960344, 2954328, 2954369, 3005626, 2952079 ఒంగోల (20-10-22): P564GOL2970494, 2960984, 2990570, 3001881, 3032771, 2992620, 2992524, 2992674, 3008828, 3021393, 3003553, 3042714, 3042911, 3042859 పల్మనేర్ (20-10-22): PU32GOL3019477 పెద్దవాల్తేర్ జీఎల్ (20-10-22): PI56GOL3017112, 3009573, 2974573, 3031242, 3010732, 3010652 పెందుర్తి జీఎల్ (20-10-22): PI92GOL3031129, 2984945, 3010651, 3005918, 2955598, 2993569, 3004113, 3027976, 2946727, 3017820, 3017889, 2975936, 3031377, 3027358, 3027435, 3017031, 3010575, 3010377, 3040950, 3042068, 3032738, 2957865, 3031663, 3010026, 3010158, 3004307, 2996254, 2997335, 2959713 పిలేరు (21-10-22): P6U9GOL3017588, 2995652 ప్రొద్దుటూర్ (21-10-22): P6Y2GOL2993317 రైల్వే కోడూరు (21-10-22): PW04GOL3038639, 3004902, 3009411, 3009196, 3009368, 2948326, 3029345, 3029455, 3029454, 3029394 రాజమండ్రి (21-10-22): P467GOL3031724, 3031769, 2929008, 2928894, 2988414, 3012828, 3024414, 3031812, 3031875, 2996181, 2992312 రాజంపేట్ (21-10-22): PT66GOL2934056, 3009019, 2957873, 3010599, 2995092 రాయచోటి (21-10-22): P6Y3GOL2971174, 2992432, 3019589, 3009339, 3009386, 3043695, 2979323, 3014357, 3042130, 2954872, 3022683, 3018291, 3013228, 3013249, 2950588, 2974115 శ్రీకాకుళం (21-10-22): P525GOL2951610, 2997059, 2970653, 2946532, 3030756, 2947346 శ్రీకాళహస్తి (22-10-22): PX96GOL2982485, 3005671, 3043474, 3043557, 2996450, 3043752, 3043678, 2978065, 2969964, 2969926, 3043406, 3043461, 2982912, 2983034 శృంగవరపు కోట (22-10-22): P25WGOL2975045, 3003409, 3037718, 3037625, 3037671, 2989218 సూళ్లూరుపేట (22-10-22): PT47GOL3028282, 2930151, 3031312, 3031500, 2934233, 2943761 తాడిపత్రి (22-10-22): P6F5GOL3001288, 2974113, 3037369, 3031954, 3022613, 2986332 తణుకు (22-10-22): P6I4GOL2997879 తెనాలి (22-10-22): P5L0GOL2996462, 3021532, 3021311, 3021325, 2986300 తిరుపతి (22-10-22): P442GOL2956402, 2997300, 3018881, 3019137, 2956460, 2956281, 2956777, 2956823, 2956603, 2967387, 2955270, 2955656, 2956022, 3041718, 2966730, 2966808, 2955446, 2955940, 2956099, 2956867, 2966207, 2966475, 2956671, 2956505 తుని (22-10-22): P6I3GOL2970185 విజయవాడ (22-10-22): P409GOL3018501, 2974223, 2974139, 3004014, 3004084, 2966352, 2946430, 2981728, 3017781, 2982564, 2982540, 2984552 విజయవాడ అడిషనల్ (22-10-22): PA76GOL2929957, 2929890, 2984758, 2930032, 2930126, 2930224, 2929808, 2930171, 2930076, 2995742 వైజాగ్ (22-10-22): P408GOL2966843, 2967077, 2966939, 2966743, 2967114, 2966834, 2966984, 2967134, 2967042, 2969429, 3038499, 2945103, 3032677, 2932650, 2990907, 3004999, 2997846, 2997946, 2934219, 2955108, 2981512, 2934326, 2995394, 2978399, 2982959, 2983095, 2978377, 2955305, 2955480, 2969383, 3038503, 2937945, 2938016, 2937911, 3028573, 3028556, 3028669, 3028746, 3037738, 3037815, 3038092, 2960955, 3031855, 3031879, 2956559, 2978244, 2941953, 2932338, 2957518, 2966372, 2966429, 3019671, 3022581, 3022632, 3019824, 3019871, 2957638, 3019942, 2966347, 2975860, 2966303, 2957513, 2975887 వైజాగ్ గోపాలపట్నం జీఎల్ (22-10-22): PB91GOL2947004, 2962980, 2962946, 2962794, 3038076, 3041021, 2942622, 2967074, 2966990, 3020224, 3020259 విజయనగరం (22-10-22): P470GOL3037126, 3044305, 2961981, 3041977, 3041836, 3010981, 2981435, 2929012, 2929049, 3002247, 2934669, 2937066, 3031383, 3041852, 3041951, 3020093, 3014633

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మనుషుల మధ్య, మనుషుల కోసం బతకడమే మంచితనం.

-లియోటాల్‌స్టాయ్

# క్రీడా విషాదం

వ్యక్తులపై, సంస్థలపై అభిమానం, ప్రేమానురాగాలు ఉండొచ్చు. కానీ అవి ఎప్పుడూ శృతిమించరాదు. అంతేకాదు తాము అభిమానించే వ్యక్తులే ఎప్పుడూ ఉన్నత శిఖరాల్లో ఉండాలని, విజయపథంలోనే నడవాలని వారి ప్రత్యర్థులు ఎల్లకాలం వెనుకవరుసలోనే ఉండాలని కోరుకోవడం ఏమాత్రం సమంజసం కాదు. కొన్ని సందర్భాల్లో కొందరు సినిమానటీనటుల, రాజకీయనేతల, క్రికెట్ క్రీడాకారుల అభిమానులు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరమే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. మొన్న శనివారం అర్ధరాత్రి ఇండోనేషియాలో ఫుట్‌బాల్ మైదానంలో జరిగిన సంఘటన అభ్యంతరకరమే కాదు ఆందోళన కలిగిస్తున్నది. ప్రపంచ క్రీడాచరిత్రలోనే అత్యంత విషాదకర సంఘటనగా పేర్కొనవచ్చు. తాము అభిమానించే జట్టు పరాజయంపాలైందని, ఆగ్రావేశాలతో కొందరు ఆ జట్టు అభిమానులు సృష్టించిన బీభత్సం ఏకంగా నూట ఇరవైఐదు మంది ప్రాణాలను బలికొన్నది. ఇండోనేషియా ఫుట్‌బాల్ లీగ్‌లో భాగంగా శనివారం రాత్రి ఈస్ట్‌జావాలోని మలాన్ రెగెన్సీలోనే స్టేడియంలో చిరకాల ప్రత్యర్థులైన పెర్సీబాయ్ సురబాయ్, అరేమా జట్టు పోటీకి తలబడ్డాయి. అరేమా ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన జట్టు సురబాయ్ క్లబ్‌కు చెందిన పెర్సీబాయ్ జట్టు చేతిలో ఒక్క గోల్ తేడాతో పరాజయంపాలైంది. సొంత స్టేడియంలో గత ఇరవైమూడు ఏళ్ల చరిత్రలో ఎన్నడూలేని విధంగా తమ జట్టు ఎందుకు ఓడిపోయిందని అరేమాజట్టుకు చెందిన అభిమానులు ఒక్కసారిగా మైదానంలోకి చొచ్చుకువచ్చి నిర్వాహకులను నిలదీయడంతో ఘర్షణ మొదలైంది. ప్రత్యర్థి జట్టుకు చెందిన అభిమానులపై భౌతికదాడులకు దిగారు. దీంతో ఇరుజట్ల అభిమానుల మధ్య ఘర్షణ పెద్దఎత్తున జరిగింది. ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని నియంత్రించడానికి ప్రయత్నించారు. ఇరువర్గాలను ఆ ప్రాంతం నుంచి పారద్రోలేందుకు లాఠీచార్జ్ చేశారు. అయినా అదుపులోకి రాకపోవడంతో భాష్పవాయువు ప్రయోగంచేశారు. చివరకు గాలిలోకి కాల్పులు జరపాల్సివచ్చింది. దీంతో భయాందోళనలు చెందిన స్టేడియంలో ఉన్న ప్రేక్షకులు ప్రాణభయంతో బయటకు వెళ్లేందుకు పరుగులుతీశారు. దీంతో తొక్కిసలాట జరిగి వందల సంఖ్యలో గాయపడ్డారు. అక్కడికక్కడే ముప్పైనాలుగు మందికిపైగా ప్రాణాలు వదిలారు. మరో మూడువందల యాభై మందినిపైగా స్థానిక ఆస్పత్రికి తరలించారు. వారిలో తొంభైఒక్క మంది చికిత్సపొందుతూ చనిపోయారు. ఇక స్టేడియం బయట కూడా ఆందోళనలు కొనసాగాయి. వాటిని నియంత్రించడం ఒక దశలో పోలీసులకు కూడా సాధ్యంకాలేదు. పోలీసు వాహనాలకు నిప్పు అంటించి ధ్వంసం చేశారు. దాదాపు రెండు డజన్ల వాహనాలు అగ్నికి ఆహుతిఅయినట్లు పోలీసువర్గాలు చెబుతున్నాయి. ఈ దుర్ఘటన పట్ల ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరిస్థితులు అదుపులోకి వచ్చేవరకు ఫుట్‌బాల్ స్టేడియంలో ఎలాంటి మ్యాచ్‌లు నిర్వహించరాదని ఫుట్‌బాల్ అసోసియేషన్‌కు సూచించారు. మ్యాచ్ అనంతరం జరిగిన పరిణామాలపై సమగ్ర దర్యాప్తు చేయడానికి ప్రత్యేక బృందం అక్కడికి బయలు దేరింది. కేవలం తాము అభిమానించే జట్టు పరాజయంపాలైందనే ఆక్రోశంతో కొందరు అభిమానులు సృష్టించిన దారుణమిది. సంఘటనను అందరూ ఖండిస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఖండనలు ఇవ్వడం, పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీలు ఇవ్వడం ఆ తర్వాత మరిచిపోవడం జరిగిపోతుంది. ఇలాంటి సంఘటనలు గతంలో ఎన్నో జరిగాయి. క్రీ.శ ఇరవైఏడులోనే మైదానాల్లో తొక్కిసలాటలు మొదలయ్యాయి. రోమ్ సమీపంలోనే ఫిడేనియాలో జరిగిన ప్రమాదంలో అప్పట్లో ఇరవైవేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. గ్లాడిటోరియల్ క్రీడల సందర్భంగా కొయ్యలతో నిర్మించిన థియేటర్ కూలి విషాదం చోటుచేసుకున్నది. క్రీ.శ 140 రోమ్‌లో చెక్కస్టాండ్ కూలి పదకొండువందల మంది చనిపోయారు. 1964 మే24న పేరూర్‌లోని లైమా నగరంలో అర్జెంటీనా, పెరూమ్యాచ్ చివరి దశలో గోల్ వివాదాస్పదమైంది. దీనితో ఇప్పటిలాగానే పెరు అభిమానులు మైదానంలోకి దూసుకురావడంతో జరిగిన తొక్కిసలాటలో మూడువందల మందికిపైగా మరణించారు. స్కాట్ లాండ్‌లోని గ్లాస్‌గోవ్ నగరంలోని ఇబ్రాక్స్ మైదానంలో తొక్కిసలాటలో గోడకూలి ఇరవైఐదు మంది మరణించారు. అదే నగరంలోమళ్లీ ఒకసారి రేంజర్స్, కాస్టోన్ జట్ల మధ్య మ్యాచ్ సందర్భంగా జరిగిన ఘర్షణలో అరవైమందికిపైగా మృత్యువాతపడ్డారు. 1989 ఏప్రిల్ 15న హిల్స్‌బర్గ్ వేదికగా చివరి లివర్‌పూర్ నాటిగ్ హామ్ మధ్య జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్ సందర్భంగా ఆడిటోరియంలో పరిమితికి మించి అభిమానులు చొచ్చుకురావడంతో తొక్కిసలాట జరిగింది. వందమందికి పైగా మరణించారు. 2001 మే 9న ఘనా దేశం రాజధాని ఆఫ్రికాలో ఓహేనే డిజాన్ క్రీడామైదానంలో ప్రేక్షకులు చొచ్చుకొచ్చి చెప్పులు, బాటిళ్లు విసరడంతో జరిగిన తొక్కిసలాటలో దాదాపు నూటముప్ఫైమందికి పైగా మృత్యువాతపడ్డారు. ఇలా ప్రపంచవ్యాప్తంగా ఈ క్రీడా మైదానంలో అభిమాను లు చేస్తున్న ఈనిర్వాహకంతో విషాద సంఘటనలుచోటు చేసుకుంటున్నాయి. ఇందులో నిర్వాహకుల పాత్రకూడా ఉందనే ఆరోపణలను తోసిపుచ్చలేం. ప్రస్తుతం ఇండోనేషి యాలో జరిగిన ఫుట్‌బాల్ మైదానంలో కూడా పరిమితికి మించి ప్రేక్షకులను అనుమతించినట్లు ఆరోపణలున్నాయి. ఏదిఏమైనా అభిమానం ఉండడంలో తప్పులేదు. కానీ అది పరిధులు దాటి విశృంఖలనం చేస్తేనే ఇలాంటి దారుణాలు చోటు చేసుకుంటాయి. అమాయకులు బలైపోతుంటారు.

వారసత్వంగా సంక్రమించిన దానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.



డావిన్సి

విద్య అనేది శాస్త్రాలను వివరించేందుకే పరిమితం కారాదు. ఒక పరిపూర్ణమైన మానవుని తీర్చిదిద్దేదే అసలైన విద్య.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు



### కశ్మీర్ ప్రజలకు రక్షణ కరవు

జమ్ము-కాశ్మీర్‌లో సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకొని గత కొన్నివారాలుగా సాగుతున్న కిరాతక దాడులపరంపర తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. తాజా సంఘటనలలో ఇద్దరు కాశ్మీరీ పండిట్లు, ఇద్దరుచిన్నారులు ఉగ్రవాదుల తూటాలకు కిరాతకంగా బలయ్యారు. సరిహద్దుప్రాంతాల్లో భద్రతాబలగాలకు, తీవ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు అనుక్షణం కొనసాగుతున్నాయి. అటు పండిట్లు, ఇటు ముస్లింలు అనే తేడా లేకుండా సామాన్యజనం సమిధలవుతున్నారు. ఏక్షణాన ఏ వైపు నుంచి తూటా దూసుకొస్తోందోతెలియక ప్రాణాలు అరచేతిలోపెట్టుకొని కాశ్మీర్ ప్రజలుకాలం వెళ్లదీస్తున్నారు. కాశ్మీరు దివ్యంగా వెలిగిపోతోందన్న పాలకుల ప్రచారం కేవలం మిథ్య అని ఇటీవలి సంఘటనలతో తేలిపోయింది. కాశ్మీర్‌లో పరిస్థితులు చక్కబడ్డాయని, గతంలో వలస వెళ్లికాశ్మీరీ పండిట్లు తిరిగి వస్తే పునరావాసం కల్పిస్తామన్న కేంద్రం హామీతో ఇటీవల వందలాది పండిట్లు లోయకు తిరిగివచ్చారు. అయితే ఇటీవల వారినే లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాద దాడులు జరుగుతున్నా వారికి రక్షణ కల్పించడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమయింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రత్యామ్నాయ ప్రణాళిక ఏది?

రాష్ట్రంలో ఇప్పటికీ 9 లక్షల ఎకరాల్లో ఎటువంటి పంటలు వేయలేదని, 108మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయనీ ప్రభుత్వ గణాంకాలు తెలుపుతున్నాయి. మరోవైపు అధికవర్షాలు, వరదలతో చాలా జిల్లాల్లో పంట నష్టం తీవ్రంగా ఉంది. ఈనేపథ్యంలో ప్రభుత్వం వద్ద ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక ఏమైనా ఉందా? రైతులను ఆదుకునేందుకు, నష్టపరిహారం, కొత్తగా పంటలు వేసుకోవడానికి ఏ పంటలు వేసుకోవాలి, వాటి విత్తనాలు సరఫరాపై ప్రభుత్వం మౌనంగా ఉంటే రైతులు వ్యవసాయం చేయలేరు. పాలకులు యుద్ధ ప్రాతిపదికన రైతులకు పూర్తిస్థాయిలో సహాయం అందించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పుస్తక పఠనం పెరగాలి

స్మార్ట్‌ఫోన్లు వచ్చినప్పటి నుంచి ప్రజలు దాదాపుగా పత్రికలూ, పుస్తకాలు చదవడం మానేశారు. ఏ సమాచారం అయినా క్షణాల్లో ఫోన్లలో లభ్యమవుతుండడంతో ఒంటరిగా ఫోన్లకే అతుక్కుపోతున్నారు. రోజూ ఉదయం కాఫీ తాగుతూ దినపత్రికలు చదవడంలో ఉన్నమాధుర్యాన్ని ఆస్వాదించలేక పోతున్నారు. ఇప్పటికైనా మేల్కొని వారానికి ఒక్కసారి అయినా గ్రంథాలయానికి వెళ్లి వివిధ పత్రికలూ పుస్తకాలు చవాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### వన్యప్రాణులకు వాహన గండం

అటవీ ప్రాంతంలోని రహదారుల్లో అతివేగంగా నడిపే వాహనాలతో వన్యప్రాణులు మృత్యువాతపడడం లేదా గాయాల పాలవడం జరుగుతున్నాయి. కొన్ని ప్రాణులు వేటగాళ్ల చేతిలో చనిపోతుంటే మరికొన్ని ప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకుంటున్నాయి. అతివేగంతో వెళుతున్న వాహనాలు ఢీకొని నోరులేని మూగజీవాలు మృతి చెందుతున్నాయి. అటవీ ప్రాంతంలో ఉండే పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు వాహనాల్లో వస్తున్న వారు ఆ రహదారి మార్గంపై సరైన అవగాహన లేకపోవడంతో తరచూ ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటువంటి ప్రమాదాలలోఎక్కువగా చుక్కలు, దుప్పులు, నెమళ్లు మరణిస్తున్నాయి. అటవీ మార్గంలోని ఘాట్ రహదారులపై పరిమిత వేగంతో వాహనాలు నడిచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రమాదాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మహిళలందరికీ బతుకమ్మచీరలు ఇవ్వాలి

ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డులు కలిగిన కుటుంబంలోని 18 సంవత్సరాలపైబడి వయస్సు కలిగిన మహిళలందరికీ బతుకమ్మ పండుగ కానుకగా చీరలు పంచుతుంది. తెల్లరేషన్ కార్డు కలిగి లేనటువంటి, మహిళా ఉద్యోగ, ఉపాధ్యాయులు, తెలంగాణ ఆడపడుచులుకారా? బయటి రాష్ట్రం వారిగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని అనుకోవాల్సి వస్తుంది. కుటుంబ ఆదాయాన్ని బట్టి బతుకమ్మ కానుకగా చీరలు పంచడం సరైన విధానం కాదని, తెలంగాణ ఆడపడుచులందరికీ ఈ పథకాన్ని అమలుపరిచి గౌరవించాలి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పాలకులు మహిళలందరిని, ప్రజలను అందరిని సమదృష్టితో చూడటం లేదు అని భావించడానికి ఇదొకఉదాహరణ. ఇప్పటికైనాతెలంగాణ రాష్ట్రపాలకులు ఓట్లరాజకీయం మాని రాష్ట్రంలోని మహిళలందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలి.

-మునిగడప రామాచారి, భద్రాచలం

### మంత్రి పదవి నుంచి తొలగించాలి

రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు అమరావతే రాజధాని కావాలనేది చొక్కాలు పట్టుకోమని ప్రజలను బహిరంగంగా రెచ్చగొడుతున్నారు. ఈ విధమైన రెచ్చగొట్టే ప్రకటనల ద్వారా మంత్రి హింసను ప్రేరేపిస్తున్నారు. ఆయన ఏ రాజ్యాంగం మీద ప్రమాణం చేశారో అదే రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రకటనలు చేయడం ద్వారా ఆమంత్రి పదవిలో కొనసాగడానికి అర్హత కోల్పోయారు. రాష్ట్ర గవర్నర్ వారిని వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించి తన రాజ్యాంగధర్మాన్ని, కర్తవ్యాన్ని నెరవేర్చాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# స్వేచ్ఛ చాలా బాధ్యతాయుతమైనది

వండిన అభూత కల్పన వార్తా వంటకం మీద వారే అభిప్రాయాలు, సమీక్షలు, చర్చలు కొనసాగిస్తారు. ఆ చర్చలను ఆధారం చేసుకుని రాజకీయ నాయకుల సమర్థింపులు, ఖండనలు. అవి మర్నాడు మళ్లీ బ్యానర్ ఐటమ్‌లుగా మొదటి పేజీలోను, టాప్ బ్రేకింగులుగాను, టాప్ బ్రేకింగ్ చర్చలలోను దర్శనమిస్తాయి. వాటిని ఆధారం చేసుకుని మళ్లీ సమీక్షలు చర్చలు. ఇలా అనంతంగా కొనసాగుతుంటాయి. ఇలా ప్రజల్లో అయోమయాన్ని గందరగోళాన్ని సృష్టిస్తుంటారు. రేటింగుల కోసం ఏవేవో వింతపోకడలు, విచిత్ర విన్యాసాలు. ఈ పరిస్థితులు ఇలానే కొనసాగితే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. ప్రజలు చాలా తెలివైన వారు. అంతా గమనిస్తుంటారు. కాబట్టి చిత్రవిచిత్ర వింత పోకడలు ప్రదర్శించే వారు వారి ధోరణిని మార్చుకోవాలి. లేకపోతే ప్రజల దృష్టిలో చులకనవుతారు. ప్రజల ఆగ్రహానికి గురి అవుతారు.



రమాప్రసాద్ ఆదిభట్ల

ప్రభుత్వం లేని పత్రికలు (ప్రెస్ వితౌడ్ గవర్నమెంట్), పత్రికలు లేని ప్రభుత్వం (గవర్నమెంట్ వితౌట్ ప్రెస్) ఈ రెండింటిలో మీరు దేనిని కోరుకుంటారు అని మన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గారిని ఓసారి ప్రశ్నించేరు. ప్రభుత్వం లేని పత్రికలనే (ప్రెస్ వితౌట్ గవర్నమెంట్) నేను కోరుకుంటాను అని జావాబిచ్చేరట నెహ్రూజీ. ఇదీ ప్రజాస్వామ్యస్ఫూర్తి. అంటే ప్రజాస్వామ్యాన్ని ఇష్టపడే, కాంక్షించే ప్రజాస్వామ్యవాదుల ఆలోచనా ధోరణికి నెహ్రూజీ సమాధానం అద్దంపడుతుంది. ప్రజాస్వామ్య అసలు స్వారూపాన్ని ఆవిష్కరింపచేస్తుంది. ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్రను, గొప్పతనాన్ని, అవసరాన్ని, అవశ్యకతను పత్రికా స్వేచ్ఛను చెప్పకనే చెబుతుంది. భావ ప్రకటనా స్వేచ్ఛ అనేది రాజ్యాంగం మనకు ప్రసాదించిన హక్కు. అయితే ఆ హక్కుని ఓ పద్ధతిలో, హేతుబద్ధంగా, నిర్మాణాత్మకంగా పొందాలి. మరొకరి స్వేచ్ఛకు, గౌరవానికి భంగం కలగని రీతిన ఉపయోగించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడేదిగా వాడుకోవాలి. స్వేచ్ఛకు బరితెగింపునకు తేడా ఉంది. స్వేచ్ఛ దురుద్దేశ పూరితం కాకూడదు. స్వేచ్ఛ అనేది స్వార్థ పూరిత ఆలోచనా విధంగా ఉండకూడదు. విధ్వంసానికి దారులు తీయకూడదు. సమాజ హితానికి దోహదపడాలి. సమాజ విచ్ఛిత్తికి కారణం కాకూడదు. సమాజం వర్గాలుగా, మతాలుగా, కులాలుగా చీలిపోయేందుకు ఆజ్యంపోయకూడదు. మనోభావాలు దెబ్బతినే విధంగా విద్వేషాలు రగలించకూడదు. ప్రజలను రెచ్చగొట్టకూడదు. స్వేచ్ఛ పత్రికా స్వేచ్ఛ అనేవి జాతి జాగరుకతతో కూడుకున్నవి. బాధ్యతాయుతమైనవి. స్వచ్ఛతతో కూడిఉండాలి. విశాల ప్రజా ప్రయోజనహితంగాఉండాలి. రాష్ట్రం లేక దేశం సమైక్యతను సమగ్రతను రక్షించే విధంగా స్వేచ్ఛ అనేది కొనసాగాలి. నిజానికి స్వేచ్ఛకు విశృంఖలత్వానికి మధ్య ఓ సన్నని చిన్నగీత ఉంటుంది. ఆ గీతను ఎవరికి వారే గుర్తించాలి. గుర్తుంచుకోవాలి. ఆ సన్నని గీతను దాటకుండా ఎవరికి వారు నియంత్రణ పాటించాలి. సంయమనం పాటించాలి. అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లు తుంది. ప్రజాస్వామ్యం పదికాలాలపాటు నిలబడుతుంది. అలాంటి బాధ్యతాయుతమైన స్వేచ్ఛ



ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు అవుతుంది. ప్రజాస్వామ్య పునాదులను గట్టిపరుస్తుంది. ప్రజాస్వామ్యానికి అందాన్ని తెస్తుంది. ప్రజాస్వామ్య సుగంధాన్ని పదికాలాలపాటు ప్రజలకుపంచుతుంది. పత్రికలు, పత్రికాస్వేచ్ఛ అనిస్థూలంగా ఆనాడు చెప్పినా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రాధాన్యత బాగా పెరిగిపోయిన ఈ రోజుల్లో పత్రికా స్వేచ్ఛ అనే దానిని మీడియా స్వేచ్ఛగా పరిగణించాలి. మీడియా స్వేచ్ఛ అనేది వైద్యుని చేతిలో ఉన్న కత్తెర లాంటిది. వైద్యుని చేతిలోని కత్తెరను, అదను చూసి అనారోగ్యాన్ని తొలగించడానికి వైద్యులకు ఇవ్వబడింది. ఆసత్యాన్ని ఆ వైద్యుడు గుర్తెరగాలి. కత్తెరను ఎప్పుడు, ఎక్కడ, ఏవిధంగా ఉపయోగించాలో అనే విజ్ఞానం, విజ్ఞత, హితం, ఇంగితం, నేర్పు, ఓర్పు, మెళకువ, కత్తెరను పట్టిన వైద్యుడికి ఉండాలి. లేకపోతే వైద్యుని చేతిలోని కత్తెర మరణానికి దారితీయిస్తుంది. అశాంతికి బీజం వేసి అల్లకల్లోలానికి కారణమవుతుంది. ఫలితంగా సమాజం కకావికలమవుతుంది. మీడియా స్వేచ్ఛ కూడా అంతే. చిత్రవిచిత్ర వింత పోకడలతో, విపరీత ధోరణులకు పోయినట్లయితే, సమాజ విచ్ఛిన్నానికి హేతువు అవుతుంది. రాజ్యాంగం మనకు హక్కులనే కాదు బాధ్యతలనూ నిర్దేశించింది. అయితే మనం హక్కుల కోసమే ఆలోచిస్తున్నాం. అవసరమైతే ఆ హక్కులను కాపాడుకునేందుకు పోరాటాలు కూడా చేస్తున్నాం. అలా చేయడం తప్పు అని కూడా అనలేం. అయితే బాధ్యతలో? కర్తవ్యాల్లో మనం ఆలోచన చేస్తున్నామా? ఆచరణలో పెడుతున్నామా? అప్పుడు చట్టాలు రాజ్యాంగాలు గురుతుకు రావా? ఈ నేపథ్యంలో వింత పోకడలు పోతున్న కొన్ని మీడియా సంస్థల ప్రస్తుత పరిస్థితిని ఓసారి చూద్దాం. కొన్ని పత్రికలకు, ఛానెళ్లకు సొంత ఎజెండాలు ఉన్నాయనేది బహిరంగ రహస్యమే. తమ వారిని ఆకాశానికి ఎత్తేస్తారు. ప్రత్యర్థులను పాతాళానికి నొక్కేసే ప్రయత్నాలు చేస్తారు. వార్తలోని నిజం తెలియాలంటే కనీసం మూడోనాలుగో పత్రికలు, మరో మూడు నాలుగు వివిధ రకాలకు చెందిన ఛానెళ్లు చదవాల్సిందే. చూడాల్సిందే. వార్తను వారే వండి వారుస్తారు. వండిన అభూత కల్పన వార్తా వంటకం మీద వారే అభిప్రాయాలు, సమీక్షలు, చర్చలు కొనసాగిస్తారు. ఆ చర్చలను ఆధారం చేసుకుని రాజకీయ నాయకుల సమర్థింపులు ఖండనలు. అవి మర్నాడు మళ్లీ బ్యానర్ ఐటమ్‌లుగా మొదటి పేజీలోను, టాప్ బ్రేకింగులుగాను, టాప్ బ్రేకింగ్ చర్చలలోను దర్శనమిస్తాయి. వాటిని ఆధారం చేసుకుని మళ్లీ సమీక్షలుచర్చలు. ఇలా అనంతంగా కొనసాగుతుంటాయి. ఇలా ప్రజల్లో అయోమయాన్ని గందరగోళాన్ని సృష్టిస్తుంటారు. రేటింగుల కోసం ఏవేవో వింతపోకడలు, విచిత్ర విన్యాసాలు. ఈ పరిస్థితులు ఇలానే కొనసాగితే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. ప్రజలు చాలా తెలివైన వారు. అంతా గమనిస్తుంటారు. కాబట్టి చిత్ర విచిత్ర వింత పోకడలు ప్రదర్శించే వారు వారి ధోరణిని మార్చుకోవాలి. లేకపోతే ప్రజల దృష్టిలో చులకనవుతారు. ప్రజల ఆగ్రహానికి గురి అవుతారు. ●

# అధికార వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం!



డాక్టర్ ఏనుగొండ నాగరాజు నాయుడు

రాజకీయ స్థిరత్వం ఉండాలన్న సామాజిక రుగ్మతలు పోవాలన్నా స్థానిక వనరుల ద్వారా ఉత్పత్తులను ఉద్యోగితను పెంపొందించి తద్వారా సంతులితవృద్ధి లేదా అన్ని ప్రాంతాల సమృద్ధి నిరంతరం వృద్ధిగా జరగాలంటే ప్రభుత్వమే ఆర్థిక అభివృద్ధి వ్యూహాలను రూపొందించి అధికార వికేంద్రీకరణతో ఆర్థిక కార్యకలాపాలు చేపట్టడం ద్వారా సాధ్యమవుతుంది. ఉదాహరణకు ఒన పొరుగున ఉన్న చైనా ఈ అధికారిక వికేంద్రీకరణ వ్యూహాన్ని చేపట్టడంద్వారా నేడు ప్రపంచంలో అగ్రగామి దేశంగా ఉంది. ఆ దేశ జనాభా ప్రపంచ జనాభాలో 20శాతం ఉన్నప్పటికీ వ్యవసాయ భూమి కేవలం 10 శాతంఉన్నప్పటికీ ప్రపంచ వ్యవసాయ ఉత్పత్తులలో 25 శాతం తన వాటాగా ఉత్పత్తి చేయగలిగింది. చైనా సౌరశక్తిలో ప్రపంచంలో నెంబర్ వన్ దేశంగా ఉంది. వివిధ పారిశ్రామిక వస్తూ ఉత్పత్తులను చేయడంలో ప్రపంచంలో అగ్రగామి దేశంగాఉంది. దీనికి కారణం అన్ని ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా చైనా ఆర్థిక అభివృద్ధిని చేపట్టింది. కొన్ని ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం ద్వారా వాటి అభివృద్ధి జరగకపోవడం వలన ఆర్థిక కేంద్రీకరణ భవిష్యత్తులో ప్రమాదమే కాకుండా ఒక స్థాయిలో అభివృద్ధి నిలిచిపోతుంది. అందువలన అధికార వికేంద్రీకరణ అభివృద్ధి వికేంద్రీకరణ రెండూ ఒక చెట్టుకు పూసిన పువ్వులే. అధికారం ఎక్కడ ఉంటుందో అక్కడే అభివృద్ధి ఉంటుందనేది వాస్తవం. అందువల్ల అధికార వికేంద్రీకరణ సమస్యను కేంద్ర ప్రభుత్వం కాకుండా రాష్ట్రాలకు వదిలేస్తే వాళ్ల రాజధానులు వెనుకబడిన ప్రాంతాలలో ఒకటో రెండో అంతకన్నా ఎక్కువ ఏర్పాటు చేసుకొని ఆర్థిక అభివృద్ధి ప్రక్రియను చేపట్టడం వాళ్ల ముందున్న కర్తవ్యం. పరిపాలనా సౌలభ్యం రీత్యారాష్ట్రాలు రాజధానులను ఏర్పాటు చేసుకొని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని చేసుకోవచ్చు. అప్పుడే ప్రాంతాల మధ్య ఆర్థిక సామాజిక అసమానతలు ఉండవు. పారిశ్రామికీకరణ రీత్యా నీటిపారుదల సౌకర్యాల రీత్యా విద్యావైద్యసౌకర్యాల రీత్యా అసమానతలు ప్రతి రాష్ట్రంలోనూ తాండవిస్తున్నాయి. కొన్ని ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం వలన అసంతులిత వృద్ధి ప్రాంతాల మధ్య తారతమ్యాలు ఒక సమస్యగా ఉంది. సహజసిద్ధంగా ఉండే భౌగోళిక నైసర్గిక పరిస్థితుల రీత్యా ప్రాంతాలకు అనుకూలించే విధానం కొన్నింటికి ప్రతికూలంగా సహజ వనరులు ఉంటాయి. అటువంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికద్వారా పెట్టుబడులు మళ్లించడం ద్వారా అధికార వికేంద్రీకరణ ద్వారా వెనుకబడిన ప్రాంతాలకు సరైన ప్రాధాన్యత నిచ్చి అన్నిరంగాల అభివృద్ధికి కృషి చేస్తే గాని సంతులిత వృద్ధి సాధ్యంకాదు. అలా చేయాలంటే ప్రభుత్వ



యంత్రాంగం పరిపాలనా వ్యవస్థలో ఉండాలి. అవిలేకపోతే అభివృద్ధి వ్యూహాన్ని రూపొందించి అమలు చేసేవారు ఉండరు. ప్రాంతాల మధ్య వైషమ్యాలు దారితీసి రాష్ట్రాలకు రాష్ట్రాలే విడిపోవడం జరిగింది. పాలకులు ప్రభుత్వాలు మేము వ్యాపారం, ఉత్పత్తులను, పెట్టుబడులు గానీ చేసేవాళ్లం కాదని అన్ని పెట్టుబడిదారులే చూసుకుంటారు అంటే అసంతులిత వృద్ధి తప్పదు. సంతులిత వృద్ధి సాధించాలంటే సామాజిక ఆర్థిక శ్రేయస్సును పెంపొందించాలంటే ప్రభుత్వ యంత్రాంగమే పాలకులే ఆ పనిచేయగలరు. పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వాలు రూపొందించి తదనుగుణంగా ఉత్పత్తులు చేయాలని పెట్టుబడిదారులకు అప్పగిస్తే వారికి కావల్సిన సహాయ సహకారాలు అందించగలిగితే అప్పుడే వారు అభిలషణీయ స్థాయిలో ఉత్పత్తిని ఉద్యోగితను కల్పించి సమతుల్య అభివృద్ధిని సాధిస్తారు. ప్రభుత్వ సహాయసహకారాలు పెట్టుబడిదారులకు కల్పించేటప్పుడు సంతులిత ప్రాంతీయ అభివృద్ధిని పరిగణనలోకి తీసుకోవాలి. ప్రాంతాల మధ్య అసమానతలు పోయేవిధంగా అభివృద్ధి వ్యూహాన్ని రూపొందించాలి. ఇది ప్రభుత్వ పాలనా యంత్రాంగం పర్యవేక్షణలో జరగాలి. లేనియెడల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రం రెండు ముక్కలు అయినట్టుగా ప్రాంతాల మధ్య విద్వేషాలు ఉంటాయి. నవ్య ఆంధ్రప్రదేశ్‌లోనైనా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని పాటించడంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి జరిగే విధంగా వనరులపంపిణీ అవస్థాపన సౌకర్యాలు అభివృద్ధి ఒక్క మాటలో చెప్పాలంటే ఆర్థికాభివృద్ధి అంతా ప్రణాళికా బద్ధంగా అధికార వికేంద్రీకరణతో జరగాలి. ఉదాహరణకు రాష్ట్రంలో నేడు త్యాగాల సీమపై సీతకన్ను మంచిది కాదు. రాయలసీమ రాజధానిని పోగొట్టుకుని రగులుతున్నది. ఈ సీమలో 30 లక్షల హెక్టార్ల సాగుభూమిగాను కేవలం 5.6లక్షల హెక్టార్లకు మాత్రమే నీటి వసతి కల్పించారు. రాయలసీమ జలరాజకీయ సీమగా మారింది. శ్రీబాగ్ ఒప్పందం ఉల్లంఘించారు. కృష్ణా-పెన్నా ప్రాజెక్టును వ్యతిరేకించారు. తుంగభద్ర కృశించిపోతున్నది. అపారమైన ఖనిజసంపద ఉన్న సీమలో పరిశ్రమలకు కరవైంది. అదే విధంగా వెనుకబాటులో ఉన్న ఉత్తరాంధ్ర ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదు. అభివృద్ధి అంతా ఒకే ప్రాంతంలో కేంద్రీకరణ జరగడం వలన సంపద కొంత మంది చేతుల్లో ఉంటే రాష్ట్ర రాజకీయాలు వాళ్లే చేస్తుంటే మరలా నవ్య ఆంధ్రప్రదేశ్ కూడా మరోసారి రాష్ట్ర విభజన జరుగుతుందనడంతో సందేహపడన వసరం లేదు. అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చిన నేటి యుగంలో రాజధాని పేరిట అభివృద్ధి ఇతరత్రా సౌకర్యాలు ఒకేచోట కేంద్రీకరించాలి అనుకోవడం పొరపాటు అవుతుంది. హైదరాబాద్‌ను అన్ని ప్రాంతాల వారి నిధులతో అభివృద్ధి పరిచి నేడు వదులుకోవలసి వచ్చింది. అభివృద్ధి కేంద్రీకరణతో వచ్చిన సమస్య ఇది. ఈ సమస్య భవిష్యత్తులో లేకుండా అన్ని ప్రాంతాల అభివృద్ధి అధికార వికేంద్రీకరణ ద్వారా చైనాలో లాగా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని చేపట్టాలి. ●

# దళారులకు వరంగా మారుతున్న ఉపాధి హామీ!

మానిక్

ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని గట్టెక్కించిన మాజీ ప్రధాని పి.వి నరసింహా రావు ప్రభుత్వం తొలిసారిఉపాధి హామీ పథకాన్ని ప్రతిపాదించింది. అప్పట్లో ఆర్థిక మంత్రిగా ఉన్నటువంటి మన్మోహన్ సింగ్‌ప్రధాని అయ్యాక గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక వలసబాట పట్టకుండా కనీసం 100 రోజులు పని కల్పించేందుకు ఉద్దేశించిన ఉపాధి హామీ పథకాన్ని 2005లో యుపిఎ ప్రభుత్వ హయాంలో చట్టంచేశారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సాగే ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పర్యవేక్షిస్తాయి. 75ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో గ్రామీణ ప్రజల జీవనోపాధి గురించి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ ఉపాధి హామీ పథకం ఒక ప్రత్యేకమైనదిగా చెప్పవచ్చు. ఈ చట్టం అమలు అయిన కొద్దికాలంలో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రతిష్టాత్మకమైన సామాజిక భద్రత ప్రజా పనుల కార్యక్రమంగా గుర్తింపు రావడమే కాకుండా భారతదేశంలో 75నుంచి 80 శాతం తెలంగాణ రాష్ట్రంలో 61.12 శాతం జనాభా గ్రామీణ ప్రాంతాల్లోనే కేంద్రీకృతమై ఉన్నటువంటి పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి కరువు కాటకాల్లోను గ్రామీణ వ్యవస్థకు జీవం పోసిలక్షలాది మంది నైపుణ్యం లేని కూలీలతోపాటు ఉద్యోగ అవకాశాలు లేక అల్లాడుతున్న అనేక మంది నిరుద్యోగ యువతకు సైతం బాసటగా నిలుస్తోంది ఉపాధి హామీ పథకం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పల్లెలను పట్టణాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చేపడుతున్న పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి మరుగుదొడ్లు, భూగర్భజలాలను పెంచడానికి ఇంకుడు గుంతల నిర్మాణం, సిసిరోడ్డు, వైకుంఠధామాలు, హార్టికల్చర్ ప్లాంటేషన్లు, చెరువులు, కుంటలలో పూడికతీత, నర్సరీలు, కంపోస్టు తయారీ, పంచాయతీ భవన నిర్మాణాలు, ధాన్యం ఆరబోసే కల్లాలతోపాటు పల్లెలు పచ్చ బడాలి ప్రకృతి పులకించాలి తెలంగాణలో సిరులపంట పండాలి ప్రతి ఒక్క రైతన్న తలెత్తుకుని గర్వంగా బతకాలి. ఇదంతా జరగాలంటే పచ్చదనాన్ని పెంచడం ఒక్కటే మార్గం అని 24 శాతం ఉన్న పచ్చదనాన్ని 33శాతానికి పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమానికి హరిత హారంలో భాగంగా నాటిన ప్రతి మొక్క సంరక్షణకు సైతం ఉపాధి హామీ నిధులతోనే చేపడుతున్నారు. వీటితోపాటు ముఖ్యంగా దేశానికి అన్నంపెట్టే రైతులు వ్యవసాయంలో విత్తనాలు వేసేటప్పటి నుంచి దుక్కి దున్నడానికి, కలుపు తీయడానికి, గట్లు ఎత్తడానికి మొక్కలు నాటడానికి, రసాయనిక ఎరువులకు చివరికి పంట చేతికివచ్చే వరకు కూడా కూలీలు అవసరం. దీంతో రైతులకు పంటనుంచి వచ్చే ఆదాయం కంటే అప్పులే తడిసి మోపెడవుతున్న పరిస్థితులలో గణనీయంగా పెరుగుతున్న పెట్టుబడులతో మద్దతు ధరలేక నష్టాల పాలవుతున్న సందర్భంలో ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయరంగానికి అనుసంధానం చేయాలనే డిమాండ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వెల్లువెత్తుతున్న తరుణంలో ఈపథకాన్ని ప్రభుత్వాలు మరింత పటిష్టం చేయాల్సింది పోగ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. తెలంగాణ



రాష్ట్రంలో 2018-19లో 132 కోట్లు, 2019-2020లో 217 కోట్లు, 2020-2021లో 198 కోట్లు, 2021-2022 ఆర్థిక సంవత్సరంలో నవంబరు నాటికి 91 కోట్ల రూపాయలు ఖర్చుకాకుండా మిగిలిపోయాయి. సరిపడా నిధులు ఉన్నప్పటికీ పారదర్శకంగా అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని స్పష్టంగా అర్థం అవుతుంది. పని చేయనటువంటి వారిపేరు పై పని చేసినట్టు తప్పుడు లెక్కలు చూపుతూ క్షేత్రస్థాయిలో ఉండే సిబ్బంది అయినటువంటి కొంత మంది సాంకేతిక సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇది అనేక సందర్భాల్లో రుజువైనా మాట విదితమే కానీ గత సంవత్సరం క్రితం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లు తమకు జీతాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మూకుమ్మడి దీక్షలకు దిగిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సంవత్సరానికి పైగా ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల నుంచి తొలగించి ఉపాధి హామీ పథకం అమలు బాధ్యతలను గ్రామ కార్యదర్శులకు అప్పగించడంతో తీవ్రపనిభారం పెరిగి అనేకమంది గ్రామపంచాయతీ కార్యదర్శి ఉద్యోగాలనుసైతం స్వచ్ఛందం వదిలిపెట్టడమే కాకుండా పనిభారం తగ్గించాలంటు అధికారులను, సంబంధిత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిని విన్నవించిన సందర్భాలు కళ్లముందు ఉన్నా సాక్ష్యాలుగా చెప్పక తప్పదు. పంచాయతీ కార్యదర్శులపై పనిభారం తగ్గించాలంటూ ప్రతిపక్ష పార్టీల నుంచి ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తు న్న నేపథ్యంలో మరోవైపు ఉపాధి హామీ పథకం అమలులో ఫీల్డ్ అసిస్టెంట్లపాత్ర ఎంతకీలకమైందో నిశితంగా గమనిస్తూవచ్చిన తెలంగాణ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యంకోసం పాత పదిజిల్లాలను అదనంగా మరో 23నూతన జిల్లాలతోపాటు కొత్తగా 123 మండలాలు కూడా ఏర్పాటు చేసింది. త్వరలో మరో 13మండలాల ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్రప్రభుత్వం చెప్పడం స్వాగతించాల్సిన విషయమే కానీ ఇప్పటివరకు ఇదివరకే ఉన్న పాత మండలాలలో అధికారుల కొరత వెంటాడుతుంది. మళ్ల కొత్తగా ఏర్పాటు చేసినటువంటి మండలాలలో ఉపాధిహామీ పథకంతో పాటు గ్రామీణాభివృద్ధిలో చేపట్టే పలు రకాల పనులను పర్యవేక్షించడానికి అత్యంత కీలకమైన అదనపు కార్యక్రమ అధికారి(ఎపిఒ) ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం వలన క్షేత్రస్థాయిసిబ్బందిపై పర్యవేక్షణకరవై వందలకోట్ల రూపాయల ప్రజాధనం వృధాఅయిపోతుంది. 2020-2021 సంవత్సరంలో దేశం మొత్తంలో 974.87 కోట్ల నిధులు దుర్వినియోగమైతే అందులో తెలంగాణ రాష్ట్రంలోనే సుమారు 86.98కోట్లు కాగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలను కలిపితే ఇది సుమారు769.37 కోట్లుగాతేలింది. దేశంలో దుర్వినియోగమైన నిధుల్లో ఈనాలుగు రాష్ట్రాల్లోనే దాదాపు 80 శాతం ఉన్నట్లు పార్లమెంటరీ స్థాయిసంఘం పరిశీలనలో వెల్లడైంది. 2021-2022ఆర్థిక సంవత్సరంలో ఏకంగా150కోట్ల రూపాయలు దుర్వినియోగమైనట్లు సిబ్బందికొరత ఉండడంవల్ల సరైనపర్యవేక్షణ లేకపోవడంవల్లఉపాధిహామీ పథకంలోభారీగా అవినీతి జరుగుతుందని కేంద్రగ్రామీణాభివృద్ధిశాఖ పరిశీలనబృందం పేర్కొంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించాలి. ●

## ఒక్కరోజులో కరోనా కేసులు 2991, మృతులు 8
### దేశంలో మొత్తం బాధితులు 4,45,97,498

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది.గడచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2991 కేసులు నమోదయ్యాయి. 8మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,45,97,498కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,32,671 మంది కోలుకోగా 39,293 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,701కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.73 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,22,252కి చేరగా,79,70,989మంది వ్యాధి కోలుకున్నారు.1,48,347మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 68,07,937కి చేరింది.అందులో 67,27,397మంది కోలుకున్నారు. 71,192మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,65,057కి చేరింది.అందులో 40,21,912మంది కోలుకున్నారు.40,284మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య 35,84,102కి చేరింది. అందులో 35,40,640 మంది కోలుకున్నారు. 38,047మంది మరణించారు.



## 62.35 కోట్లకుపెరిగిన ప్రపంచ వైరస్ బాధితులు
### 65.50 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 3:**ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు మళ్లీ క్రమేపి పెరుగు తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి 62.35కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.50 లక్షలమంది చనిపోయారు. మరో 79,997 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. రికవరీలు 60.35కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.34 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.77 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 19.21 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 22.11 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 46.78 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 11.64 కోట్లకుపైగా ఉంటే వారిలో 15.40 లక్షలమంది చనిపోయారు. మరో 8058 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.96 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో 19,01 కోట్లమందికికరోనాసోకి వారిలో 14.80 లక్షలమంది చనిపోయారు. మరో 10,707మందిపరిస్థితి ఆం దోళనగా ఉంది. రికవరీలు 18.43కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.99 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.41 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.30 లక్షలమంది చనిపోయారు.మరో 10,249 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.03 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2.57 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,01,906 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీప కల్పదేశాలపరంగా చూస్తే మొత్తం 1.24 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 21వేలమంది చనిపోయారు. రికవరీలు 1.22కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,37,664 మంది పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నట్లు తెలుస్తోంది.

## లఖింపూర్‌ఖేరి బాధితులకు ఇప్పటికీ అందని న్యాయం



### బికెయు రైతునేత రాకేష్ తికాయత్

**లక్నో, అక్టోబరు 3:** లఖింపూర్‌ఖేరి హింసాకాండలో మృతుల కుటుంబాలు ఇప్పటికీ న్యాయంకోసం ఎదురుచూస్తున్నాయని భారతీయ కిసాన్‌యూనియన్ నేత రాకేష్ తికాయత్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతుసంఘాల ప్రతినిధులు, రైతులు లఖింపూర్‌ఖేరి హింసాకాండ జరిగి సంవత్సరం అయిన సందర్భంగా మృతుల సంస్మరణార్థం సమావేశం నిర్వహిస్తామన్నారు. బికెయు నేత జాతీయ అధికార ప్రతినిధిగా కూడా వ్యవహరిస్తున్న తికాయత్ గత ఏడాది టికునియా గ్రామంలో అక్టోబర్ జరిగిన సంఘటనను జాతి ఎప్పటికీ మరిచిపోదని అన్నారు. టికుని యాలోని కౌడియాలా ఘాట్ గురుద్వారాలోజరిగే మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొంటున్న టికాయత్ ఆనాటి హింసాత్మక సంఘటనలు జాతి ఎప్పటికీ విస్మరణ చెందని, బాధితులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆగదని అననతరాయ. గత ఏడాది అక్టోబరు 3వ తేదీ రైతులటికునియా గ్రామంలోనే నిరసన వ్యక్తంచేస్తున్న తరుణంలో డిప్యూటీ ముఖ్యమంత్రి కేశవ్‌ప్రసాద్‌మౌర్య కాన్వాయ్ వాహనాలు చక్రాలకింద నలుగురు రైతులు నలిగిపోయారు. మరో నలుగురు ఆతర్వాత ఇద్దరు బిజెపి కార్యకర్తలు, ఒక జర్నలిస్టు కూడా చనిపోయారు. ఆ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ న్యాయం జరగలేదని ఆయన పేర్కొన్నారు. ఆనాటి హింసలో మొత్తం ఎనిమి దిమందిని బలితీసుకున్నారని,దేశంలోని రైతులు ఈసంఘటనను ఎన్నటికీ మరిచి పోరని అన్నారు. బాధితులకు న్యాయంచేయడంలో రాష్ట్రప్రభుత్వం కావాలనే తాత్సారం చేస్తోందని ఆయన ఆరోపించారు. మార్గమధ్యంలో తికాయత్ ఈనెల 14వ తేదీ ఒక చెట్టుకు ఉరివేసుకుని చనిపోయిన ఇద్దరు దళిత యువతుల కుటుంబాలను పరామర్శించారు.

## భారత్‌జోడో యాత్రలోకి సోనియా
### 6న కర్ణాటక కొడుగుకు రానున్న కాంగ్రెస్ అధినేత్రి



**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** ఎఐసిసి అధినేత్రి సోనియాగాంధీ భారత్‌జోడో యాత్రలో పాల్గొనేందుకు మైసూరు ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. కాంగ్రెస్ నాయకుడు వాయ నాడు ఎంపి రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రలో పాల్గొనేందుకు గాను ఆమె మైసూరు కువచ్చారు. ఈనెల 6వ తేదీ ఆమె యాత్రలో పాల్గొం టారని చెప్తున్నారు. ఆమెకు ఎయిర్‌పోర్టులో కర్నాటక కాంగ్రెస్ కమిటీ చీఫ్ డికె శివకుమార్, మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు కెసి వేణుగోపాల్, రణదీప్ సింగ్ సుర్జేవాలాలు ఇతర పార్టీ నాయకులు మైసూరు ఎయిర్‌పోర్టుకు వచ్చారు. పార్టీ శ్రేణులనుంచి ఆమెకు అపూర్వస్వాగతం లభించింది. సోమవారం మధ్యాహ్నానికే భారత్ జోడో యాత్ర మైసూరు నుంచి బయలుదేరి శ్రీరంగపట్టణం చేరుకుంది. నాలుగు, ఐదు తేదీల్లో జోడో యాత్రకు విరామం ఉంటుంది. సోనియా పాదయాత్రలో ఆరవ తేదీ పాల్గొంటారని పార్టీ నేతలు వెల్లడించారు. రెండు రోజులపాటు సోనియా కొడగులో బసచేస్తారని, అక్కడినుంచే భారత్‌జోడో యాత్రలో పాల్గొంటారని పార్టీ సీనియర్‌నేతలు వెల్లడించారు.

## సరుకులకోసం మార్కెట్‌కువెళితే లాటరీలో కోటిన్నర బంపర్ ఆఫర్

**మిచిగాన్,(అమెరికా),అక్టోబరు 3:** ఇల్లాలు ఇంట్లోసరుకులు తీసుకురావాలని చెప్పిన భర్తకు మార్కెట్‌కువెళితే అదృష్టం వరించింది. ఆమె చెప్పినసరుకుల కోసం సూపర్‌మార్కెట్‌కువెళ్లిన ఆ వ్యక్తి ఏకంగా కోటీశ్వరుడై లాటరీ పట్టుకువచ్చాడు. అమెరికాలోని మిచిగాన్‌రాష్ట్రం మార్కెట్ ప్రాంతంలో నివసిస్తుంటాడు. ఆఫీసుకువెళ్లి తిరిగి వస్తుంటే సూపర్‌మార్కెట్‌కు వెళ్లి సరుకులు తెమ్మని భార్య ఫోన్‌లోపురమాయించింది. ఫ్రెన్నెట్ ఆఫీసునుంచి వస్తూవస్తూమెయిజర్‌గ్రోసరీ స్టోర్‌వద్ద ఆగాడు. సరుకులు తీసుకుంటుండగా ఆస్టోర్‌లో పక్కనే ఉన్న లాటరీ టికెట్ల సెంటర్‌వెళ్లినపుడు ఒక టికెట్ కొన్నాడు. మిచిగాన్ స్టేట్ లాటరీకి చెందిన ఫ్యాంటసీ ఐదు లాటరీ టికెట్ కొనుగోలుచేసాడు. సామగ్రి తీసుకుని ఇంటికి వచ్చేసాడు. మరుసటిరోజు కెనోన్‌లో ఫలితాలు వస్తుండటంతో ఫ్రెన్నెట్స్ లాటరీ టికెట్‌నెంబరును గుర్తుకొచ్చింది. దానితో ఫోన్ తీసుకుని లాటరీకి చెందిన మొబైల్ యాప్ ఓపెన్‌చేసి టికెట్ నంబరును స్కాన్‌చేసాడు. తనకు బహుమతి వచ్చిందని గుర్తించి ఆశ్చర్యపోయాడు. ఆ లాటరీ టికెట్‌కు 1,90,736 డాలర్లు మనదేశ కరెన్సీలో 1.5 కోట్లురూపాయలు బహుమతి వచ్చింది. మొదట నమ్మలేదని మళ్లీ చెకచేసుకుని విష్మయానికి గురైనట్లు ఫ్రెన్నెట్ చెప్పాడు. తాను గెలుచుకున్న మొత్తంలో కొంత మొత్తం కుటుంబసభ్యులకు ఇస్తానని, భవిష్యత్తు కోసం కొంతమొత్తం మదుపుచేస్తానని చెప్పాడు.

## గరిష్ట పన్నురేట్ రద్దుపై లిజ్‌ట్రస్ ప్రభుత్వం యుటర్న్!



**లండన్, అక్టోబరు 3:** అధికారంలోకి వచ్చినవెంటనే ఆర్థికవ్యవస్థను స్థిరీకరిస్తామని, టాప్‌రేట్ పన్ను విధానాన్ని రద్దుచేస్తామని ప్రకటించిన కొత్తప్రధాని లిజ్‌ట్రస్ యుటర్న్ తీసుకున్నారు. 45శాతం ఉన్న పన్నురేటును రద్దుచేస్తామని చేసిన ప్రకటనను వెనక్కితీసుకున్నారు. ఆర్థిక మార్కెట్లనుంచి భారీ ఎత్తున ప్రతికూలత ఎదురుకావడంతో ట్రస్ ఆమె ఆర్థిక మంత్రి క్వాసి క్వార్టెంగ్ కొత్త ఆర్థికవృద్ధిప్రణాళికను ప్రకటిస్తామన్నారు. గతనెల 23వ తేదీ పన్నురేట్లను తగ్గించి క్రమబద్ధీకరిస్తామని, ఏళ్లతరబడి వృద్ధి స్తంభించిన ఆర్థిక వ్యవస్థకు మరింత ఉత్తేజం కల్పించేందుకు కొత్తప్రణాళిక తెస్తామని చేసిన ప్రధాని, ఆర్థిక మంత్రి ఇద్దరూ కూడా కన్సర్వేటివ్‌పార్టీనుంచి కూడా కొన్ని విమర్శలు ఎదురుకావడంతో తమ పన్నుతగ్గింపుప్రతిపాదనలపై యుటర్న్ తీసుకున్నట్లు తెలుస్తోంది. లిజ్‌ట్రస్‌ప్రణాళికలు ప్రభుత్వం లోను, ఇన్వెస్టర్లలోను విశ్వాసాన్ని పెంపొందించలేకపోయాయి. అంతే కాకుండా మార్కెట్లలో ఎదురవుతున్న ప్రతికూలతను అధిగమించేందుకు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌జోక్యంచేసుకుంది. సుమారు 73 బిలియన్ డాలర్ల కొనుగోళ్లపథకాన్ని చేపట్టి మార్కెట్లకు కొత్త ఉత్తేజం ఇచ్చింది. 45 బిలియన్ పౌండ్ల పన్నురేట్ రద్దుతగ్గింపుప్రణాళికలో ఈ పన్నురేటు తగ్గింపువల్ల కేవలం రెండు బిలియన్ పౌండ్లు మాత్రమే సమకూరతాయని అంచనావేసారు. సుదీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థకు అంత ఉత్తేజం లేకపోవచ్చనే భావించారు. అందువల్లనే మేం 25శాతం పన్నురేట్‌ను రద్దుచేయాలన్న ప్రతిపాదనతో ముందుకువెళ్లాలని నిర్ణయించలేదని ఆర్థిక మంత్రి క్వార్టెంగ్ వెల్లడించారు. రాజకీయ సంక్షోభం ఎదుర్కొంటున్న బ్రిటన్‌లో ఆర్థికకాలంలోనే నలుగురు ప్రధానమంత్రులు మారారు. అయితే ఇందుకు సంబంధించి తామెం తమాత్రం రాజీనామాచేయాల్సిన అవసరం లేదన్నారు. ప్రజోపయోగ పనులకు ప్రభుత్వ వ్యయం సేవలరంగానికి ప్రభుత్వ కేటాయింపులు వ్యయం కోత విధిస్తామని ఎప్పుడూ చెప్పలేదని లిజ్‌ట్రస్ కూడా వెల్లడించారు. ద్రవ్యోల్బణానికి అనుగుణంగా సంక్షేమ ప్రయోజనాలు కూడా పేర్లున్న అంశంపైమాత్రం ఆమె స్పష్టత ఇవ్వలేదు. ఇప్పటికీ అమెరికా డాలర్‌తోపోలిస్తే పౌండ్ 0.8శాతం పెరిగింది. సోమవారం కొంతమేర పురోగమించింది. బిబిసిలో క్వార్టెంగ్ ఇంటర్వ్యూ ఇస్తున్న సమయంలో పౌండ్ మారకం ధరలు దాదాపు 0.2శాతంగా ఉంది. అంటే ఒకపౌండ్‌ధరలు బ్రిటన్‌పౌండ్‌కు 1.118గా నడిచింది. బాండ్ల రాబడులు కూడా కొంతమేర పెరిగాయి. బ్రిటన్‌కొత్తప్రభుత్వంలో కొంతమేర ఆర్థికవృద్ధి ఉంటుందన్న విశ్వాసం ఇన్వెస్టర్లలో పెరిగిందనే పరిశీలకులు చెప్తున్నారు. లిజ్‌ట్రస్ పాలసీపై అనేకమంది సీని యర్‌ప్రజాప్రతినిధులు కూడా వ్యతిరేకించారు. ప్రస్తుతం బ్రిటన్‌లో నెలకొన్న జీవన వ్యయసంక్షోభంలో సంపన్నులకు టాప్‌రేట్ పన్ను రద్దు, ప్రభుత్వ వ్యయంలో కోత, పన్నురద్దులను అధిగమించేందుకే అధిక రుణపరపతి సమీకరణ వంటివి ఆర్థిక వ్యవస్థకు ప్రతిబంధకాలవుతాయని విమర్శలువచ్చాయి. నిర్ణయాలు తీసుకునేసమయంలో మరింతగా నిర్మాణాత్మక పరిశీలన ఉండాలని కన్సర్వేటివ్‌ప్రతినిధులు చెప్తున్నారు.

## ఇరాన్ నిరసనలన్నీ అమెరికా,ఇజ్రాయెల్ కుట్రలే!
### మహిళల నిరసనలపై స్పందించిన ఇరాన్ అగ్రనేత ఖమేనీ




**టెహ్రాన్, అక్టోబరు 3:** ఇరాన్‌లో వెల్లువెత్తిన నిరసనల నేపథ్యంలో మొట్టమొదటి సారి ఆయతొల్లా ఆలీ ఖమేనీ స్పందించారు. ఇరాన్ చరిత్రలోనే ఎన్నడూలేనంతగా భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు కొనసాగుతుండటంపైనా, 92 మంది చనిపోవడంపైనా ఆయన తన గళం విప్పారు. అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు పూర్వతాత్కకంగానే ఈ నిరసనలను ప్రోత్సహించి రెచ్చగొట్టాయని ఆరోపించారు. 22 ఏళ్ల మెహసా అమిని ఇరాన్ మొరాలిటీపోలీస్ కస్టడీలో మృతిచెందడం ఎంతో బాధాకరమైన సంఘటన అని తమ గుండెల్ని పిండివేసిందని చెప్పారు. అయితే ఇందుకు సంబంధించిన దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఈనిరసనలు విదేశీ కుట్రల్లో భాగమేనని, ఇరానీల నిర్ణయంతోనే లక్ష్యంతోనే ఈ నిరసనలను రెచ్చగొట్టారని చెప్పారు. టెహ్రాన్‌లోని పోలీస్ విద్యార్థికేడర్‌సదస్సులో ఆయన మాట్లాడుతూ అమెరికా, ఇజ్రాయిల్ కుట్రలోభాగంగానే ఈ నిరసనలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి చర్యలు ఉపేక్షించబోమని, చట్టవిరుద్ధంగా కొనసాగు తున్నాయని అన్నారు. అమిని మరణంపై దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలు వరుసగా మూడో వారం లోకి ప్రవేశం చాయి. ప్రభుత్వం ఇందుకు సంబంధించి కఠిన చర్యలను తీసుకోవడం మానేసి మౌనం వహించడంపై మహిళల నిరసనలు పెంచారు. దేశంలో ఈ నిరసన లకు తోడు ధరలు పెరగడం, నిరుద్యోగం వృద్ధి, సామాజిక ఆంక్షలు పెరిగి పోవడం, రాజకీయంగా మాంద్యం నెలకొనడంతో ఇరాన్‌లో మొత్తం అస్థిరత చోటుచేసుకుంది. సుదూర ప్రాంతాల్లోకూడా అమిని మరణానికి నిరసన తెలుపుతూ నిరసన ప్రదర్శనలు ఇప్పటికీ కొనసా గుతున్నాయి. ప్రభుత్వం ఈప్రాంతాలకు ఇంటర్నెట్‌సౌకర్యాన్ని బంద్ చేసినప్పటికీ నిరసనలు ఆగలేదు. బయటిదేశం యాప్‌లకు ఇంటర్నెట్ సౌకర్యాలను కూడా బంద్‌చేసింది. సోషల్‌మీడియా సాయంతో నిరసనలు తీవ్రస్థాయిలో కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

## విశ్వాసపరీక్షలో నెగ్గిన పంజాబ్ 'ఆప్'
### వీగిపోయిన 'ఆపరేషన్ లోటస్'



**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** పంజాబ్‌లోని ఆమ్ ఆద్మీప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వాసతీర్మానం నెగ్గింది. కాంగ్రెస్ సభ్యులు అసెంబ్లీనుంచి వాకౌట్‌చేసారు. విశ్వాసపరీక్షలో నెగ్గిన అనంతరం ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్‌మాన్ మాట్లాడుతూ ఆపరేషన్ లోటస్ పంజాబ్‌లో ఓటమి పాలయిందని ప్రకటించారు. తాను ప్రవేశపెట్టిన విశ్వాస పరీక్ష తీర్మానానికి పంజాబ్ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం లభించిందని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీలో విశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించిన అనంతరం ఆప్ ఎమ్మెల్యేలు బిజెపి ఆపరేషన్ లోటస్ కొనసాగిస్తూ ఆరు నెలల ఆప్‌ప్రభుత్వాన్ని కుప్పకూల్చాలని కుట్రలుచేస్తోందని ఆరోపించారు. కనీసం తమ పార్టీకి చెందిన పదవిమంది ఎమ్మెల్యేలను బిజెపి సంప్రదించిందని, ఒక్కొక్కరికి 25కోట్లరూపాయలు ఇస్తామని, మాన్ ప్రభుత్వం కూల్చడానికి ముందుకురావాలని పట్టుబట్టిందని ఎమ్మెల్యేలు ఆరోపించారు. విశ్వాస తీర్మానంపై చర్చజరిగిన తర్వాత స్పీకర్ కుల్తార్‌సింగ్ సంధ్వాన్‌ఓటింగ్‌కు ఆదేశించారు. ఎమ్మెల్యేలంతా చేతులు పైకి ఎత్తి మద్దతు తెలపాలని ఆదేశించారు. విశ్వాసపరీక్షకు మద్దతివ్వనివారు తర్వాత తమ అభిప్రాయం తెలిపేందుకు చేతులు ఎత్తాలని ఆదేశించారు. సమావేశం ప్రారంభం కాగానే కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకౌట్‌చేసారు. జీరో అవర్‌లో స్పీకర్ తమను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని, ప్రజాసమస్యలు ప్రస్తావించే అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు. 91 మంది ఆప్ ఎమ్మెల్యేలు తీర్మానానికి మద్దతుపలికారు. ముగ్గురు శిరోమణి అకాలిదళ్ ఎమ్మెల్యేలు కూడా సభలో ఉన్నారని, ఏకైక బిఎస్‌పి ఎమ్మెల్యే కూడా విశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకించలేదు. మొత్తం 93 మంది ఎమ్మెల్యేలు విశ్వాస తీర్మానానికి మద్దతుగానిలిచారు. దీనితో విశ్వాసపరీక్ష తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు స్పీకర్ వెల్లడించారు. 117 మంది సభ్యులున్న పంజాబ్ అసెంబ్లీలో ఆప్ 92 మందిసభ్యులుంటే కాంగ్రెస్‌కు 18, శిరోమణి అకాలిదళ్ ముగ్గురు, బిజెపి ఇద్దరు, బిఎస్‌పికి ఒకరు మరొకరు స్వతంత్ర అభ్యర్థి ఉన్నారు.

## చైనాకువెళ్లే ఇరాన్ విమానంలో బాంబు హెచ్చరిక
### యుద్ధవిమానాలతో గగనతలం మొత్తం ఇరాన్ విమానానికి రక్షణ
### సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకున్న ఇరాన్ ఫ్లైట్



**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** ఇరాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం ఒకటి భారత గగనతలం మీదుగా చైనాకు వెళుతున్న తరుణంలో బాంబు హెచ్చరికరావడంతో భారతీయ వైమానికదళం వెంటనే అప్రమత్తం అయింది. అయితే మధ్యలోనే టెహ్రాన్‌నుంచి ఈ హెచ్చరికను విస్మరించవచ్చని, భయం లేదన్న సందేశం రావడంతో విమానం తన గమ్యస్థానం చైనాకువెళ్లిపోయిందని ఐఎఎఫ్ వెల్లడించింది. ఇరాన్ రిజిస్ట్రేషన్‌తో ఉన్న విమానంలో బాంబు భయం ఉందన్న సందేశం వచ్చిందని, భారతీయ గగనతలంమీదుగా వెళుతున్న సమయంలోనే ఐఎఎఫ్ యుద్ధవిమానాలు వెంటనే రంగంలోకి దిగాయని ఐఎఎఫ్ వెల్లడించింది. ఈ విమానాన్ని సురక్షిత దూరంనుంచి గమనిస్తూ వెంబడించాయని ఐఎఎఫ్ వెల్లడించింది. జైపూర్ లేదా ఛండీఘర్ విమానాశ్రయాల్లో లాండ్ అయ్యేందుకు ఇరాన్ విమానానికి క్లియరెన్స్ ఇచ్చామని, అయితే పైలట్ ఇందుకు సమ్మతించలేదని, ఈ రెండు ఎయిర్ పోర్టుల్లోను ల్యాండ్ అయ్యేందుకు తిరస్కరించాడని ఐఎఎఫ్ వెల్లడించింది. ఆ తర్వాత టెహ్రాన్ నుంచే బాంబు భయం లేదన్న సందేశం రావడంతో విమానాన్ని తన చివరి గమ్యస్థానం వైపు సురక్షితంగా పంపించేందుకు భారత గగన తలంలో యుద్ధవిమానాలు అనుసరించినట్లుఐఎఎఫ్ వెల్లడించింది. పౌరవిమానయానశాఖ, పౌరవిమానయాన రక్షణవిభాగం సంయుక్తంగా అనుసరించిన విధానంతో విమానాన్ని భారత గగనతలం దాటేంతవరకూ రాడార్‌లో సునిశిత పరిశీలనలో ఉంచామని ఐఎఎఫ్ ప్రకటన వివరించింది. విమానంలో బాంబులేదన్న సమాచారం అందినవెంటనే ఐఎఎఫ్ కూడా ఊపిరిపీల్చుకుంది.

## పండుగ సంబరాల్లో విషాదం..
### గార్బా నృత్యం చేస్తూ యువకుడు మృతి
### అది తట్టుకోలేక తండ్రి కన్నుమూత




**ముంబయి:** మహారాష్ట్రలో నవరాత్రి సంబరాలు ఓ కుటుం బంలో విషాదాన్ని నింపాయి. పాల్ఘర్ జిల్లా విరార్ పట్టణంలో మనీశ్ నార్పత్(35) అనే యువ కుడు గార్బా నృత్యం చేస్తూ కుప్పకూలగా, ఆస్పత్రిలో చేర్చారు. అప్పటికే అతడు చనిపోయాడని వైద్యులు ప్రకటించారు. ఆ విషయం ఆయన తండ్రికి తెలియడంతో అది తట్టుకోలేక ఆయన ప్రాణాలు విడిచారు. శనివారంరాత్రి విరార్‌లోని గ్లోబల్ సిటీ కాంప్లెక్స్‌లో గార్బా నృత్యంలో పాల్గొన్న నార్పత్ ఎంతో ఉత్సాహంగా డ్యాన్స్‌చేస్తూ స్టేజిపైనే కుప్పకూలారు. ఆయణ్ని వెంటనే ఆస్పత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే కన్నుమూశారు. తన కళ్లముందే కొడుకు చనిపోవడం తట్టుకోలేక నార్పత్ తండ్రి(66) స్పృహతప్పి పడిపోయారు. ఆయన కూడా చనిపోయారని వైద్యులు ధ్రువీకరించడంతో వారి కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ విషాద ఘటనలో మరణించినవారిది గాడ్వాడ్ ఓస్వాల్ వర్గానికి చెందిన జైన్ కుటుంబమని స్థానికులు తెలిపారు. బతుకు దెరువుకు మహారాష్ట్రకు వలస వచ్చారని స్థానికులు పేర్కొన్నారు.

## కేరళలో 'దృశ్యం' సినిమాను తలపించే ఘటన
### బామ్మర్దిని హత్య చేసి ఇంట్లోనే పాతిపెట్టిన దుండగుడు



**కొట్టాయం :** కేరళలో 'దృశ్యం' సినిమాను తలపించే సంఘటన జరిగింది. తన బామ్మర్దిని చంపిన దుండగుడు అతని మృతదేహాన్ని ఇంట్లోనే పాతిపెట్టి ఫ్లోరింగ్ చేశాడు. అలప్పుజాకు చెందిన బిందుకుమార్ సెప్టెంబర్ 24న కనిపించకుండా పోయాడు. దాంతో, ఆయన కుటుంబసభ్యులు 28న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు బిందుకుమార్ ఫోన్ కాల్స్‌ను పరిశీలించారు. బిందుకుమార్ చివరిసారిగా కొట్టాయం జిల్లాలోని చంగనస్సేరికి చెందిన ముత్తుకుమార్‌తో మాట్లాడినట్లు గుర్తించారు. దాంతో,పోలీసులు అతడిని వెతుక్కుంటూ చంగనస్సేరిలోని ముత్తు కుమార్ ఇంటికి వెళ్లారు. ఇంట్లో ముత్తుకుమార్ లేకపోవడంతో చుట్టు పక్కలవారిని ఆరాతీశారు. ఆ ఇంట్లో కొన్నిరోజులుగా మరమ్మతులు జరుగుతున్నాయని వారు చెప్పడంతో అనుమానించిన పోలీసులు ఇంట్లోకి వెళ్లి పరిశీలించారు. ఇంట్లో కొత్తగా గచ్చు వేసినట్లు గుర్తించారు. గచ్చును తొలగించి అక్కడ తొవ్వించారు. వారికి అందులో ఓ గోనె సంచి కనిపించింది. దానిని విప్పి చూసిన పోలీసులు షాకయ్యారు. గోనె సంచిలో ఉన్నది బిందుకుమార్ మృతదేహంగా అను మానించారు. ఆ మృతదేహాన్ని ఎవరిదో తేల్చేందుకు పరీక్షలకు పంపించారు. నిందితుడు ముత్తుకుమార్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ముత్తుకుమార్ స్వయానా బిందుకుమార్ చెల్లెలి భర్త కావడం గమనార్హం. ఏ కారణంతో ఈ హత్య చేశాడన్నది ఇంకా తెలియదని పోలీసులు తెలిపారు. నాలుగురోజులుగా ముత్తుకుమార్ ఆ ఇంట్లో ఉండటంలేదని, అతని భార్య విదేశంలో ఉద్యోగం చేస్తున్నారని స్థానికులు తెలిపారు. బిందుకుమార్ బిజెపి కార్యకర్త అని, అతనికి ఇంకా పెళ్లి కాలేదని చెబుతున్నారు.

## తిరుమల బ్రహ్మోత్సవాలు



## చంద్రప్రభపై శ్రీనివాసుడు

**తిరుమల,అక్టోబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల్లో సోమవారంరాత్రి చంద్రప్రభ వాహనంపై శ్రీనివాసుడు భక్తులను కటాక్షించాడు. సాలకట్ల బ్రహ్మో త్సవాల్లో ఏడవరోజు రాత్రి వైభవంగా చంద్రప్రభ వాహనసేవ జరిగింది. శ్రీవా రికి సూర్యచంద్రులు రెండునేత్రాలు. ఉదయం సూర్యప్రభలో ఊరేగిన శ్రీనివా సుడు రాత్రి నిశాకరుడైన చంద్రప్రభతోకూడన వాహనంపై విహరించాడు. చల్లనిదేవరప్రభతో మలయప్ప భక్తులకు దర్శనమిచ్చాడు. ఈ వాహ నసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బా రెడ్డి దంపతులు,ఇఓవి ధర్మారెడ్డిదంపతులు,బోర్డుసభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



## సూర్యప్రభపై 'మత్స్యనారాయణుడు'

**తిరుమల,అక్టోబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరుల్లో సోమవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి మత్స్యనారాయణుడు అలంకారంలో సూర్యప్రభవాహనంపై భక్తులను కటాక్షించాడు. ఏడుకొండల్లో అత్యంతరమణీయంగా జరుగుతున్న శ్రీనివాసుడి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఏడవరోజు సోమవారం ఉదయం శ్రీనివాసుడు సూర్యప్రభామధ్యస్థుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులను ఆరోగ్యవంతుల్నిచేస్తూ దర్శనమిచ్చాడు. స్వర్ణసప్తఅశ్వవాహనంతో రూపొందించిన సూర్యప్రభవాహనంపై శ్రీమలయప్పస్వామి కన్నులవిందుగా భక్తులకు అభయమిచ్చాడు. ఉదయం నిత్యకైంకార్యలు పూర్తిచేసుక్ను తరువాత ఆలయం నుంచి మత్స్యవతార మలయప్పస్వామిని వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. ఇక్కడ వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారిని వాహనంపై అధిరోహింపజేశారు. అర్చకులు కర్పూరహారతులిచ్చి ఉదయం 8గంటలకు వాహనం ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది.సూర్యప్రభవాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు మారుతీప్రసాద్, మూరంశెట్టి రాములు, మధుసూదన్ యాదవ్, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సివిఎస్ఓ నరసింహాకిశోర్, సిఇ నాగేశ్వర రావు, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఆలయ పేష్కార్ శ్రీహరి, విజిఓ బాలిరెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.



## వెంకన్న ఉత్సవ మూర్తులకు చివరి 'స్నపనతిరుమంజనం


**తిరుమల,అక్టోబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంలో సప్తగిరులఐప కొలువైన శ్రీనివాసుడికి కన్నులపండువగా జరు గుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో ఏడవరోజు సోమవారం మధ్యా హ్నాం 1గంట నుంచి 3గంటలవరకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామివారికి విశేష స్నపన తిరుమంజనం జరిగింది. సాధారణంగా బ్రహ్మో త్సవాల్లో స్నపనతిరు మంజనం జరిపించడం సాంప్రదాయం. అయితే ఈ ఏడాది రెండవరోజు జరిగిన తిరుమంజనం అభిషేకం మళ్ళీ ఏడవరోజు సోమ వారం మధ్యాహ్నాం వేదపండితులు, అర్చకులు వేదమంత్రాలతో, నీరు, చందనం, కొబ్బరిజలం, పాలు, పెరుగు,తేనె,సుగంధద్రవ్యాలతో శాస్త్రోక్తంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు.సుమారు 6లక్షల రూపాయలు విల ువైన డ్రైఫ్రూట్స్ ఫ్లవర్‌ఫెటల్స్, మాలలు కిరీటాలు ప్రత్యేకించి కుంకుమ పువ్వు తో తయారుచేసిన పూల మాలలు కిరీటాలు అలంకరించి తధూపదీపకర్పూర హారతులిచ్చారు. ఈ మం డపాన్ని పలురకాల విదేశీ పండ్లు, సువాసనల పుష్పాలతో అలంకరించారు. పెద్దజీయ్యంగారు,చిన్నజీయ్యంగారు, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు,టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దం పతు లు,ఢిల్లీ టిటిడి స్థానిక సలహా మండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సివిఎస్ఓ నరసింహాకిశోర్, సిఇ నాగేశ్వ రరావు, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, అర్చకులు పాల్గొన్నారు.

## ఏడుకొండలవాడి దర్శనానికి 17గంటలు


**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** సోమవారం తిరుమల భక్తులతో పోటెత్తుతోంది. మధ్యాహ్నానికి 35 కం పార్టుమెంట్లలో భక్తులు ఉన్నారు. తిరుమలేశుని సర్వదర్శనానికి 17గంటలు సమయం పడుతోంది. సాయంత్రానికి సర్వదర్శనంలో 53వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు. భక్తులు వేచివున్న అన్ని ప్రాంతాల్లో,క్యూలైన్లలో అన్నప్రసాదాలు, శ్రీవారి సేవకులు అందిస్తున్నారు.

## నేటి రథోత్సవానికి 'బంగారుగొడుగు' ఊరేగింపు

**తిరుమల,అక్టోబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో అత్యంత ప్రసిద్ధిచెందిన రథోత్స వంలో రథంపై భాగాన అలంకరించే బంగా రుగొడుగు సోమవారం సాయంత్రం ఊరేగించారు. తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదవరోజు మం గళవారం ఉదయం జరిగే రథోత్సవానికి పైన బంగారుగొడుగు అలంకరించడం సాంప్రదాయం. ఈ గొడుగును కల్యాణకట్ట మిరాశీదారులు అందజేస్తారు. సోమవారం సాయంత్రం ఈ గొడుగు ఊరేగింపు కల్యాణ కట్టవద్ద నుంచి టిటిడి ఇఓ ఏవి ధర్మా రెడ్డి, సివిఎస్ఓ నరసింహా కిశోర్, డిప్యూటీ ఇఓ శెల్వం ప్రత్యేక పూజలు చేశారు. మిరాశీదారులు పంతులుగారి రామనాధమ్, ఇనుకొండ సుబ్రమణ్యం తదితరులు ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయ అధికారులకు అందజేశారు.



## రేపు 'చక్రస్నానమహోత్సవం'



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తొమ్మిదిరోజుల సాలకట్ల బ్రహ్మోత్సవ వైభవం బుధ వారం ఉదయంతో ముగింపుకుచేరుకుం టుంది. బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా అశ్వవాహనంకాగా, చివరిఘట్టంగా చక్రస్నానమహోత్సవం నిర్వహించడం పరిపాటి. చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనేవున్న శ్రీవరాహస్వామి ఆలయంకు ఆనుకుని ఉన్న స్వామి పుష్కరిణిలో జరుగుతుంది. బుధవారం ఉదయం 6గంటల నుండి 9గంటల మధ్య ఈకార్యక్రమం నిర్వహిస్తారు. యజ్ఞాంతంలో ఆచరింపబడే అపభృ ధస్నానమే చక్రస్నానమ హోత్సవం. తొమ్మిదిరోజులు ఒక యజ్ఞంగా బ్రహ్మో త్సవాలు జరుగుతాయి. చక్రస్నా సమయంలో భక్తులు, అర్చకులు, అధికారులు అందరూ పవిత్ర పుణ్యస్నానం చేస్తారు. ఇప్పటికే టిటిడి అధికా రులు,పోలీసు యంత్రాంగం పుష్కరిణి వద్ద గట్టి ఏర్పాట్లుచేసింది.



# రాష్ట్ర సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి

## ప్రభుత్వ పాఠశాలల విలీనం ఆపాలి: పోతుల నాగరాజు వినతి

**విజయవాడ, అక్టోబరు 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్ళలో మౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల విలీనం ఆపాలని ఉపాధ్యాయులు హాజరులో ముఖ పరిచయ యాప్‌ను రద్దు చేయాలని ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విజయవాడలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణతో పాటు ఇతర మంత్రులకు కలసి ప్రభుత్వ పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ళారు. రెండు మూడు కలిలోమీటర్ల దూరంలు పాఠశాలలు ఉండే విధంగా నిబంధనలు అమలు చేస్తే పిల్లలు ఇబ్బందులు పడతారని, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల ఉపాధ్యాయులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై పిల్లలకు సరైన బోదన అందించలేకపోతున్నారని, ఈ సమస్యలు వెంటనే పరిష్కార చేయాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని, నాడు నేడు పథకం కింద అమలు జరిపి అభివృద్ధి చేయాలని కోరారు. దానికి మంత్రి అనుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# నాడు బలుల ఉగ్ర మైసమ్మ.. నేడు ప్రశాంత శ్రీమహాలక్ష్మీ

### అహింసను ఆదర్శంగా అందించిన పరాశక్తి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తొలి సంపూర్ణ వెండి శ్రీమహాలక్ష్మీ ఆలయం

**జగ్గయ్యపేట అక్టోబర్ 3, ప్రభాతవార్త :** ప్రేమ-శాంతి-సమానత్వాన్ని అందించే దైవం, సత్య స్వరూపమనే నానుడికి ప్రత్యక్ష తార్కాణం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో అవతరించిన శ్రీమహాలక్ష్మీ అమ్మవారు. అహింసను ఆదర్శంగా అందించిన పరాశక్తి మానవత్వాన్ని, మహిమాన్వితాన్ని మాన వాళికి మరోమారు నిరూపించిన శక్తి స్వరూపిణీ శ్రీమహాలక్ష్మి అమ్మవారు. గతంలో రక్తం చిందిస్తూ బలులు కోరిన అమ్మవారు కాలగమనంలో ప్రశాంత శ్రీమహాలక్ష్మీగా మారి తుదకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తొలి సంపూర్ణ వెండి శ్రీమహాలక్ష్మీ దేవాలయంగా, ఆర్తుల ఆరాధ్యమూర్తిగా కొలువుదీరి భక్తులకు కోరిన కోర్కెటుతీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతోంది. ఆశేష భక్తజన సందోహ నీరాజనాలందుకుంటోంది.

జగ్గయ్యపేట పట్టణంలోని పాత వెంకటేశ్వర టాకీస్ (నేడు అలంకార్ మల్టిప్లెక్స్) ప్రాంతంలో దాదాపు మూడు దశాబ్ధాల క్రితం వరకు కోటమైసమ్మగా జంతు, పక్షు బలులతో, రక్త తర్పణలతో పూజలందుకున్న శతాబ్ధాలనాటి అమ్మవారు అనతికాలంలో శాంతమూర్తిగా మారి హింసకు తావులేదనే సందేశాన్ని ప్రభోదిస్తూ మైసమ్మ స్థానం నుండి శ్రీమహాలక్ష్మిగా అవతరించింది. పాతపేట గట్టుగా పిలుచుకునే ఈప్రాంతంలో బలహీన వర్గాలవారు



ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని సంపూర్ణ వెండి శ్రీమహాలక్ష్మీ దేవాలయం.

ఎక్కువగా జీవిస్తున్నారు. తమ కుటుంబాలు చల్లగా ఉండాలని కోరుకుంటూ గతంలో ఇక్కడ జంతు, పక్షుబలులు ఇచ్చేవారు. దీంతో ఈమందిర ప్రాంగణం నిత్యం రక్తం చారికలతో ఈగలు, దోమలు, చీమలతో భరించలేని వాసనలతో దుర్భరంగా ఉండేది. అయితే కాలగమనంలో ఈప్రాంతవాసుల్లో మార్పువచ్చింది.

క్రమంగా హింసకు ఇక్కడ తావులేకుండా పోయింది. గతంలో అమ్మవారి స్థానంలోవున్న రాయికి పసుపు, కుంకుమ బొట్లుపెట్టి పూజించేవారు. తదనంతరం ఒక విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. కుటుంబాలుగా విస్తరించిన భక్తులు అభివృద్ధి కమిటీని ఏర్పాటుచేసుకుని ప్రభుత్వ నిధులకోసం నిరీక్షించకుండా శక్తికొలది విరాళాలు సేకరించి, సమర్పించి ఆలయాన్ని సంపూర్ణ వెండి ఆలయంగా తీర్చిదిద్దారు. పండుగ దినాల్లో ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తూ ఆలయ ప్రశస్థతను ఇనుమడింపజేస్తున్నారు.

శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ సూచనలతో ఆలయాన్ని అభివృద్ధి పర్చుకుంటూ, భగవదానుగోష్ఠి వ్యవస్థాపకులు డాక్టర్ తట్టా లక్ష్మీనరసింహాచార్యులు ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్నట్లు కమిటి ఛైర్మన్ అత్తలూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొండూరి నాగేశ్వరరావు 'ప్రభాతవార్త'కు తెలిపారు. శ్రీదేవీ శరన్న వరాత్రోత్సవాలను క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# నిజదర్శనమిచ్చిన దుర్గమ్మ

## దుర్గమ్మకు కాణిపాకం నుండి సారె

## వాతావరణ పరిస్థితులను బట్టి తెప్పోత్సవం

## నవరాత్రులలో 8వ రోజున చతుర్వేద సభ

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** బెజవాడ దుర్గమ్మకు కాణిపాకం దేవస్థానం తరపున పట్టు వస్త్రాలను శిరోధారణ చేసి కాణిపాక దేవస్థాన ఆలయ ఇవో ఎమ్ సురేష్‌బాబు అందచేశారు. ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ సోమవారం నిజరూపంలో దుర్గమ్మగా దర్శనమిచ్చింది. భక్తులు అసంఖ్యాకంగా దర్శించుకున్నారు. మంగళవారం దుర్గమ్మ మహిషాసుర మర్ధిని దేవిగా దర్శనమిస్తుంది.

**నవరాత్రులలో 8వ రోజున చతుర్వేద సభ :** నవరాత్రులలో 8వ రోజున దుర్గమ్మ దర్శినమిచ్చింది. సాయంకాలం ఆలయ 6వ అంతస్థులో చతుర్వేద సభ నిర్వహించడమైనది. కార్యక్రమములో ముఖ్య అతిధిగా పాల్గొన్న డిప్యూటీ సిఎం మరియు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పాల్గొని వేద పండితులకు పారితోషికాన్ని అందచేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, ఇవో డి.భ్రమరాంబ, దేవదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**దుర్గమ్మ సేవలో వివిపిలు:** నవరాత్రులలో 8వ రోజున నిజరూపంలో కనవచ్చిన దుర్గమ్మను సోమవారం ఉప ముఖ్యమంత్రి మరియు దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజన సర్వీసుల శాఖ మంత్రి ఆర్‌కె రోజా, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించిన తదుపరి వేదాశీర్వచనం పలికారు.

**ఆలయ ఆదాయం:** దసరా నవరాత్రుల్లో ఏడవ రోజు ఆదివారం అమ్మవారు మూలానక్షత్రం రోజు వివిధ సేవల టికెట్‌లు కొనుగోలు, ప్రసాదాలు అమ్మకాల ద్వారా రూ.37,25,901/-లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



తెప్పోత్సవంపై మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

**వాతావరణ పరిస్థితులను బట్టి తెప్పోత్సవం :** వాతావరణ పరిస్థితులను బట్టి తెప్పోత్సవం నిర్వహించడం జరుగుతుందని, నదిలో నీటిని ఉధృతిని బట్టి ఇరిగేషన్ శాఖ అనుమతులు మంజూరు చేయడం జరుగుతుం దని ఉప ముఖ్యమంత్రి మరియు దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 6 వరకు దర్శనానికి దివ్యాంగులకు కేటాయించడం జరిగిందని, కేటాయింపు సమయంలో మాత్రమే దివ్యాంగులు దర్శనానికి వచ్చి సహకరించాలన్నారు. దివ్యాంగులకు మోడల్ గెస్ట్ హౌస్ నుండి బస్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీస్, రెవిన్యూ, మున్సిపల్, మీడియా, ఇతర శాఖల సమన్వయంతో నేటి వరకు ఉత్సవాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా సాగాయని, నవరాత్రుల్లో మిగిలిన రెండు రోజులు కూడా ఇదేవిధంగా విజయవంతం కావడానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

**సర్క్యూట్స్ దేవాలయాల అభివృద్ధిపై మంత్రి ఆర్‌కె రోజా ప్రసంగం :** అమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఆర్‌కె రోజా

సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. సోమవారం రాత్రి ఇంద్రకీలాద్రికి చేరుకున్న మంత్రి మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ రాష్ట్రమంతా సుభిక్షంగా, అన్ని ప్రాజెక్టులు జలకళతో కళ కళలాడుతున్నాయన్నారు. టెంపుల్ టూరిజం అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకొని, సరూ క్యూట్ దేవాలయాలను గుర్తించి ఎక్కువగా భగవంతునిపై నమ్మకం ఉన్నవారికి పీఠాధిపతులు భక్తిభావం ఉన్నవారికి సర్క్యూట్స్‌ను పంపడం జరిగిందన్నారు. వాటిలో ఐదు ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో చాలా పురాతన దేవాలయాలు ఉన్నాయని, రాష్ట్రంలోని 5 సర్క్యూట్స్‌లో పంచారామాలు, శక్తిపీఠాలు, గోల్డెన్ ట్రయాంగిల్స్‌ను ఎంపిక చేసి శాసనసభలో కూడా ప్రకటించడం జరిగిందని మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు.



కలెక్టర్‌కు ప్రసాదం అందిస్తున్న ఆలయ ఇవో

# పెరిగిన భక్తులు: పాతికవేల మంది దర్శనం

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సోమవారం రద్దీ పెరిగింది. తిరుమలేశుని సన్నిధిలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో గరుడ సేవ ముగియటంతో అక్కడకు వచ్చిన భక్తులు శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధికి వస్తున్నారు. అంతేకాక వరుస సెలవులతో భక్తుల తాకిడి పెరుగుతుంది. ఎటు చూసినా భక్త జనమే అన్నట్లుమారింది. సన్నిధివీధి అంతా జన మయంగామారింది. ఓ వైపు కాలినడకన వచ్చే భక్తులు మరో వైపు వాహనాల రద్దీతో కిట కిట లాడింది. అయితే భక్తుల కోసం నిర్మించిన జ్ఞాన ప్రసూంబ సదన్‌లోని 27 గదులను ప్రోటోకాల్‌పేరుతో కొన్ని అధికారుల పేర్లతో కొన్ని పంచుకోవటంతో వచ్చిన సామాన్యభక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. సోమవారం అధికారికంగా దేవస్థానం జారి చేసినసమాచారం మేరకు 25 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా సుమారు 4వేలు దాటాయి. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో తమిళనాడు, కర్నాటకలకు చెందిన భక్తుల సంఖ్య అదికంగా ఉంటుంది. అలాగే విఐపిలతాకిడి కూడా అధికంగానే ఉంటుంది. కానీ ఆలయానికి సమీపంలో జ్ఞాన ప్రసూనాంబ సదన్ పేరుతో 27 గదులు నిర్మించారు. అన్ని కారుచౌకగా ఇచ్చే ఏసిలు. అయితే గత కొంత కాలంగా ఈ గదులు కొన్ని ఆలయాధికారులు పంచుకోగా మరి కొన్ని చైర్మెన్ దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి కేటాయిస్తున్నారు. సందట్లో సడేమియా అన్నట్లు అధికారుల, ప్రోటోకాల్ వివిధ శాఖల ప్రోటోకాల్ ముసుగులో గదులు కేటాయించుకున్నట్లు తెలిసింది. దాంతో వచ్చే భక్తులు, విఐపిల పరిస్తితి ఆగమ్యగోచరంగా మారింది. రోజుకొక నిబంధనలతో గందరగోళంగా మారుతుంది.

**భక్తుల వివరాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సోమవారం రూ.200 దర్శనం టిక్కెట్లుతో 519 మంది, రూ.50ల దర్శనం టిక్కెట్లులో 1276 మంది రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500లు టిక్కెట్లు 2339 మంది, రూ.750 టిక్కెట్లతో 1002, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన 449 మంది భక్తులు రూ.2500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 235 మంది, రూ.5వేల టిక్కెట్లు 39 కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు. కాగా అభిషేకాలు 200 శనీశ్వరాభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 44 శనీశ్వరాభిషేకాలు 23జరిగినట్లు సమాచారం అందించారు.

**విశేష సంఖ్యలో అభిషేకాలు:** శివయ్య అభిషేక ప్రియుడంటారు. సోమవారం రోజు ఆలయంలో నిర్వహించే రుద్రాభిషేకాలకు భక్తులు కిటకిట లాడుతారు. ఉదయం రాహుకాల సమయంలో అభిషేకాలంటే భక్తుల సందడి చోటు చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో సోమవారం రికార్డు స్థాయిలో 200లు అభిషేక టిక్కెట్లు జారిచేసారు. ఇక సాయంత్రం సంధ్యా సమయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించే సంప్రదాయం ఈ ఆలయంలోఉంది.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రద్దీ దృశ్యం

దీనికి44టిక్కెట్లు జారి చేసారు. కేవలం 10 మందిని అను మతించాల్సిన చోట ఇంత మందిని అనుమతించటంతో అభిషేక దర్శనం కూడ లఘుదర్శనంగా మారింది.

# హైదరాబాద్‌లో ఆగని ఉగ్రమూకల ఆగడాలు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరంలో ఉగ్రమూకల కదలికలు, ఆగడాలు ఆగడం లేదు. 1992, డిసెంబర్‌లో యుపిలోని బాబరీమసీదు విధ్వంసం తర్వాత జంట నగరాల్లో వెలుగు చూసిన ఉగ్రవాదం అనంతర కాలంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థల నుంచి మధ్య ఆసియాతోపాటు యూరప్ దేశాలను వణికించిన ఐసిస్‌తో పాటు తాజాగా పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్‌ఐ) అనే ఉగ్ర సంస్థ కార్యక్రమాల వరకు 30 ఏళ్ల కాలంలో అనేక విధ్వంసాలకు నిలయంగా మారింది. ఈ క్రమంలోనే ఒక ఆత్మాహుతి ఘటనతోపాటు నాలుగు బాంబుపేలుళ్ల ఘటనలు జరగగా ఆత్మాహుతికి పాల్పడ్డ ఉగ్రవాదితో కలిపి 63 మంది చనిపోయారు. ఇదే సమయంలో పలువురు రాజకీయ నాయకులతోపాటు కొందరు పోలీసు అధికారులు కూడా హత్యకు గుర య్యారు. తొలుత హైదరాబాద్ వరకే పరిమితమైన ఉగ్రవాద కార్య కలాపాలు ఆ తరువాత తెలంగాణలోని పలు ప్రాంతాలకు విస్తరించడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఎన్‌ఐఎ తరహాలో రాష్ట్రంలో ఉగ్రవాద కదలి కలను శాశ్వతంగా అణచి వేసేందుకు ప్రత్యేక విభాగం వుండాలని నిపుణులు కోరుతున్నారు.

**వందలాది మందిని పక్కదారి పట్టించిన ఉగ్రమూకలు**

**ఎన్‌ఐఎ తరహాలో ప్రత్యేక సంస్థ కావాలి: నిపుణులు**

హైదరాబాద్ నగరంలో తరచూ వెలుగు చూస్తున్న ఉగ్రమూకల కదలికలు అన్ని వర్గాల వారిని అశాంతికి గురిచేస్తున్నాయి. 1992లో బాబరీ మసీదు విధ్వంసానికి ముందు నగరంలో ఎలాంటి ఉగ్రవాద కదలికలు లేవని చెప్పాలి. ప్రతియేటా డిసెంబర్ ఆరవ తేదీన జరిగే బ్లాక్‌డే పాతబస్తీలో పదేళ్లకుపైగా హింసకు దారితీసి ఏటా చాలామంది అమాయకులు బలయ్యారు. ఈ క్రమంలోనే పాకిస్థాన్ ప్రేరేపిత జెకెఎల్‌ఎఫ్ సంస్థ నగర ంలో ప్రవేశించింది. ఈ సంస్థ ఉగ్రవాదులను పట్టుకునేందుకు టోలీచౌకి లోని బృందావన్ నగర్‌కు వెళ్లిన అప్పటి ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ కృష్ణ ప్రసాద్‌తోపాటు గన్‌మేన్ వెంకటేశ్వరరావు ఉగ్రవాదుల కాల్పుల్లో చనిపోయారు. ఆతర్వాత జరిగిన పోలీసు ఎన్‌కౌంటర్‌లో లాయక్ అహ్మద్ అనే ఉగ్రవాది హతమవ్వగా మరో ఉగ్రవాది ముజీబ్ అహ్మద్‌ను అరెస్టు చేయగా అతనికి జీవిత ఖైదు పడింది. లష్కర్ ఏ తోయిబా, హుజీతో పాటు ఇండియన్ ముజాహిదీన్ సహ మరికొన్ని ఉగ్రవాద సంస్థలు హైదరాబాద్‌ను అనేకమార్లు టార్గెట్ చేయగా ఈ సంస్థల కుట్రలను పోలీసులు నిర్వీర్యం చేశారు. ఇదే సమయంలో ఆ ఉగ్ర సంస్థలు నగరంలో రెండు చోట్ల బాంబు పేలుళ్లకు పాల్పడి ఇద్దరిని బలిగొన్నారు. అప్పుడే ఇండియన్ ముస్లిం మహ మ్మదీ ముజహిదీన్ (ఐఎంఎంఎం) అనే మరో ఉగ్రవాద సంస్థ పేరు వెలుగు చూసింది. దీనికి మాజీ నక్సలైట్ ఆజం ఘోరీ అనే టెర్రరిస్టు నాయకుడుగా వున్నాడు. 1990 నుంచి దాదాపు పదేళ్లపాటు ఆజంఘోరి తెలంగాణలో పలు ఉగ్రవాద కుట్రలకు పాల్పడి కరీంనగర్ జగిత్యాలలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఘోరి హతం తర్వాత జంట నగరాలలో ఉగ్రవాద కార్యకలాపాలు తగ్గినా 2005లో బేగంపేట్‌లోని అప్పటి టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై బంగ్లాదేశ్‌కు చెందిన దాలిన్ అనే ఉగ్రవాదితో పాక్ ఉగ్రవాద సంస్థలు ఆత్మాహుతి దాడి చేయించగా సత్యనారాయణ అనే హోంగార్డుతో పాటు ఉగ్రవాది దాలిన్ కూడా చనిపోయాడు. సికిందరా బాద్‌లోని ప్రసిద్ధ గణేశ దేవాలయాన్ని పేల్చడానికి కుట్ర, నగరంలోని పలుచోట్ల పైపుబాంబులు పేల్చడానికి జరిగిన కుట్ర భగ్నమవ డంతోపాటు పలువురు ఉగ్రవాదులను అరెస్టు చేశారు. మలక్‌పేట్‌లో తన సోదరులతో కలిసి బాంబులు పేల్చడానికి కుట్రపన్నగా దీనిని కూడా పోలీసులు భగ్నం చేశారు. ఆ తర్వాత పాక్‌కు పోరిపోయిన బిలాల్ అతడి సోదరుడు అక్కడ జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. 2007 మే నెలలో మక్కా మసీదులో జరిగిన బాంబు పేలుడులో ఏడుగురు, తదనంతర అల్లర్లలో పోలీసు కాల్పులకు మరో 11 మంది మరణించారు. అదే ఏడాది ఆగస్టులో లుంబినీపార్క్, గోకుల్‌ఛాట్ జంట పేలుళ్లలో 42 మంది బలికాగా వంద మందికిపైగా క్షతగ్రాతులయ్యారు. మలక్‌పేట్‌లో పేలకుండా వున్న మరో బాంబును పోలీసులు నిర్వీర్యం చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ కుట్రదారుడు రియాజ్ భత్కల్ పాకిస్థాన్‌కు పారిపోగా మిగతా వారిలో పదిమంది పట్టుబడ్డారు. డిసెంబర్ 6న ప్రతీ యేడాది వికారుద్దీన్ అనే ఉగ్రవాది నగరంలోని ఏదో ఒకచోట కానిస్టేబుల్ లేదా హోంగార్డును కాల్చి చంపడం కలకలం రేపింది. ఎట్టకేలకు వికార్ గ్యాంగ్ పోలీసులకు పట్టుబడి ఆలేర్ వద్ద ఎన్‌కౌంటర్‌లో ఖతం అయింది. ఈ ఘటన తరువాత 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుక్‌నగర్‌లో సంభవించిన జంట బాంబుపేలుళ్లు మరోసారి దేశ వ్యాప్తంగా కలకలం రేపాయి. ఈ జంట పేలుళ్లలో 18 మంది మరణించగా 150 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటనకు కూడా ఇండియన్ ముజహి దీన్ సంస్థ కారణంగా తేలింది.

**తాజా ఉగ్ర సంస్థ పిఎఫ్‌ఐ**

ఇదంతా ఒక ఎత్తయితే దేశవ్యాప్తంగా నిన్నటి వరకు పలుచోట్ల విస్తరించిన ఇస్లామిక్ స్టేట్స్ (ఐసిస్) ఉగ్రభూతాన్ని ఆయా రాష్ట్రాల పోలీసులతోపాటు ఎన్ఐఎ దాదాపు తరిమికొట్టగా దీని స్థానంలో కొత్తగా పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్‌ఐ) అనే కొత్త ఉగ్రవాద సంస్థ వచ్చి చేరిందని చెప్పాలి. పిఎఫ్‌ఐపై నిషేధం విధించాక నగరంలో మరోమారు ఉగ్రవాదుల కుట్ర వెలుగుచూసింది. పాకిస్థాన్‌లో వున్న హైదరాబాద్‌కు చెందిన నలుగురు ఉగ్రవాదులతో కలిసి మల కొసేట్‌కు చెందిన జాహెద్ అనే ఉగ్రవాదితో పాటు మరో ఇద్దరు ఉగ్రవాదులు కలిసి ఈ కుట్రకు పాల్పడగా చివరి నిమిషంలో పోలీసులు రంగంలో దిగి దీనిని భగ్నం చేశారు.

# ముగ్గురు ఐఎస్‌ఐ ఉగ్రవాదులకు రిమాండు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** జంట నగరాలలో వరుస బాంబు పేలుళ్లకు కుట్రపన్ని అరెస్టయిన ముగ్గురు ఐఎస్ఐ ఉగ్రవాదులను పోలీసులు సోమవారం రి మాండుకు తరలించారు. దసరా పండగ సందర్భంగా ఈ దాడులకు ఉగ్రవాదులు కుట్ర పన్నడం తెలిసిందే. మలక్‌పేట్‌లోని మూసారాం బాగ్‌కు చెందిన అబ్దుల్ జాహెద్ అలియాస్ మోటు (40), అదే ప్రాంతంలోని అక్బర్‌బాగ్‌కు చెందిన మహమ్మద్ సమీరుద్దీన్ అలియాస్ అబ్దుల్ సమీ (39), హుమాయూన్‌నగర్‌కు చెందిన మాజ్ హసన్ ఫారూక్ అలియాస్ మాజ్ (29) అనే ముగ్గురు ఉగ్రవాదులు దసరా పండగ వేళ నగరంలో జనం ఎక్కువగా వుండే ప్రాంతాలలో గ్రేనేడ్లతో దాడులు చేసి మారణహోమం సృష్టించాలని వ్యూహం రచించడం విదితమే. వీరిని ఆదివారం అరెస్టు చేయడంతో పాటు గ్రేనేడ్లను, సెల్‌ఫోన్లను, భారీగా నగదును జప్తు చేశారు.

కాగా వీరిని విచారిం చిన పోలీసులకు అనేక విషయాలు వెలుగు చూశాయి. బిజెపి, ఆర్‌ఎస్ఎస్ నాయకులను ఉగ్ర వాదులు టార్గెట్ చేసినట్లు తేలింది. నిందితులపై సెక్షన్ 1 బి, 18 బి ఆఫ్ 1967 యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు, దీంతో పాటు పాకిస్తాన్‌లో వున్న హైదరాబాద్‌కు చెందిన ఉగ్రవాదులు ఆదిల్ అఫ్రోజ్, అబ్దుల్ హై, సోహైల్ ఖురేషి, అబ్దుల్ ఖలీంలపైనా కేసులు నమోదు చేసి వీరు పరారీలో వున్న వారిగా చూపారు. ముగ్గురు నిందితులకు మొదట సోమవారం ఉదయం వైద్యపరీక్షలు నిర్వహించి అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా వీరికి జైల్లో ప్రత్యేక సెల్ కేటాయించారు.

# వికేంద్రీకరణతోనే రాష్ట్రం అభివృద్ధి

## వైఎస్సార్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

**సచివాలయం. అక్టోబర్ 3. ప్రభాతవార్త:** వికేంద్రీకరణతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు, శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయకర్తలతో సజ్జల టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వికేంద్రీకరణ వలన భవిష్యత్తులో వేర్పాటువాదాలు తలెత్తకుండా మూడు ప్రాంతాల అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలు నెరవేరేటట్లుగా ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి ఆలోచన చేశారన్నారు. వికేంద్రీకరణకు ప్రజల మద్దతుతో పాటు స్థానిక సంస్థల నుంచి వరుసగా జరుగుతున్న ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ సాధించిన విజయాలే నిదర్శనమన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాం తాలు అభివృద్ధి చెందాలి, అందులో అమరావతి ఉండాలన్నారు. అమరావతి పేరుతో కొందరు కృత్రిమ స్వరా న్ని వినిపిస్తున్నారు, మరో వైపు వికేంద్రీకరణకు మద్దతుగా ప్రజలు గొంతు కలిపి నినదిస్తునా న్నరన్నారు. 29 గ్రామాల అభివృద్దే రాష్ట్ర అభివృద్ధి, వారి రియల్ ఎస్టేట్ వెంచరే ఐదు కోట్ల ప్రజల ఆకాంక్ష అన్నట్లు తెలుగుదేశం, చంద్రబాబు, ఆ పార్టీ నాయకులు చేస్తున్న దుర్మార్గమైన ఆలోచనలు, ప్రచారాలను బలంగా తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. పాదయాత్ర పేరుతో టిడిపి చేస్తున్న దండయాత్ర తూర్పు గోదావరి జిల్లా నుంచి విశాఖ మీదుగా అరసెవెల్లి వెళ్లే లోపు టీడీపీ చేస్తున్న దండ యాత్ర, వారి ఆలోచనను ప్రజలపై బలవంతగా రుద్దడం సరికాదనేది ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. అలా చేయకపోతే కృతిమ స్వరం నిజమైన స్వరం అనిపించే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరి అభిప్రాయాలు రిఫ్లెక్ట్ అయ్యే విధంగా కార్య క్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వికేంద్రీకరణతోనే రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

# కాంగ్రెస్ అధ్యక్ష పోటీ నుంచి శశిథరూర్ తప్పుకోవాలి

## కేంద్ర మాజీమంత్రి చింతా మోహాన్

**హైదరాబాద్, అక్టోబరు 3,ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధ్యక్ష పోటీ నుంచి శశిథరూర్ తప్పుకోవాలని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయని, 50ఏళ్ల తర్వాత దళితుడు అఃల భారత కాంగ్రెస్,కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నిక కాబోతున్నాడని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ దేశ వ్యాప్తంగా తిరుగతూ పేదల సమస్యలు తెలుసుకుంటున్నారని మల్లికార్జునఖర్గేకి కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అందరి మద్దతుఉందన్నారు.

# బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం నింపేలా 11న ప్రధాని మోడీ హైదరాబాద్ రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 3:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈనెల 11వ తేదీన హైదరాబాద్‌కు రానున్నారు. నగరంలో జరగనున్న యున్‌డబ్ల్యుజిఐఎసీ సదస్సులో ప్రధాని మోడీ ప్రసంగించనున్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 14 వరకు హైదరాబాద్ వేదికగా యుఎన్‌డబ్ల్యూజీఐసీ సమావేశం జరగనుంది. ఈ కార్యక్రమానికి యుఎన్‌డబ్ల్యూజీఐసీ కాంగ్రెస్ హాజరుకానుంది. అలాగే 120 దేశాలకు చెందిన సుమారు 2వేల మంది ప్రతినిధులు పాల్గొంటారు. కెసిఆర్ జాతీయ ప్రకటన తర్వాత ప్రధాని మోడీ హైదరాబాద్‌లో పర్యటించనుండటంతో రాజకీయ ప్రాధాన్యత ఏర్పడింది. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేలా మోడీ హైదరాబాద్ టూర్ ఉందని చెబుతున్నారు. మునుగోడుపై బిజెపి దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే బిజెపి యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. దసరా తర్వాతి రోజు నుంచి మునుగోడుపై దండయాత్రకు కమలనాథులు సిద్ధమవుతున్నారు.

# రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

## టిఎస్‌గవర్నర్ తమిళిసై సౌందరరాజన్



సోమవారం రాత్రి బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్, సినీనటి జీవితారాజశేఖర్, బిజెపి ఇండస్ట్రియల్ సెల్ కన్వీనర్ సి.పార్థసారథి, బిజెవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భరత్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలంతా సుఖసంతోశాలతో వర్ధిల్లాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. సోమవారం రాత్రి బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో బతుకమ్మ సంబురాలు కార్యక్రమం అక్షరస్ఫూర్తి, బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొని కోలాటం ఆడారు.
ప్రజలందరు అన్నిరంగాల్లో ముందుకు సాగి, అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశలో ముందుకు సాగాలన్నారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీలో బతుకమ్మ సంబురాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రముఖ సినీ నటి, జీవితా రాజశేఖర్, నవరాత్రుల్లో ప్రజల కష్టాలు అన్ని తొలగిపోయి అందరు సుఖ శాంతులతో ఉండాలన్నారు. బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ పూల పండుగ అని, తెలంగాణ రాష్ట్రంలో మహిళలందరు ఎంతో ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.లక్ష్మణ్ సతీమణి ఉమ, బతుకమ్మ కమిటీ అధ్యక్షుడు బిజెపి ఇండస్ట్రియల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ సి.పార్థసారథి, బిజెవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్, బిజెపి హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్‌గౌతమ్‌రావు, మహిళా రాష్ట్ర నాయకురాలు డాక్టర్ విజయలక్ష్మి, కార్పొరేటర్లు, రవిచారి, రచనశ్రీ, బిజెపి మహాంకాళి జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీపద్మజ, బిజెవైఎం తెలంగాణ శాఖ అదనపు కార్యదర్శి, బిజెవైఎం తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ పిడిశెట్టి ప్రవీణ్‌చంద్ర, బిజెపి నేతలు రమేశ్‌రామ్, మద్దూరి శివాజీ, బిజెపి ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, సికె.శంకర్, రాష్ట్ర నాయకుడు ఉడుతల బాలకృష్ణగౌడ్, కలకొట అరుణ్, జైపాల్‌రెడ్డి, కిరణ్‌కుమార్, ఉదయ్‌కుమార్ భాగవత్, టి.గోపాల్, గోక మంగళ, ఉడుతల బాలకృష్ణగౌడ్, జక్కు శ్రీనివాస్, గోపి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. పెద్దసంఖ్యలో మహిళలు రావడంతో బాగ్‌లింగంపల్లి ప్రాంతమంతా హోరెత్తింది.

# సింగరేణిలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** సింగరేణి భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకను ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ డైరక్టర్ ఎన్ బలరామ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు అపురూపంగా జరుపుకొనే గొప్ప వేడుక బతుకమ్మ అన్నారు. ఇది తెలంగాణ సంస్కృతికి దర్పణంగా నిలుస్తుందని చెప్పారు.
సింగరేణిలో బతుకమ్మ, దసరా వేడుకలకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. బతుకమ్మ పండుగతో సింగరేణి భవన్‌కు కొత్త శోభ వచ్చిందని వెల్లడించారు. జీఎం కె సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రకృతిలో లభించే పూలను పూజిస్తూ ఆరాధించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగని చెప్పారు. అంతకు ముందు బలరామ్, సూర్యనారాయణ, ఇతర ఉన్నతాధికారులు అంతా కలిసి మహిళా ఉద్యోగులతో పాటు బతుకమ్మ ఆటాపాటాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి భవన్‌లో పనిచేస్తున్న సుమారు 70 మంది మహిళలకు బహుమతులను అందచేశారు.
ఈ కార్యక్రమాల్లో సీనియర్ ప్రోగ్రామర్ షర్మిలామోజెస్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వినూత్న, ఉద్యోగులు శారద, కవిత తదితరులతో పాటు, టీబీజీకేఎస్ అధ్యక్షులు బి వెంకట్రావ్, జిఎం ఎం సురేష్, బొగ్గు గని అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఎన్‌వి రాజశేఖర్‌రావు, ఎఎం ఎన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగికి 16.21 లక్షల టన్నుల ఎరువులు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** యాసంగి సాగు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు 10.21 లక్షల టన్నుల ఎరువులను కేటాయించింది. ఇందులో యూరియా 7.89 లక్షల టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 5.76 లక్షల టన్నులు, డై అమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) 1.25 లక్షల టన్నులు, పొటాష్ 1.02 లక్షల టన్నులు, సూపర్ ఫాస్ఫేట్ 0.29 లక్షల టన్నులు కేటాయించింది. గత యాసంగి సీజనులో యూరియా 8.50 లక్షల టన్నులు కేటాయించగా, ఈ సారి దాని కంటే 61 వేల టన్నులు తగ్గించి 7.89 లక్షల టన్నులకే పరిమితం చేసింది. ఇంకా అవసరం ఉన్నట్లయితే వానాకాలంలో మిగిలిన నిల్వలు వినియోగించుకోవాలని సూచించింది. కాగా రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని కేంద్రం తాజాగా తెలంగాణతో సహా మిగిలిన రాష్ట్రాలకు సూచించింది. ఎరువులను మితిమీరి వాడటం ద్వారా భూములు సారాన్ని కోల్పోతాయని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువుల వాడకాన్ని నియంత్రించడం ద్వారా భూసారం కోల్పోకుండా నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని తెలిపింది. ఇందుకుగాను భూసార పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న మేరకే పంటలకు రసాయనిక ఎరువులను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది.

# బతుకమ్మ పూలకు కొరత

● ఆకాశాన్నంటుతున్న ధరలు ● విదేశాల నుండి సైతం తెప్పిస్తున్న పూలు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో తెలంగాలంగాణలో పూలకు డిమాండ్ పెరిగి వాటికి కొరత ఏర్పడింది. హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఏకంగా 10 నుండి 20 అడుగులకు పైగా బతుకమ్మలను రూపొందిస్తున్నారు. వీటికి పెద్ద ఎత్తున పూలు అవసరం ఉంటుంది. అసలే పూలు దొరకని పరిస్థితుల్లో ఈ భారీ బతుకమ్మలతో సామాన్యులకు పూల కొనుగోలు ఆర్థిక భారంతో పాటు, పెద్ద సమస్యగా తయారైంది. కొందరు అయితే విదేశాల నుండి రకరకాల పూలను తెప్పించి బతుకమ్మలను రూపొందిస్తున్నారు. బతుకమ్మ పేర్చడంలో ముఖ్యంగా తంగేడు, గునుగు పూలకు తీవ్రమైన కొరత ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మార్కెట్లలో తంగేడు పూలు తగ్గిపోయాయి. గతంలో పట్టణాల్లో బతుకమ్మ పండుగకు ముందు ట్రాక్టర్ల కొద్దీ గునుగు, తంగేడు పూలు తెచ్చి అమ్మకానికి పెట్టేవారు. అయితే ఈసారి మోపులు కూడా రాలేదు. ఒకప్పుడు 30 రూపాయలు పెడితే బతుకమ్మకు సరిపడా వచ్చే పువ్వులు ఇప్పుడు 500 రూపాయలు ఖర్చు చేసినా ఒక చుట్టుకు రావడం లేదు. గ్రామాల్లో అయితే అసలు తంగేడు దొరకడం లేదు. ఇక గునుగు పూలు విషయానికి వస్తే గ్రామాల్లో సైతం దొరకని పరిస్థితి ఉంది. అలాగే కూరగాయలు, మిర్చి తోటల మధ్య విరివిగా పెరిగే సీతమ్మ జడ పూలు కూడా కనుమరుగై ఎక్కడో కాని కనిపించడం లేదు. పొలాలు, కూరగాయల తోటల్లో విచ్చలవిడిగా పురుగు మందులను వినియోగిస్తుండడంతో గునుగు, సీతమ్మ జడ పూలు వంటివి అంతరిస్తున్నట్లు పలువురు చెబుతున్నారు. దీంతో ఏ పువ్వు ముట్టుకున్నా మస్తు రేట్లు పలుకుతున్నాయి. గత ఏడాది 100 రూపాయలకు వచ్చేన గునుగు మోపును ఈసారి వరంగల్, కరీంనగర్, మెదక్ తదితర మార్కెట్లలో 500 రూపాయల వరకూ అమ్మారు. హైదరాబాద్‌లో అయితే 700 నుండి 800 రూపాయల వరకూ అమ్మారు. పిడుకెడు కూడా లేని గునుగు పూల కట్టను 60 నుండి 100 రూపాయల వరకూ విక్రయించి సొమ్ము చేసుకున్నారు. అలాగే బతుకమ్మకు ఒక్క వరుసకు అవసరమైన తంగేడు పూలు నల్లగొండ, కరీంనగర్ తదితర ప్రాంతాల్లో 300 నుండి 400 రూపాయల వరకూ, హైదరాబాద్‌లో 500 నుండి 600 వరకూ అమ్ముతున్నారు. రెండు వరుసలకు కావాల్సినంత సీతమ్మ జడ పువ్వు 500 రూపాయలు చెబుతున్నారు. బతుకమ్మ పండుగకు తీవ్రంగా పువ్వుల కొరత ఏర్పడటంతో చివరకు వ్యాపారులు కాగితం బతుకమ్మలను తయారు చేస్తూ జోరుగా విక్రయాలు చేస్తున్నారు. కాగితం బతుకమ్మలు 150 రూపాయల నుండి 300 రూపాయల వకూ విక్రస్తున్నారు. భారీ రేట్లతో పూలను కొనలేక పలువురు కాగితం బతుకమ్మలను కొనుగోలు చేస్తున్నారు.

## సిటీ సాయుధ బలగం హెడ్‌క్వార్టర్స్‌లో ఆయుధపూజ

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగంలో సోమవారం నాడు దుర్గాష్టమి సందర్భంగా ఆయుధ పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. పేట్లాబూ ర్జులోని నగర పోలీసు సాయుధ బలగం హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమంలో కొత్వాల్ ఆనంద్ ఆయుధ పూజలో పాల్గొన్నారు. సాయుధ బలగం హెడ్ క్వార్టర్స్‌లో ని తుపాకులను ఒక పద్ధతిగా వుంచి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిటీ శాంతి భద్రతల ఇంఛార్జి అదనపు కొత్వాల్ విక్రం సింగ్ మాన్, సాయుధ బలగం జాయింట్ సిపి కార్తికేయ తదితరులు పాల్గొన్నారు. దీంతో పాటు నగరంలోని పోలీసు స్టేషన్లలోనూ ఆయుధ పూజ ఘనంగా జరిగింది. పోలీసులు తమ వద్ద వున్న ఆ యుధాలకు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు.

# హైదరాబాద్‌లో మొదలైన కొత్త ట్రాఫిక్ నిబంధనలు

● జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 చౌరస్తాలో నియమాల అమలును పరిశీలించిన కొత్వాల్
● మొదటి రోజున 472 మంది ద్విచక్ర వాహనదారులకు, 18 సంస్థలకు జరిమానా



జూబ్లీహిల్స్‌లోని రోడ్ నంబర్ 45లో కొత్త ట్రాఫిక్ నియమాల అమలును పరిశీలిస్తున్న కొ త్వాల్ ఆనంద్. చిత్రంలో సిటీ ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్ కూడా వున్నారు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** జంట నగరాలలో నూతన ట్రాఫిక్ నియమాలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. ట్రాఫిక్ సిగ్నల్ల వద్ద రెడ్‌లైట్ పడిన సమయంలో స్టాప్ లైన్ దాటిన వారికి, లైన్ మీద కు వచ్చిన వారికి ట్రాఫిక్ పోలీసులు ఎక్కడికక్కడ జరిమానాలు విధించారు. ఇదే సమయంలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వ్యాపారస్తులకు జరిమానాలు వడ్డించారు. నగరంలో మొదటి రోజున 472 మందికి పైగా ద్విచక్ర వాహనదారులకు, 18 వ్యాపార సంస్థలకు ఈ వడ్డింపులు జరిగాయి. ఇదే సమయంలో ఫ్రీ లెఫ్ట్ టర్న్‌ల వద్ద వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్న వారికి కూడా వడ్డింపులు జరిగాయి. ఈ సందర్భంగా పలుచోట్ల ట్రాఫిక్ పోలీ సులతో ఆయా ప్రాంతాల వ్యాపారులు గొడవకు దిగారు. అయితే వీటిని పోలీసులు పట్టించుకోకుండా తమ డ్యూటీలు తాము చేయడం గమనార్హం. కొన్నిచోట్ల వాహన దారులు కూడా పోలీసులతో వాగ్వివాదానికి దిగడం కనిపించింది. అయితే ట్రాఫిక్ పోలీసుల సంఖ్య స్వల్పంగానే కావడంతో అనేకచోట్ల స్పెషల్ డ్రైవ్ ఇంకా అమలు కా లేదు. ఒకటి రెండు రోజుల్లో ఇక్కడ కూడా అమలయ్యే వీలుంది. మొత్తం మీద ట్రాఫిక్ పోలీసులు మొదటి రోజు మూడు లక్షల 65 వేల రూపాయల జరిమానాలను వసూలు చేశారు. కొత్త ట్రాఫిక్ ని యమాల అమలు కోసం నగర వ్యాప్తంగా 25 ప్రత్యేక బృందాలను రంగంలో దించారు. కాగా జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 వద్ద కొత్వాల్ ఆనంద్ నూతన ట్రాఫిక్ నియమాల అమలును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ట్రాఫిక్ నియమాలను అందరు గౌరవించాలని, దీనివల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు వుండవని అన్నారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు సాగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ఈ తరహా వ్యాపారాలు చేసే వారు ఫుట్‌పాత్‌లను వెంటనే ఖాళీ చేయాలని ఆయన కోరారు. మొదటి రోజున నగర వ్యాప్తంగా దాడులు చేశామని కమిషనర్ తెలిపారు. ట్రాఫిక్ నియ మా అమలుకు మరిన్ని స్పెషల్ డ్రైవ్‌లు చేబడతామని ఆయన తెలిపారు. సామాన్య పౌరులు ప్రజా రవా ణా వ్యవస్థను వా డుకోవాలని ఆయన సూచించారు. వ్యక్తిగత వాహనాలు అవసరం అయితే తప్ప వాడరాదని ఆయన కోరారు. వివిపి రాకపోకల సమయంలో ప్రజలు ట్రాఫిక్ పోలీసుల కు సహకరించాలని కమిషనర్ కో రారు. ఈ దాడుల్లో సిటీ ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొత్త ట్రాఫిక్ నియమాలపై ద్విచక్ర వాహనదారుడి మండిపాటు

### మోటార్‌సైకిల్‌ను కాల్చివేసిన వైనం



కాలిపోతున్న ద్విచక్రవాహనం

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** జంట నగరాలలో సోమవారం నుంచి అమల్లో వచ్చిన నూతన ట్రాఫిక్ నియమాలపై ఓ ద్విచక్ర వాహనదారుడు ఆగ్రహం చెం దాడు. ఇందుకు నిరసనగా తన ద్విచక్ర వాహనాన్ని పెట్రోల్ పోసి నిప్పంటిం చాడు. అమీర్‌పేట్‌లోని మైత్రీ వనం వద్ద సాయం త్రం నాలుగున్నర గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. మైత్రి వనం వద్ద ట్రాఫిక్ నియమాలను అందరు గౌరవించాలని ఆ సమయంలో ట్రాఫిక్ పోలీసులు ప్రచారం చేస్తుండానే అశోక్ అనే ఓ మొబైల్ షాప్ యజమాని తన ద్విచక్ర వాహనంపై రాంగ్ రూట్లో వచ్చాడు. అక్కడే వున్న ట్రాఫిక్ పోలీసులు ఆ వాహనాన్ని ఆపి అశోక్‌ను మందలించి ఇలా చేయడం వల్ల నీతో పా టు ఎదుటివారికి కూడా ప్రమాదం కదా...? అని తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ కొంత ఆవేశంతో మాట్లాడగా పోలీసులు కూడా గట్టిగా మందలించి జరిమానా రా సేందుకు రెడీ అవుతుండగా అశోక్ తన వాహనాన్ని అక్కడే వదిలేసి తన దుకాణానికి వెళ్లి బాటిల్‌లో పెట్రోల్ తెచ్చి అందరు చూస్తుండగానే వాహనంపై పోసి నిప్పటిం చారు. దీంతో పోలీసులతో పాటు అక్కడ వున్న వారు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఈ ఘటనపై అశోక్‌పై కేసు నమోదైనట్లు సమాచారం. రోడ్డుపై వాహనాన్ని ఆ పి పెట్రోల్ పోసి నిప్పంటించడం కింద అతనిపై కేసు నమోదయ్యినట్లుగా తెలిసింది.

# వైఎస్ బిడ్డగా వచ్చా.. మీకు అండగా ఉంటా

### నన్ను ఆశీర్వదిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా

## చిన్నశంకరంపేట పాదయాత్రలో వైఎస్ షర్మిల

**చిన్నశంకరంపేట, అక్టోబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రాన్నే సరిగ్గా పరిపాలించట్లేదు.. దేశాన్నే ఎలా పరిపాలిస్తారని వైఎస్సార్‌టిపి అధినేత్రి వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. ప్రజాప్రస్థానం యాత్ర సోమవారం మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం మాందా పూర్ మీదుగా కొర్విపల్లికి చేరింది. అక్కడి మహిళలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కున్నా రు. ఆర్టీకి కార్మికులను కెసిఆర్ ఆగం చేశారని, ఇప్పుడు వీఆర్ఏలను కూడ ఆగంచేసే పనిలో ఉన్నారని షర్మిల దుయ్యబట్టారు. వారు దీక్ష చేస్తూ నెలలుగా గడుస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నా కేసీఆర్‌కు పట్టడం లేదన్నారు. యాత్ర గవ్వలపల్లి చౌరస్తాకు చేరుకోగా మహిళలతో బతుకమ్మ ఆడారు. బంగారు తెలంగాణగా ఉన్న రాష్ట్రాన్ని, అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత ముఖ్యమంత్రిదేనని అన్నారు. అనేకమంది త్యాగాలు చేసి, లాఠీ దెబ్బలు తింటేనే తెలంగాణ ఏర్పడిందని, దొంగ దీక్షలు చేసిన ముఖ్యమంత్రి తానే సాధించానని చెప్పుకోవడం సిగ్గు చేటని అన్నారు. తెలంగాణ గాంధీనని చెప్పుకోవడంపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు. మహిళలకు, నిరుద్యోగులకు నిరుద్యోగభృతి ఇస్తానని ముఖ్యమంత్రి మోసం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌టిపి అధికారంలోకి రాగానే వృద్ధులందరికి మూడు వేల వరకు పెన్షన్లు అందిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి పనులు ఏవైనా సరే, మెఘా కృష్ణారెడ్డికే ఎందుకు ఇస్తున్నారని ఆయన కేసీఆర్‌కు కమీషన్లు అందించే వారని ఆరోపించారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని పేదలందరికి అందేలా చేస్తానని అన్నారు. రాజశేఖర్‌రెడ్డి బిడ్డగా మీ ముందుకు వచ్చానని, నన్ను గెలిపిస్తే అభివృద్ధి అనేది ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని అన్నారు.



మెదక్ జిల్లా చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

# ఖరీఫ్‌లో 149.92 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి

గత ఐదేళ్లకంటే సగటు 6.98 మిలియన్ టన్నులు అధికం
వ్యవసాయ మంత్రిత్వ శాఖ ముందస్తు అంచనాలు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఖరీఫ్ సీజనులో వివిధ పంటలకు సంబంధించి దేశ వ్యాప్తంగా 149.92 మిలియన్ టన్నుల మేర ఆహార ధాన్యాల దిగుబడి వస్తుందని కేంద్రం మొదటి ముందస్తు అంచనాలను వేసింది. ఇది గత 5 సంవత్సరాలు అంటే 2016-17 నుండి 2020-21 వ్యవసాయ సంవత్సరం వరకూ సగటు ఆహార ధాన్యాల ఉత్పత్తి కంటే 6.98 మిలియన్ టన్నులు ఎక్కువ. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికారులు సోమవారం వెల్లడించిన వివరాల ప్రకారం ఈ ఖరీఫ్ సీజనులో దేశ వ్యాప్తంగా 104.99 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేయగా, గత ఐదు సంవత్సరాల (2016-17 నుండి 2020-21 వరకూ) సగటు ఖరీఫ్ బియ్యం ఉత్పత్తి 100.59 మిలియన్ టన్నుల కంటే ఇది 4.40 మిలియన్ టన్నులు ఎక్కువ కావడం విశేషం. అలాగే దేశంలో రికార్డు స్థాయిలో మొక్కజొన్న 23.10 మిలియన్ టన్నులు ఉత్పత్తి అవుతుందని అంచనా వేయగా, ఇది ఐదేళ్ల సగటు మొక్కజొన్న ఉత్పత్తి 19.89 మిలియన్ టన్నుల కంటే 3.21 మిలియన్ టన్నులు ఎక్కువ.
పప్పులు 8.37 మిలియన్ టన్నులు, ముతక తృణ ధాన్యాలు 36.56 మిలియన్ టన్నులు, పత్తి ఒక్కో బేలు 170 కిలోల చెప్పున 34.19 మిలియన్ బేళ్లు, జనపనార ఒక్కో బేలు 180 కిలోల చొప్పున 10.09 మిలియన్ బేళ్లు, నూనె గింజలు 23.57 మిలియన్ టన్నులు, వేరుశెనగ 8.37 మిలియన్ టన్నులు, సోయాబీన్ 12.89 మిలియన్ టన్నుల మేర ఉత్పత్తి అవుతుందని అంచనాల్లో పేర్కొన్నారు. ఇక చెరకు ఉత్పత్తి రికార్డు స్తాఇలో 465.05 మిలియన్ టన్నులుగా అంచనా వేయగా, చెరకు ఉత్పత్తి సగటు 373.46 మిలియన్ టన్నుల కంటే 91.59 మిలియన్ టన్నులు ఎక్కువ.

# కాంగ్రెస్‌లో చేరిన టిఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** టిఆర్ఎస్‌కు చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కొడంగల్ మండలానికి చెందిన 30 మంది కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలోని నేతలు కాంగ్రెస్‌లో చేరారు. టిపిసిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ చేరిన నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.



## దళిత కాంగ్రెస్ చైర్మన్ ప్రీతం తండ్రికి పిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి నివాళులు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** పిసిసి దళిత కాంగ్రెస్ చైర్మన్ ప్రీతం తండ్రి బాబు చిత్రపటానికి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. రేవంత్‌రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం లేదని విమర్శించడం సరికాదు

### మాజీ ఎంపి వి.హనుమంతరావు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం లేదని బిజెపి విమర్శించడం సరికాదని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ దేశం కోసం రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీ ప్రాణాలు అర్పించారన్నారు సోనియాగాంధీకి ప్రధానమంత్రి పదవి వచ్చినా తీసుకోలేదన్నారు. ఏఐసిసి ఎన్నికల్లో మల్లిఖార్జున ఖర్గే, శశిథరూర్ పోటీలో ఉన్నారన్నారు. మల్లిఖార్జున ఖర్గేకి గ్రౌండ్ రియాల్టీ తెలుసునన్నారు. శశిథరూర్‌కు ఏమీ తెలియదన్నారు. మల్లిఖార్జునఖర్గే డిబేట్స్‌కి రావాలని శశిథరూర్ అనడం సరికాదన్నారు. శశిథరూర్ చెబుతున్నది బ్రిటన్ సంస్కృతి అన్నారు. బ్రిటీష్ సంస్కృతి ఇక్కడికి తీసుకురావాలని శశితరూర్ చూస్తున్నాడా? అని ప్రశ్నించారు. రాహుల్ తెలంగాణలో పాదయాత్రతో మునుగోడు ఉప ఎన్నిక ప్రచారానికి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు.

# ఆర్థిక సంక్షోభం వల్లే దేశంలో అధిక ధరల పెరుగుదల

● ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఎస్ బోస్




నారాయణగూడ చౌరస్తాలో నిరసన ప్రదర్శన చేస్తున్న కార్మికులు

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 3, ప్రభాతవార్త:** దేశంలో ధరలు రోజురోజుకు పెరగడానికి పెట్టుబడిదారి వ్యవస్థలో చోటుచేసుకున్న ఆర్థిక సంక్షోభమే కారణమని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎస్.బోస్ ఆరోపిం చారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న, అమలు చేస్తున్న తిరోగమన విధానాల వల్లనే దేశం ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు పెరుగుదలకు వ్యతిరేకంగా ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య (డబ్ల్యుఎఫ్ టియు) ఇచ్చిన పిలుపు మేరకు జాతీయ కార్మిక సంఘాల ఆదేశాల మేరకు ఎఐటియుసి, సిఐటియు, ఎఐయుటియుసి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నారాయణగూడ చౌరస్తాలో అనేకమంది కార్మికులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అమెరికన్ సామ్రాజ్యం యుద్ధాలను ప్రోత్సహించి యుద్ధ పరికరాలను అమ్మకానికి పెట్టిందని, సంస్కరణల పేరుతో మోడీ ప్రభుత్వం కార్మిక వర్గంపై దాడికి పూనుకుందని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా కార్మిక సంఘం పెట్టుకునే హక్కును, సంప్రదింపుల హక్కును మోడీ పభుత్వం ధ్వంసం చేస్తున్నదని ఆరోపించారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం సంపన్నవర్గాలకు అండగా ఉంటూ దేశాన్ని దోపిడీ చేసి ఊడిగం చేస్తున్నదని విమర్శించారు. ఎఐయుటియుసి నాయకుడు శ్రీధర్ మాట్లాడుతూ రెండో ప్రపంచ యుద్ధకాలంలో ప్రపంచ కార్మిక సంఘం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నేతలు సిటి గోపాలరావు, రాజుభట్, మొట్టె నర్సింహా, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా మూడు వంగడాలు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్తగా మూడు వంగడాలు అందుబాటులోకి వచ్చాయి. జగిత్యాల పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో రూపొందించిన జేసీఎస్ 3202 నువ్వు రకం, పెద్దపల్లి జిల్లా కూనారం వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో రూపొందించిన కేఎస్ఎం 7048 (తెలంగాణ రైస్ -6), కేఎస్ఎం 6965 (తెలంగాణ రైస్ 7) రకాలను భారత వ్యవసాయ పరిశోధన మండలి గుర్తించి వాటిని నోటిఫై చేసింది. వరిలో ఈ రెండు రకాలు దొడ్డు గింజ కలిగి ఉండగా, నువ్వు రకం అధిక దిగుబడిని ఇస్తుందని శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది. వీటితోపాటు పొలాస పరిశోధన కేంద్రంలో రూపొందించిన జేసీఎస్ 1020 నువ్వు రకం, జేజీఎల్ 28545, జేజీఎల్ 27356 వరి రకాలను అధికారికంగా విడుదల చేసేందుకు సిఫారసు చేసింది.



# చినబాబు, వంశీ గారికి జీవితాంతం రుణపడి ఉంటా: హీరో గణేష్

ఫార్చ్యూన్ ఫోర్ సినిమాతో కలిసి ప్రముఖ నిర్మాత సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మించిన చిత్రం 'స్వాతి ముత్యం'. గణేష్, వర్షబొల్లమ్మ జంటగా నటించిన ఈ చిత్రంతో లక్ష్మణ్ కె.కృష్ణ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. విభిన్న కథాం శంతో వినోదభరతమైన కుటుంబ కథాచిత్రంగా రూపొందిన ఈ చిత్రం దసరా కానుకగా అక్టోబరు 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికగా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు యువ సంచలనం నవీన్ పొలిశెట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందంతో పాటు ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్, ఎస్.రాధాకృష్ణ (చినబాబు), బెల్లంకొండ శ్రీనివాస్, సిద్ధూ జొన్నలగడ్డ తదితరులు పాల్గొన్నారు.

చిత్ర దర్శకుడు లక్ష్మణ్ మాట్లాడుతూ, ఇది నా మొదటి సినిమా. సినిమా చాలా బాగా వచ్చింది. స్వాతిముత్యం చిత్రం రావడానికి మొదటి కారణం గణేష్. నేను చెప్పిన కథ విని ఇది నేను తీయగలనని నమ్మిన గణేష్‌కి ధన్యవాదాలు. నా సినిమాలో భాగమైనందుకు వర్షకి ధన్యవాదాలు.ఈ సినిమాకి రావు రమేష్ గారి పాత్ర ప్రధాన బలం అన్నారు. నాగవంశీగారు కథ విని, నేను కథ చెప్పే విధానం, నా డెమో ఫిల్మ్‌చూసి నన్ను నమ్మి అవకాశమిచ్చారు. నాగవంశీ గారికి, అలాగే మాకు అండగా నిలిచిన చినబాబు గారికి ధన్యవాదాలు అన్నారు.

రావు రమేష్ మాట్లాడుతూ, ఇది విజయం సాధించాలని కోరుకోవడానికి అన్ని అర్హతలు ఉన్న సినిమా. ధైర్యంగా చెప్పొచ్చు. ఈ సినిమా కచ్చితంగా విజయం సాధిస్తుందన్నారు.

వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ చినబాబు గారు, వంశీ గారు కొత్త వారికి అవకాశం ఇవ్వడం వారి గొప్పతనం. దర్శకుడులు లక్ష్మణ్ చాలా నిజాయితీ గల వ్యక్తి, ఆయనకు చాలా స్పష్టత ఉంది. ఆయన చాలా పెద్ద దర్శకుడు అవుతాడని ఆశిస్తున్నాను.

చిత్ర నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, పిలవగానే ఈ వేడుకకు వచ్చి వినోదాన్ని పంచిన నవీన్‌కి ధన్యవాదాలు. అక్టోబర్ 5న స్వాతిముత్యం సినిమా వస్తుంది. ఈ సినిమా అసలు నిరాశపరచదు. థియేటర్‌కి వచ్చిన అందరికీ కచ్చితంగా వినోదాన్ని పంచుతుంది. మెగాస్టార్ చిరంజీవి గారు ఆయన సినిమా ఫంక్షన్‌లో వర్షంలో తడుస్తూ కూడా గుర్తు పెట్టు కొని మా సినిమా గురించి మాట్లాడినం దుకు ఆయనకు హృదయపూర్వకధన్యవాదాలు అన్నారు.

గణేష్ మాట్లాడుతూ, మమ్మల్ని ఆశీర్వదించడానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. నేను తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడానికి ఒక మంచి కథ రావట్లేదు అనుకుంటున్న సమయంలో లక్ష్మణ్ నా దగ్గరకు వచ్చి ఈ కథ చెప్పారు. ఈ కథ చేస్తే తెలుగు ప్రేక్షకులు కచ్చితంగా నన్ను ఆదరిస్తారు అని నమ్మి ఈ కథ సితార వారు దగ్గరకు తీసుకెళ్లడం జరిగింది. సితార వారు కూడా ఇది మంచి సినిమా అవుతుందని నమ్మి, అన్నీ సమకూర్చి, ఎక్కడా తగ్గకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. దసరా మన తెలుగు వారికి చాలా పెద్ద పండుగ. దసరాకు ఎన్ని మంచి సినిమాలు వచ్చిన ఆదరిస్తారని తెలుగు ప్రేక్షకులు ఎన్నోసార్లు రుజువు చేశారు. అలాగే మా సినిమాని కూడా ఆదరిస్తారని నమ్ముతున్నామన్నారు.

# 'స్వాతిముత్యం' చాలా బాగుంటుంది

## వర్ష బొల్లమ్మ



ఫార్చ్యూన్ ఫోర్ సినిమాతో కలిస ప్రమేఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ర్మించిన చిత్రం 'స్వాతిముత్యం'. గణేష్, వర్ష బొల్లమ్మ జటగా నటించిన ఈ చిత్రంతో లక్ష్మణ్ కె. కృష్ణ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రం దసర కానుకగా అక్టోబర్ 5న ాానుంది. ఈ చిత్రంలో కథానియికగా నటించిన వర్ష బొల్లమ్మ విలేకర్లతో ముచ్చటించింది..

**సినిమాలో హీరోని మీరు డామినేట్ చేశారా? లేక మిమ్మల్ని ఆయన డామినేట్ చేశారు?**

సినిమాలో పాత్రపరంగా చేస్తే నాపత్ర కొంచెం డామినేటింగ్‌గానే ఉంటుంది. గణేష్ పాత్ర చాలా అమా యకంగా ఉంటుంది. నేను పోషించిన భాగ్యలక్ష్మి పాత్ర ఒక స్కూల్ టీచర్. ఆ పాత్రకు తగ్గట్లు కొంచెం పెత్తనం చూపిస్తాను.

**ఈ సినిమా ఒప్పుకోవడానికి కారణం?**

నిజాయితీగా చెప్పాలంటే ఇది నా మొదటి సితార ఎంటర్టైన్‌మెంట్ సినిమా అని చెప్పారు. ఆ తర్వాత కథ చెప్పారు. సితార లాంటి పెద్ద సంస్థలో అవకాశం అనగానే చేయాలనుకున్నా అయితే కథ విన్నాక చాలా నచ్చింది. సినిమాఖచ్చితంగా చయాలి అనిపించింది.

**ఈ కథలో మీకు నచ్చిన అంశాలు ఏమిటి?**

నాకు ఇలా సహజత్వానికి దగ్గరగా ఉండే కథలు అంటే ఇష్టం. ఈ కథలో కొత్తదనం ఉంది. పాత్రలలో చాలా లోతు ఉంది. కథనాలు ఆసక్తికరంగా ఉంటాయి.

**మీ డ్రీమ్ రోల్ ఏమిటి?**

ఈ అమ్మాయి ఇలాంటి పాత్ర కూడా చేస్తుందా అని అనుకునే లాంటి పాత్ర చేయాలని ఉంది. ప్రతినాయిక ఛాయలు ఉన్న సైకోపాత్ర దొరికితే బాగా చేయగలనని నాకు నమ్మకంఉంది.

**దర్శకుడు లక్ష్మణ్ గరించి చెప్పండి?**

చిన్న టౌన్ నుంచి వచ్చిన ఎరిలో కాస్త అమాయకత్వం ఉంటుంది.అది ఆయనలోనూ, ఆయన రచనలోనూ కనిపిస్తుంది. ఆయన రచన నాకు చాలా నచ్చింది. ఆయనకు చాలా స్పష్టత ఉంటుంది.



# 'నీతో' చిత్రం నుండి 'లలనా మధుర కలనా' పాట విడుదల

అభిరామ్ వర్మ, సాత్వికా రాజ్ హీరో హీరోయిన్లుగా, డైరెక్టర్ బాలుశర్మ దర్శకత్వం వహించిన మూవీ 'నీతో'. పృథ్వీ క్రియేషన్స్, మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాకు ఏవీఆర్ స్వామీ, కీర్తన, స్నేహాల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా రిలీజైన ఈ చిత్రట్రైలర్‌కు అనూహ్య స్పందన లభించింది. యూత్‌కు కనెక్ట్ అయ్యే డైలాగ్స్ ఉన్నాయిందులో. ఈ చిత్రానికి వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. 'లలనా మధుర కలనా ' అనే లిరికల్ వీడియో రిలీజ్ చేసింది చిత్ర యూనిట్. వరుణ్ వంశి బి రచించిన ఈ పాటను హరిహరన్ ఆలపించారు. 'నీతో' చిత్రానికి సుందర్ రామకృష్ణ సినిమాటోగ్రఫీ, మార్తాండ్ కె.వెంకటేశ్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. ఉన్నత నిర్మాణ విలువలతో తెరకెక్కిన 'నీతో' త్వరలో రిలీజ్ కానుంది.

# అంచనాలను పెంచుతున్న 'రుద్రాంగి' ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్



ఎం.ఎల్ఏ,కవి గాయకుడు రసమయి బాలకిషన్, రసమయి ఫిలిమ్స్ బ్యానర్‌తో ఈ సినిమా భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. దానికి సింబధించిన ప్రీ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ని నిర్మాతలు ఇటీవల విడుదల చేసిన వెంటనే అందరి దృష్టిని ఆకర్షించింది.

అలా ఈ రోజు 'రుద్రంగి' ఫస్ట్‌లుక్‌ను టైటిల్ మోసన్ పోస్టర్‌ని చిత్ర బృందం విడుదల చేయగా అందులో నటుడు జగపతి బాబుని భీకరంగా, జాలి-దయ లేని 'భీమ్‌రావ్ దొర'గా పరిచయం చేసారు. ఉత్కంఠ పెంచేలా ఉండే నపథ్య సంగీతంతో తీసుకెళుత, 'రుద్రంగి నాది, రుద్రాంగి బిలాంగ్స్ టుమీ' అని జగపతిబాబు డైలాగ్‌తో ముగించేపులో ప్రేక్షకుల వెంట్రుకలు నిక్కబొడుచుకుంటాయి.

కంటెంట్తో వెళ్లే కథతో, మంచి సినిమాలని ప్రేక్షకులకి అందించాలనుకే నిర్మాతలతో 'రుద్రంగి' చిత్రాన్ని పేరొందిన నటులు జగపతిబాబు, ఆశిష్ గాంధీ, గానవి లక్ష్మణ్ విమలా రామన్, మమతా మోహన్‌దాస్, కాలకేయ ప్రభాకర్ సదానందం తదితరులులతో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి అజయ్ సామ్రాట్ దర్శకత్వం వహిస్తున్నారు.

# పాన్ ఇండియా బాలల చిత్రం 'లిల్లీ' ఫస్ట్ లుక్



గోపురం స్టూడియోస్ పతాకంపై కె.బాబురెడ్డి, జి.సతీష్ కుమార్‌లు నిర్మించిన చిత్రానికి శివమ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నేహ లీడ్‌రోల్‌లో వేదాంత్ వర్మ, ప్రణితారెడ్డి బాల నటులుగా నటించిన ఈచిత్రంలో రాజ్‌వీర్ ముఖ్యపాత్రలో నటించారు. హైదరాబాద్‌లో 'లిలీ' సినిమా ప్రమోషన్‌ను లాంఛనంగా ప్రారంభించింది చిత్ర యూనిట్. ముఖ్య అతిథిగా హాజరైన దర్శకుడు వివివి నాయక్ లిల్లీ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో పాటు సినిమాలోని ఎమోషనల్ సాంగ్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా దర్శకుడు వివి వినాయక్ మాట్లాడుతూ, దర్శకుడు శివమ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం కేన్సర్‌పై పోరాటం మీద ఉంటుంది. పోస్టర్ చాలా క్రియేటివ్‌గా యూనిక్‌గా ఉంది. దర్శకుడు శివమ్ పెద్ద దర్శకుడు అవ్వాలి. కేన్సర్‌ని ఓ డైనోసార్‌తో పోలిస్తూ, పోస్టర్ డిజైన్ చేసిన విధానం నచ్చింది. ఆయనకు మంచి అవకాశాలు రావాలి. అలగే సీనియర్ నటుడు శివ కృష్ణ సినిమా మీద ఎంతో ప్యాషన్ ఉన్న నటుడు. ఆయనతో నేను చెన్న కేశవ రెడ్డి చేసా. ఇటీవల ఈ సినిమా రీ రిలీజ్ అయినప్పుడు నాకు ఫోన్ చేసి, సినిమా రికార్డుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో నటించిన మిగతాపిల్లలకి మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా అన్నారు.

నటుడు శివ కృష్ణ మాట్లాడుతూ, నా కెరీర్‌లో చాలా మంది దర్శకులతో పనిచేశా. కానీ వివి వినాయక్ అంత కూల్ పర్సన్‌ని నేను ఇంది వరకు చూడలేదన్నారు. ఆయనతో పని చేయడం నా అదృష్టం అన్నారు.

దర్శకుడు శివమ్ మాట్లాడుతూ, లిల్లీ చిత్రంతో పాటు లిల్లీ పాత్రలో నటించిన నేహ నా జీవితానికి టర్నింగ్‌పాయింట్. 32యేళ్ల క్రితం మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన అంజలి సినిమానేఈ చిత్రానికి ఇన్స్‌పిరేషన్. లిల్లీ చిత్రాన్ని తెరకెక్కించిన తర్వాత ఆ చిత్ర దర్శకుడు మణి సార్‌కి ఏకలవ్య శిష్యుణ్ని నేను అని గర్వంగా చెప్పుకుంటున్నా అన్నారు.

నిర్మాత బాబురెడ్డి మాట్లాడుతూ దర్శకుడు శివమ్‌కి నేను మొదట చెప్పింది సినిమాలో మందు, సిగరెట్, ఎటువంటి వల్గారిటీ లేకుండా ఉంటే సినిమా చేస్తా అని చెప్పాను, అలాంటి కథనే చెప్పి నను ఒప్పించాడు. అందుకే ఈ సినిమా తీశా. పిల్లల్ని దేవుళ్లంటారు కదా! లిల్లీ సినిమా చూస్తే అలా ఎందుకంటారో అర్థమవుతుంది అన్నారు.

నిర్మాత సతీష్ మాట్లాడుతూ, పిల్లలంటేనే ఎమోషన్. కూతురున్న ప్రతి తల్లిదండ్రులు లిల్లీ లాంటి బంగారుతల్లి మా ఇంట్లో కూడా ఉంటే బావుండు అనుకుంటారు అన్నారు.

ప్రముఖ నటుడు శివకృష్ణ మాట్లాడుతూ ఇలాంటి మంచి సినిమాలు ఎప్పుడో ఓ సారి మాత్రమే మన తలుపు తట్టుకుని మన దగ్గరికి వస్తాయి. ఈ చిత్రంలో నటించిన నేహ, దివ్యతో పాటు నా మనవడు వేదాంత్‌వర్మ కూడా ఎంతో చక్కగా నటించారన్నారు.

ముఖ్యపాత్రలో నటించిన రాజ్‌వీర్ మాట్లాడుతూ, నా మొదటి చిత్రం ఇలాంటి టీమ్‌త్ పనిచేయడం, సినిమాలోని పిల్లలతో కలిసి ముఖ్యపాత్రలో నటించడం మంచి అనుభూతి. ఒక నటునిగా చక్కని ప్రారంభం అనుకుంటున్నా అన్నారు.

ఈ కార్యక్రమంలో కీలకమైన రియల్‌లైఫ్ పాత్రలో నటించిన మలయాళం మీరో రాజీవ్‌పిళ్లై, బాలీవుడ్ నటి మిషెల్ షాలు పాల్గొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: ఎస్.రాజ్‌కుమార్, సంగీతం: ఆంటో ఫ్రాన్సిస్, ఎడిటర్: లోకేష్ కడలి, ఫైనల్‌మిక్సింగ్: సినోయ్ జోసెఫ్, సౌండ్: జుబిన్ రాజ్, విఎఫ్ఎక్స్: ఆర్క్ వర్క్స్.

# లూసిఫర్‌లో లేని పది సర్‌ప్రైజ్‌లు గాడ్‌ఫాదర్‌లో వుంటాయి

## దర్శకుడు మోహన్‌రాజా ఇంటర్వ్యూ



భారతీయ చిత్రపరిశ్రమలోని ఇద్దరు మెగాస్టార్లు చిరంజీవి, సల్మాన్‌ఖాన్ కలిసి నటిస్తున్న ఆల్ టైమ్ బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గాడ్‌ఫాదర్' ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ మూవీ. స్టైలిష్ ఫిల్మ్ మేకర్ మోహన్ రాజా దర్శకత్వం వహించారు. నయనతార, సత్యదేవ్ కీలకపాత్రలు పోషించారు. ఈ సినిమా అక్టోబర్ 5న దసరా కానుగా విడుదల కానుంది. తెలుగు, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదలౌతున్న నేపథ్యంలో దర్శకుడు మోహన్‌రాజ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలు పంచుకున్నారు.

**దాదాపు ఇరవై ఏళ్ల తర్వాత మళ్లీ తెలుగు సినిమా చేయడం ఎలా అనిపించింది?**

చాలా ఆనందంగా వుంది. తమిళనాడులో పుట్టాను. కానీ దర్శఉడిగా పుట్టింది మాత్రం తెలుగులోనే. నాన్నగారు వేసిన బాటలఅట ప్రయాణిస్తున్నాం. అయితే నాకు తెలుగు పరిశ్రమకి దూరంగా వున్నాననే భావన లేదు. వరుసగా ఆరు తెలుగు సినిమాలని తమిళ్ రీమేక్ చేశా. అలాగే తనివరువన్ ఇక్కడ ధ్రువగా రావడం కూడా ఆనందగా వుంది.

**లూసిఫర్ గాడ్‌ఫాదర్‌గా తెరకెక్కించే క్రమంలో ఏమైనా మార్పులు చేశారు?**

లూసవిఫర్‌లో లేని ఒక కోణం గాడ్‌ఫారలో వుంటుంది. కథని అలానే వుంచి ఫ్రెష్ స్క్రీన్‌ప్లే చేశాను. గాడ్‌ఫాదర్ స్క్రీన్లో చాలా సర్‌ప్రైజింగా వుంటుంది. ఇందులో హీరోతోపాటు మరో పది పాత్రలు కూడా గెలుస్తాయి. మలయాళంలో చూడని పది పాత్రలు ఇందులో వేరే రూపంలో వుంటాయి.

**సత్యదేవ్‌ను తీసుకోవడాని కారణం?**

ఇందులో ట్రిక్కి విలన్‌పాత్ర వుంది. చక్కగా పెర్‌ఫార్మ్ చేసే విలన్ కావాలి. దానికోసం సత్యదేవ్‌ను తీసుకున్నాం. సినిమా చూసిన తర్వాత చిరంజీవిగారు సత్యదేవ్ పాత్రే అందరికీ గుర్తుంటుంది. ఎప్పుడైనా హీరోకి విలన్ కష్టమైన సమస్యలు ఇస్తేనే స్క్రీన్‌ప్లే మజాగా వుంటుంది. ఇందులో సత్యదేవ్ దిమ్మరిగే ప్రాబ్లమ్స్ ఇస్తారు.

**చిరంజీవి, సల్మాన్‌ఖాన్‌లతో పనిచేయడం ఎలా అనిపించింది?**

చిరంజీవి, సల్మాన్‌ఖాన్‌లాంటి ఇద్దరు మెగాస్టార్లని డైరెక్ట్ చేయడం అంత సులవైన విషయం కాదు. చాలా ఒత్తిడి వుంటుంది. అయితే మెగాస్టార్ చిరంజీవిగారు ఆ ఒత్తిడిని తీసేశారు. సల్మాన్‌ఖాన్ కూడా చాలా కూల్‌గా వుంటారు. చిరంజీవిగారిపై వున్న ప్రేమతో ఈ సినిమా చేశారు సల్మాన్.

**మిగతా పాత్రల గురించి**

ఇందులో పది పాత్రలు ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయి. చిరంజీవి, సల్మాన్, నయనతార, సత్యదేవ్, మురళిశర్మ, సునీల్, సముద్రఖని, షఫీ, బ్రహ్మాజీ ఇలా పాత్రలన్నీ ప్రేక్షకులనిఅరెస్ట్‌చేస్తాయి. ఇందులో పూర్తిగారు జర్నలిస్ట్‌గా కనిపిస్తారు.

**గాడ్‌పాదర్ 2 వుంటుందా?**

మలయాళంలో లూసిఫర్ 2 మొదలైంది. ప్రస్తుతం నా దృష్టిమాత్రం గాడ్‌ఫాదర్ సీక్వెల్‌కి మంచి కంటెంట్ వుంది. తనివరువన్ సీక్వెల్ ఆలోచన కూడావుంది.



## కెజిఎఫ్ తరహాలో బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌తో

# 'నవాబ్' ఇంట్రో వీడియో

ముఖేష్ గుప్తా, అనన్య నాగళ్ల హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా నవాబ్. ఈ చిత్రంలో రామరాజ్, మురళీ శర్మ, రాహుల్ దేవ్, శ్రవణ్ రాఘవేంద్ర, పాయల్ ముఖర్జీ, స్నేహ గుప్త ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈచిత్రాన్ని నమో క్రియోషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నంబర్ 2గా ఆర్ఎం నిర్మిస్తున్నారు. రవి చరణ్ దర్శకత్వం వహిస్తున్నారు. నవాజ్ మూవీ క్యారెక్టర్ ఇంట్రో ప్రెస్‌మీట్ తాజాగా హైదరాబాద్‌లో నిర్వహించారు.

ఈ సందర్భంగా దర్శకుడు రవి చరణ్ మాట్లాడుతూ, నా మొదటి సినిమా నల్లమల. కొత్త దర్శకుడు అని చూడకుండా నా మొదటి సినిమాను బాగా ఆదరించారు. మీడియా, సినీ ప్రముఖులు సహకారం అందించారు. అందరి సపోర్ట్‌తో మంచి విజయం అందుకున్నాం. మీరు ఇచ్చిన ఉత్సాహంతో ఈ నవాబ్ మూవీని రూపొందిస్తున్నాం. ఇదొక కొత్త తరహా ప్రయత్నం. పూర్తిగా డంపింగ్ యార్డ్‌లో సాగే కథతో మూవీ తెరకెక్కిస్తున్నాం. కథ గురించిన పూర్తి వివరాలు త్వరలో తెలియచేస్తాం. నవాబ్ క్యారెక్టర్స్ ఇంట్రో మీకు నచ్చిందని అనుకుంటున్నాం. రెండో సినిమాకు అవకాశం ఇచ్చిన నిర్మాత ఆర్ఎం గారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. మా హీరో ముఖేష్ గుప్తా తెలుగు వారు కాదు. ఆర్నెళ్లు తెలుగు నేర్చుకుని అద్భుతంగా నటిస్తున్నారు. నాకు సపోర్టు చేస్తున్న టెక్నీషియన్స్ మిత్రులకు థాంక్స్ అన్నారు.

హీరో ముఖేష్ గుప్తా మాట్లాడుతూ నవాబ్ మూవీలో హీరోగా నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. నన్ను సెలెక్ట్ చేసుకున్నందుకు దర్శకుడు రవిచరణ్‌కు థాంక్స్ చెబుతున్నానన్నారు.

నటుడు రామ రాజ్ మాట్లాడుతూ గత చిత్రం నల్లమలలో రవి చరణ్ అన్న మంచి క్యారెక్టర్ ఇచ్చారు. ఈ సినిమాలో దమ్కీ దాస్ అనే పాత్రలో నటిస్తున్నాను. నాకు అవకాశం ఇచ్చిన రవి చరణ్ అన్నకు థాంక్స్ అన్నారు.

సినిమాటోగ్రాఫర్ రమేష్ కెఆర్ మాట్లాడుతూ నల్లమల టీజర్ చూసినప్పుడు ఎవరీ దర్శకుడు ఇంత వైవిధ్యంగా సినిమా చేశాడు. అలాగే క్యారెక్టర్ ఆర్టిస్ట్ అమిత్‌ను హీరోగా కొత్తగాచూపించాడు. సబ్జెక్ట్‌కు సరిపోయే నటులను ఈ డైరెక్టర్ ఎంపిక చేస్తాడని అర్థమైంది. నల్లమల రిలీజ్ తర్వాత దర్శకుడు రవి చరణ్‌కు కంగ్రాట్స్ అన్నారు. డంప్ యార్డ్‌లో షూటింగ్ చేయడం కష్టం. ఒరిజినల్ డంప్ యార్డ్‌లో షూటింగ్ చేయడం కష్టం. దీని కోసం 10,12 ఎకరాల్లో ఒక డంప్ యార్డ్‌ను సెట్‌లా క్రియేట్ చేశాడు దర్శకుడు. అలాగే దీని కోసం వర్క్ షాప్స్ పెట్టాడు. అలా ఫుల్‌గా ప్రిపేర్ అయి మంచి సినిమా చేశాడు అన్నారు. ఈ చిత్రానికి కొరియోగ్రఫీ: ప్రేమ్ రక్షిత్, సంగీతం: పిఆర్ సినిమాటోగ్రఫీ: రమేష్ కెఆర్, విఎఫ్ఎక్స్ చందు ఆది అండ్ టీమ్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ గొల్లమూడి రమేష్, పిఆర్‌వో జిఎస్కే మీడియా, నిర్మాత ఆర్ఎం, రచన దర్శత్వం: రవి చరణ్.

# 'లెహరాయి' చిత్రం నుండి 'బేబీ ఒసేయ్ బేబీ' సాంగ్ విడుదల



బెక్కం వేణుగోపాల్ సమర్పణలో ఎస్ఎల్ఎస్ మూవీస్ నిర్మాణ సంస్థలో రంజిత్, సౌమ్య మీనన్ హీరో హీరోయిన్స్‌గా, ధర్మపురి ఫేం గగన్ విహారి, రావురమేష్, సీనియర్ నరేష్, అలీ నటీనటులుగా రామకృష్ణ పరమహంసని దర్శకుడిగా పరిచయం చేస్తూ మద్దిరెడ్డి శ్రీనివాస్ నిర్మిస్తున్న చిత్రం లెహరాయి. ఇదివరకే ఈ చిత్రం నుంచి రిలీజైన టీజర్‌కు, సాంగ్స్‌కు విశేష స్పందన లభించింది. ఇక సంగీత దర్శకుడు ఘంటాడి కృష్ణ ఈ చిత్రంతో జీకే ఈజ్ బ్యాక్ అన్నట్టు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేశారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదలైన గుప్పెడంత సాంగ్ మిలియన్ వ్యూస్ తెచ్చుకుంది. ఈ సక్సెస్‌ని పురస్కరించుకుని లెహరాయి చిత్రం నుండి 'బేబీ ఒసేయ్ బేబీ'అనే మరోసాంగ్‌ను కూడా విడుదల చేశారు మేకర్స్. గేయ రచయిత కాసర్ల శ్యామ్ రచించిన ఈ పాటని సాకేత్, కీర్తన శర్మ ఆలపించారు. ఈ చిత్రంలో ఏడు పాటలు ఉన్నట్లు దర్శకుడు రామకృష్ణ పరమహంస తెలిపారు. ఈ చిత్రాన్ని నిర్మాత బెక్కం వేణుగోపాల్ సమర్పిస్తున్నారు. రంజిత్, సౌమ్య మీనన్, గగన్ విహారి, రావురమేష్, సీనియర్ నరేష్, అలీ, సత్యం రాజేష్, జబర్దస్త్ రాంప్రసాద్‌లు ఇతర పాత్రల్లో



# నవరాత్రుల విశేషాలు-విశిష్టతలు

ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు గల తొమ్మిది రోజులను శరన్నవ రాత్రులు లేక దేవీ నవరాత్రులు లేక దుర్గా నవరాత్రులు అంటారు. తర్వాత రోజు విజయ దశమి త్రిమూర్తుల భార్యలే త్రిశక్తులు ఈ త్రిశక్తులు ముగ్గురునీ కలిపి కొలిచే పండుగే దసరా దేవీ నవరాత్రులలో దుర్గా, లక్ష్మీ, సరస్వతులను ఆరాధిస్తాం. ఇచ్ఛా శక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తికి ప్రతీకలైన వీరు ముగ్గురూ శుంభ, విశుంభర, ధూమ్రాక్ష, మధుకైటభ, రక్తాశు, జిహ్వాది, రక్తసిక్త, మాయా, బల అనే తొమ్మిది మందిని సంహరిస్తారు. 'దేవి' అనగా త్రిపుర సుందరి. ఆది పరాశక్తి దేవి యొక్క అంశములే దుర్గ, లక్ష్మి, సరస్వతులు. చివరి రోజు మహా త్రిపుర సుందరి మహిషాసురుని సంహరిస్తుంది. అదే విజయదశమి.

చీకటి అజ్ఞానమునకు చిహ్నం. మానవత్వంలో ప్రవేశించిన కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యము, మనస్సు, చిత్తము, అహంకారమనే చీకట్లను పారద్రోలి, జ్ఞాన ప్రకాశమును అనుభవించు నిమిత్తమై చేసే ఆరాధనా ఉత్సవమే నవరాత్రులు. నవరాత్రులకు సంబంధించి ఓ పురాణ గాథ ఉంది. మహిషాసురుని ప్రోత్సాహంతో పైన చెప్పిరన తొమ్మిది మంది రాక్షసులు బ్రహ్మను గురించి కఠిన తపస్సు చేసే అనేక వరాలు పొందుతారు. దానితో అహంకారం పెరిగిపోయిన ఆ తొమ్మిది మంది రాక్షసులు ముల్లోకాలను భయభ్రాంతులను చేస్తారు. ఒక్క స్త్రీల వలన తప్ప, యితరుల వలన మరణం సంభవించకుండా ఉండటం రాక్షసులు పొందిన వరాల్లో ఒకటి స్త్రీ అయితే అబల కాబట్టి ఆమె వలన తమకు హాని ఉండదనే ధీమా రాక్షసులది. ముల్లోక వాసుల ప్రార్థనలు మన్నించి, రాక్షసులకు బ్రహ్మ యిచ్చిన వరాలను దృష్టిలో ఉంచుకుని త్రిమూర్తులు తమ శక్తులు అన్నింటినీ సమన్వయం చేసి దేనికి ప్రసాదిస్తారు. తమ ఆయుధాలను కూడా దేవికి ఇచ్చేరు. ఇదీ ఆ పురాణ కథ.

తొమ్మిది రకాలైన దుష్ట ప్రవృత్తులు ప్రవేశించునపుడు, మానవుని హృదయంలో నిరంతరం రాజసిక, తామసిక ప్రవృత్తులు విలయతాండవం చేస్తాయి. తొమ్మిది విధాలైన దుష్టప్రవృత్తులు తొమ్మిది మంది రాక్షసులకు ప్రతీకలు. అప్పుడు ఆత్మ చైతన్యం మానవునికి, అతనిలోని ఇచ్ఛా. క్రియా, జ్ఞాన శక్తులను ప్రొది చేసి దుష్ట ప్రవృతులను అణచివేసి శక్తిని అందిస్తుంది. అనేదే నవరాత్రుల అంతరార్థమని పెద్దలు చెబుతారు. వేదాల ప్రకారం దుర్గాదేవి శక్తికి ప్రతీక దుర్గాదేవి ఈ నవరాత్రులలో తొమ్మిది వేర్వేరు రూపాల్లో అలంకరింపబడి పూజింపబడుతుంది. అందుచేత నవదుర్గలుగా పిలుస్తారు. ఈ నవదుర్గలు కష్టాలను నివృతి చేస్తాయి అనేది విశ్వాసం.



అమ్మవారి ఆలయాల్లో ఒక్కో ఆలయంలో ఒక్కో పద్ధతిలో (ఒక్కో రకమైన రూపాలంకరణలో) అమ్మవారిని రోజుకో రూపంలో ఆలంకరించి ఆర్చిస్తారు. విజయవాడలోని దుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని మొదటి రోజు పాడ్యమి నాడు. స్వర్ణ కవచాలంకృత కనక దుర్గగా, రెండోరోజు బాలా త్రిపుర సుందరిగా, మూడోరోజు గాయత్రీదేవిగా, నాలుగవ రోజు అన్నపూర్ణాదేవిగా, అయిదవ రోజు మహా సరస్వతీ దేవిగా, ఆరవ రోజు లలితా త్రిపుర సుందరిగా, ఏడవ రోజు మహాలక్ష్మిగా, ఎనిమిదవ రోజు దుర్గాదేవిగా, తొమ్మిదవరోజు మహిషాసుర మర్ధినిగా రోజుకో రూపంలో అలంకరించి ఆర్చిస్తారు.

దశమినాడు రాజ రాజేశ్వరిగా పూజించి అర్చిస్తారు.

శ్రీశైలం భ్రమరాంబికాదేవి అమ్మవారి ఆలయంలో, అమ్మవారిని నవదుర్గలుగా తొమ్మిది రోజులు పూజిస్తారు. మొదటి రోజు శైలపుత్రి (హిమాలయాల కుమార్తె ప్రేరణ యొక్క దేవతా) రెండవ రోజు బ్రహ్మదారిణి (తపస్సు చేస్తూ బ్రహ్మచర్యస్థితి, పవిత్ర అధ్యయన దేవత). మూడవ రోజు చంద్రఘంట (చంద్రుణ్ణి హారంలో ధరించిన, సాధన యొక్క లేక ఆనందం యొక్క దేవత) నాలుగవ రోజు కూష్మాండ (కాఠిన్యాన్ని శుద్ధిచేసే దేవత). ఐందవరోజు స్కందమాత (స్కంధుని తల్లి దైవత్వాన్ని పెంపొందించేదేవత) ఆరవరోజు కాత్యాయని (దేవతలకు సహాయం చేయడానికి అవతరించిన ఋషి కాత్యాయనుని కుమార్తె సదా పవిత్రతను ఇచ్చే పవిత్ర దేవత). ఏడవ రోజు కాళరాత్రిగా (అహంకారాన్ని అధిగమించే.. రాత్రి దేవత) ఎనిమిదవ రోజు మహాగౌరి (శివుని భార్య గొప్ప ప్రకాశ పంతమైన దేవత) తొమ్మిదవ రోజు సిద్ధిధాత్రి (సిద్ధి ప్రదాత ఆధ్యాత్మిక శక్తులను యిచ్చేదేవత పరిపూర్ణతను ప్రసాదించే దేవత) ఇలా తొమ్మిది దేవతా రూపాలుచో అమ్మ వారిని అలంకరించి అర్చిస్తారు. మనం పైన చెప్పుకున్న పేర్లు, పరమాత్మ యొక్క ఆత్మచే వెల్లడించ బడ్డాయనేది విశ్వాసం విజయదశమినాడు శ్రీ భ్రమరాంబికా దేవిగా ఆరాధిస్తారు. ఈ నవరాత్రులలో బొమ్మల కొలువును కూడా ఏర్పాటు చేస్తారు. ప్రతిరోజు పూజలు చేసి, సాయంకాలం ముత్తైదువులకు తాంబూలాలతో పేరంటాలిస్తారు. ఆశీస్సులు తీసుకుంటారు. తొమ్మిది మెట్ల వరుసలలో బొమ్మల కొలువును ఏర్పాటు చేయటం ప్రశస్తమని పెద్దలు చెబుతారు. ఈ బొమ్మల కొలువు ఏర్పాటు పిల్లలలో సృజనాత్మకతకు దోహదం చేస్తుంది. ఆధ్యాత్మికత, సామాజిక తత్వాలను పరోక్షంగా పాదు కొలువుతుంది. విశిష్టతలు, విశేషాలు, సంప్రదాయకత, ఆధ్యాత్మిక నేపథ్యం, సందడీ సమారోహం మిళితమైన దేవీ నవరాత్రులు హిందువులందరికీ ప్రశస్తమైన పర్వదినాలు

**- రమాప్రసాద్ ఆదిభట్ల**

## నేటి అలంకరణ

# శ్రీ మహిషాసురమర్దినిగా దుర్గమ్మ



**" మహిషమస్తకనృత్త వినోదిని స్ఫుటరణన్మణి నూపుర మేఖలా**
**జననరక్షణ మోక్ష విధాయిని జయతి శుంభ నిశుంభ నిషూదిని "**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో నవమి తిథిన అమ్మవారు మహిషాసురమర్దినిగా దర్శనమిస్తుంది. దేవీ నవావతారాలలో అత్యుగ్రరూపం మహిషాసురమర్దినీదేవి. ఆశ్వయుజ శుద్ధ నవమి రోజున అమ్మ మహిషాసురమర్దినిగా అవతరించి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేసింది. ధర్మ విజయానికి సంకేతంగా ఆశ్వయుజ శుద్ధనవమినే 'మహర్నవమి' గా భక్తులు ఉత్సవం జరుపుకొంటారు. సింహ వాహనారూఢియై పాశం, పరుశు, త్రిశూలం, చక్రం, ఖడ్గం, విల్లు, ఆదిగా గల ఆయుధాలను ధరించిన అమ్మ సకల దేవతల అంశాలతో మహాశక్తి రూపంతో ఈ రోజున దుర్గమ్మవారు దర్శనమిస్తుంది. మహిషాసురుడనే రాక్షసుడిని సంహరించిన అమ్మను మహిషాసురమర్దినీదేవీగా పూజిస్తే శత్రుభయం తొలగిపోయి సకల విజయాలు కలుగుతాయి. విజయవాడలో ఇంద్రకీలాద్రిపై అమ్మవారు ఆ ఉగ్రరూపంతోనే పూర్వకాలంలో దర్శనమిచ్చేది. ఆ తల్లి ఉగ్రరూపాన్ని శ్రీ చక్రంలోకి ప్రతిపాదించి 'అయిగిరి నందిని నందిత మేథిని' అంటూ స్తుతిస్తూ స్తోత్రం చేశాడు శంకరాచార్య స్వామివారు. దీంతో అమ్మవారు శాంతస్వరూపిణిగా సకల జీవకోటిని తన చల్లని చూపులతో అనుగ్రహిస్తోంది. ఈ అమ్మను పూజిస్తే సకల దేవతలను పూజించిన ఫలితం లభిస్తుంది.

**అలంకారం:** అమ్మవారిని మిరప పండు వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.


**మంత్రం:** "ఓం ఐం హ్రీం శ్రీం సర్వసమ్మోహిన్యైస్వాహా" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. చండీ సప్తసతి హోమం చెయ్యాలి.

**నైవేద్యం:** చిత్రాన్నం (పులిహోర), గారెలు, వడపప్పు , పానకం నివేదన చెయ్యాలి.

**భట్టిప్రోలు నటరాజ కుమార్,** ప్రభాతవార్త, విజయవాడ

# పండగ వేళలో పోషకాలు..

మహిళలకు భక్తి ఎక్కువ. నవరాత్రుల్లో రోజూ ఒంటిపూట ఉంటూ.. త్వరగా నీరసపడిపోతుంది. కష్టపడి ఎలాగో పూర్తి చేస్తారు. అలాకాకుండా ఈ రోజుల్లోనూ పోషకాహారం తీసుకుంటే ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉండొచ్చు అంటున్నారు నిపుణులు. పండగరోజులను నీరసంగా, నిరుత్సాహంగా మార్చకూడదు. ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే, పూజలు చేస్తూనే ఉత్సాహంగా దాండియా, బతుకమ్మ కూడా ఆడొచ్చు అంటున్నారు నిపుణులు. ఇందుకోసం రోజంతా ఆహారానికి దేరంగా ఉండాల్సి అవసరం లేదంటున్నారు.



భోజనానికి బదులుగా టొమాటో, కీరదోస, క్యారెట్, డికించిన ఆకు కూరలు వంటివి తీసుకుంటే మంచిది. బొప్పాయి, యాపిల్, జామ వంటి పండ్లను గంటకు ఒకటి తీసుకున్నా చాలు. శరీరానికి పోషకాలు అందుతాయి. నీరసం దరిచేరదు. పండ్ల రసాలకు దూరంగా ఉండటం మంచిది. వీటితో చక్కెర అధికంగా చేరే ప్రమాదం ఉంది.

**పాల ఉత్పత్తులు ....** పనీర్, పెరుగు, మజ్జిగ వంటి పాల ఉత్పత్తులు తక్షణ శక్తినిస్తాయి. ప్రొటీన్లు, కాల్షియం అందేలా చేస్తాయి. రాత్రి సమయాల్లో అల్పాహారంగా ఒక జొన్నరొట్టె, సగ్గుబియ్యం కిచిడీ, అటుకులు లేదా మరమరాల ఉప్మా వంటివి తీసుకుంటే తేలికగా జీర్ణమవుతాయి. శక్తినిస్తాయి ఏడెనిమిది గ్లాసుల నీఇని తాగితే డీహైడ్రేషన్ కాదు ఎండు ఫలాలతో కావాల్సినన్ని పోషకాలు అందుతాయి.

**పీచు...** రోజులో కనీసం నాలుగైదు రకాల పండ్లను తీసుకోవాలి. ఎక్కువ పీచు ఉండేవి ఎంచుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. శరీరం లో మలినాలు బయటకు వెళతాయి. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు ఆరోగ్యాన్ని పరిరక్షి స్తాయి. శరీరానికి తగిన శక్తి అందాలంటే కార్పొహైడ్రేట్లు కూడా చాలా అవసరం. పీచు ఎక్కువగా ఉండే గింజ ధాన్యాలు. ఆకుకూర లు, బంగాళాదుంప, చిలగడదుంప వంటివి తప్పక తీసుకోవాలి. వీటిలోపీచు ఎక్కువగా, కార్బొహైడ్రేట్లు, బి6, సి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఆలూ ద్వారా సి విటమిన్, పొటాషియం, చిలగడదుంపతో విటమిన్ ఎ, బి5 అందుతాయి. సూక్ష్మపోషకాలు ఉండే గింజధాన్యాలు ప్రొటీన్లు సహా ఆరోగ్యకరమైన కొవ్వు, పీచు, ఖనిజ లవణాలను అందిస్తాయి. తామర విత్తనాల్లో ఇనుము, కాల్షియ ం, పీచు, ప్రొటీన్లు, మెగ్నీషియం వంటివి ఉంటాయి. దీన్ని ఆహారంలో ఉండేలా జాగ్రత్తపడితే మంచిది. ❑

# బాధ్యత తెలిసేలా..

కొంతమంది అబ్బాయిలు స్కూల్‌లో ప్రతిరోజు పుస్తకం లేదా పెన్సిల్ వంటివి ఏదో ఒకటి పోగొట్టుకొని ఇంటికొస్తాడు. కొంత మంది అమ్మయిలు తమ పని కూడా తాము చేసుకోలేరు. ఇలా పిల్లలు వారి పనులపై వారికే ఆసక్తి లేకుండా ఉంటే భవిష్యత్తులో బాధ్యత తెలియని వ్యక్తులుగా ఎదిగే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. బాల్యం నుంచే బాధ్యత తెలిసేలా పెంచాలంటున్నారు. పిల్లలు ఏదైనా వస్తువు కనిపించడం లేదనుకున్నారనుకోండి.



వాటిని తిరిగి కొనిస్తే, వాటి విలువ, వస్తువును జాగ్రత్తగా ఉంచుకోవాలన్న బాధ్యత వారికి ఎప్పటికీ తెలీదు. పోగొట్టినా అమ్మానాన్న కొనిస్తారనే భరోసాతో ఉంటారు. కాబట్టి, ఇంట్లో హోంవర్క్ చేసిన తర్వాత తమ పుస్తకాలు, రబ్బరు, పెన్సిల్ వంటివి సర్దుకునేలా చూడండి. అవసరమైతే హెచ్చరించాలి. పోగొట్టుకుంటే పదే పదే కొనివ్వనని చెప్పాలి. అప్పుడే వారికి బాధ్యత అలవడుతుంది. స్కూల్ నుంచి వచ్చేటప్పుడూ బ్యాగులో అన్నీ ఉన్నాయా లేదా అని చెక్ చేసుకోవడం అలవాటు చేసుకుంటారు.

భాగస్వామ్యం.. పచారీ సామాన్లు కొనడానికి వెళ్లినప్పుడు పిల్లలనూ తీసుకెళ్లాలి. కావాల్సిన సామాన్ల వివరాలను కాగితంపై రాసే పని వారికప్పజెప్పాలి. దుకాణానికి వెళ్లాక పట్టికలో ఉన్న సామాన్లన్నీ కొంటున్నామో లేదో చెక్ చేసే పని వారికే ఇవ్వాలి. బిల్ కట్టిన తర్వాత బ్యాగులో అవన్నీ ఉన్నాయా లేదా చూడమనాలి. ఇవన్నీ వారికి బాధ్యత నేర్పుతాయి. మన సామాన్లు అనే భావన వారిలో మరింత బాధ్యతగా చూసుకోవాలనే ఆలోచనను కలిగిస్తుంది. ఈ అలవాట్లు వారిని బాధ్యతాయుతమైన వ్యక్తులుగా ఎదిగేలా చేస్తుంది.

చదువు సహా.. కందిపోతారనో, అలసిపోతారనో ఆలోచించక ఇంట్లోనూ కొన్ని పనులను అప్పగించాలి. మంచినీటి సీసాలు నింపడం, మొక్కలకు నీళ్లు పోయడం, అందరూ భోజనానికి కూర్చున్నప్పుడు ప్లేట్లు, మంచినీళ్ల గ్లాసులు సర్ధమనడం వంటి చిన్నచిన్న పనులు అలవాటు చేయాలి. వారి దుస్తులను వాళ్లనే అలమరల్లో సర్దుకోమనడం, బొమ్మలను దాయడం, వారానికికొకసారి వారి గదిని వారే శుభ్రపరచాలని చెప్పడం వంటివీ బాధ్యతలను నేర్పిస్తాయి. క్రమేపీ వారి పనులను వారే చేసుకోవడం మొదలుపెడ తారు. మొదట బద్ధకించినప్పుడు మనమై వారికి సాయం చేస్తే చాలు. నెమ్మదిగా నేర్చుకుంటారు. ❑

# చీరెల సొగసు చూడతరమా!

దసరాతో పండగల సీజన్ మొదలైనట్టే, నవరాత్రులు కాగానే దీపావళి, ఆ తరువాత ఆ వెంటనే సంక్రాంతి. ఈ ప్రత్యేక రోజులో మీ లుక్ గురించి ఆలోచించారా? పూజైనా, పండగైనా చీరను మించింది లేదు. అయితే సందర్భానికి తగినట్టుగా ఒకోక్క వెరైటీ చీరను ధరించి అందరినీ ఆకట్టుకోండి..










# అమ్మయ్యాకా.. అందంగా !

పిల్లలు పుట్టాక అందం తగ్గిందని బాధపడే మహిళలు ఎంతమందో! **హార్మోన్లు, మందులు కొంత కారణమైతే.. పిల్లల** ఆలనాపాలనలో పడి చేసే అశ్రద్ధ ఇంకో కారణం. అలాకాకూడదంటే. మీకు మీరు కొంత సమయం కేటాయించుకోవాలి మరి!



రాత్రుళ్లు చర్మం తనకు తాను కొన్ని మార్పుల్ని చేసుకుం టుంది. శరీరంలోని మలినాల్ని బయటకు పంపించేస్తుంది. మీరు చేయాల్సిందల్లా బయటి నుంచీ దానిని కాస్త శుభ్రంగా ఉంచడమే! కాబట్టి.. పడుకునే ముందు తక్కువ గాఢత ఉన్న క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.

- రెండు, మూడు రోజుకోసారి ఆవిరి పట్టాలి. వారానికోసారి స్క్రబ్‌ను ఉపయోగిస్తే మృతకణాలు తొలగడంతోపాటు ముఖమూ మృదువుగా మారుతుంది. స్నానం సయంలో సెనగపిండి, బియ్యప్పిండిని సమపాళ్లలో తీసుకుని, నీటితో కలిపి ముఖానికి రుద్ది కడిగేసినా చాలు.
- మాయిశ్చరైజర్ చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. గుర్తుండట్లేదు అనిపించిందా.. పిల్లలకు స్నానం తర్వాత తప్పక రాస్తారు కదా! ఆ సమయంలోనే మీ ముఖానికీ పట్టించేయండి. వాళ్ల బాడీ ఆయిల్, లోషన్ దైన్నైనా రాసుకోవచ్చు. సులువే అనిపిస్తోంది కదా! పాటించేయండి మరి. ❑

## టి20 సిరీస్ క్లీన్ స్వీప్ కోసం

# మూడో మ్యాచ్‌కు టీమిండియా రెడీ




### నాగ్‌పూర్‌గ్రౌండ్‌లో దక్షిణాఫ్రికాతో నేడు చివరిమ్యాచ్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతోమూడు టి20ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిలిగుండగానే గెలిచిన టీమిండియా తుదిపోరుకు సిద్ధం అయింది. పరుగుల వర్షం కురిసిన రెండో టి20లో బ్యాటింగ్ బలతంతో గట్టెక్కిన టీమిండియా బౌలింగ్ లోపాలను సరిదిద్దుకోవడంపై ఫోకస్‌పెట్టింది. మంగళవారం నాగ్‌పూర్ వేదికగా జరిగే మూడో టి20కి సమాయత్తం అయింది. సిరీస్‌లో గెలిచినా బౌలింగ్ వైఫల్యం టీమిండియాను కలవరపెడుతోంది. ఇప్పటికే సిరీస్ నెగ్గడంతోమ ఊడో టి20లో బెంచ్ బలాన్ని పరీక్షించే అవకాశం ఉంది. దాంతోనే ఈమ్యాచ్‌లో బరిలోకి దిగే తుదిజట్టుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక రెండో టి20లో కాస్త అసౌకర్యంగా కనిపించిన రోహిత్‌శర్మ మూడో టి20 ఆడటంపై సందేహాలున్నాయి. బ్యాటింగ్ సందర్భంగా స్కూప్‌షాట్ ఆడే ప్రయత్నంలో రోహిత్ ఎడమ మణికట్టుకు బంతి బలంగా తాకింది. ఫిజియోవచ్చి ప్రథమ చికత్స చేయడంతో తన ఆటకొనసాగించాడు. ఫీల్డింగ్‌లోకూడా రోహిత్ అసౌకర్యంగా కనిపించాడు. మైదానంలో ఉక్కపోతకారణంగా ఆతని ముకునుంచి రక్తం కారింది. ఈక్రమంలోనే రోహిత్‌కు రెస్ట్‌ఇచ్చే ఛాన్స్ లేకపోలేదు. రోహిత్ రెస్ట్‌లోకివెళితే రాహుల్ జట్టుసారధిగా వస్తాడు. ఇంగ్లండ్‌లో కౌంటీ క్రికెట్ ఆడుతున్న సిరాజ్‌ను భారత్‌కు రప్పించి బుమ్రాకు ప్రత్యామ్నాయంగా సిద్ధంచేసారు. కానీ రెండో టి20లో బెంచ్‌కే పరిమితంచేసింది. ఆస్ట్రేలియా సిరీస్‌నుంచి ఆడుతున్న హర్షల్ పటేల్‌కు రెస్ట్ ఇచ్చి సిరాజ్‌ను తీసుకునే ఛాన్స్ ఉంది. తనసూపర్ బ్యాటింగ్‌తో చెలరేగుతున్న సూర్యకుమార్ యాదవ్‌కు రెస్ట్‌ఇచ్చే అవకాశం ఉంది. అదేజరిగితే ఆతనిస్థానంలో స్టాండ్‌బై ప్లేయర్‌గా ఉన్న శ్రేయస్ అయ్యర్‌ను ఆడించనున్నారు. ఈమ్యాచ్‌లో రెండు మ్యాచ్‌లు ఆడిన పంత్‌కు బ్యాటింగ్‌చాన్స్ రాలేదు. స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్‌ప్లేస్‌కు ఢోకాలేదు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా చాహల్‌కు బదులు మరోసారి అశ్విన్ రానున్నాడు. దక్షిణాఫ్రికా జట్టులో ఎక్కువ ఎడమచేతి వాటం వాళ్లే ఉండటంతో టీమ్‌మేనేజ్‌మెంట్ అశ్వినివైపు మొగ్గుచూపుతోంది. చాహల్‌ను ఆడిస్తే అశ్విన్‌కు డౌటే. ఇక మూడో టి20కి తుదిజట్టుపరంగా రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లి, సూర్యకుమార్‌యాదవ్/శ్రేయస్ అయ్యర్, రిషబ్‌పంత్, దినేశ్‌కార్తీక్, అక్షర్‌పటేల్, హర్షల్‌పటేల్; మహ్మద్‌సిరాజ్, అర్షదీప్‌సింగ్, దీపక్‌చాహర్, రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్‌లు ఉంటారు.



## మూడో టి20కి కోహ్లీ గాయబ్!

**ముంబయి:** దక్షిణాఫ్రికాతో ప్రస్తుతం భారత్‌మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ ఆడుతున్నది. 2:0తేడాతో ఇప్పటికే టీమిండియా సిరీస్ కైవసంచేసుకుంది. ఇక సిరీస్‌లో చివరిదైన 3వ టి20కి స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీకి విశ్రాంతి ఇస్తున్నట్లు తెలుస్తోంది. నాల్గవతేదీ ఇండోర్‌లోని హోల్కర్‌క్రికెట్ స్టేడియంలో సిరీస్ ఫైనల్‌మ్యాచ్ జరుగుతుంది. ఈమ్యాచ్‌కు భారత స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ రెస్ట్‌తీసుకోనున్నాడు. టి20 ప్రపంచకప్‌కోసం భారత జట్టు ఆస్ట్రేలియాకు ఈనెల 6న బయలుదేరుతుంది. ముంబైనుంచి భారతజట్టు, ఆసీస్ వెళుతుంది. రెండురోజులు విరాట్ విశ్రాంతి తీసుకుని ఆరోతేదీ జట్టుతోకలుస్తాడు. ఇకపోతే ఇప్పటికే ముంబైలోని తన ఇంటికి కోహ్లీ వెళ్లాడు. ఆరో తేదీనుంచి భారత్ దక్షిణాఫ్రికాలమధ్య మూడు మ్యాచ్ వన్డే సిరీస్‌కూడా జరుగుతున్నది. ఇక వన్డేజట్టుకు శిఖర్‌ధావన్ కెప్టెన్‌గా వస్తే టి20 ప్రపంచకప్‌లో పాల్గొనే 15 మంది ఆటగాళ్లలో ఎవ్వరూ కూడా వన్డేసిరీస్‌లో ఆడట్లేదు. అయితే రిజర్వుప్లేయర్లు దీపక్‌చాహర్, రవిబిష్ణోయ్, శ్రేయస్ అయ్యర్‌మాత్రం వన్డేసిరీస్‌లో ఆడుతున్నారు. దీపక్ హుడా గాయపడటంతో దక్షిణాఫ్రికా సిరీస్‌లో భారత టి20 జట్టులోకి శ్రేయస్ అయ్యర్ ఎంపికయ్యాడు. చివరి టి20కి కోహ్లీ అందుబాటులోకి రాకపోవడంతో నంబర్3 స్థానంలో శ్రేయస్ అయ్యర్ ఆడే ఛాన్స్ ఉంది. ఇక బెంచ్‌సామర్థ్యం పరీక్షించేందుకు అవకాశాలురాని మిగతా ప్లేయర్లను చివరిమ్యాచ్‌లో ఆడించవచ్చు

## ఆసియాకప్‌లో భారత్ మహిళల మరో విక్టరీ

### రెండోమ్యాచ్‌లో 30 పరుగుల తేడాతో మలేసియాపై గెలుపు




**సిల్హౌటి:** మహిళల ఆసియాకప్ 2022లో భారత్ జట్టు వరుసగా రెండో మ్యాచ్‌లో విజయం సాధించింది. గత శనివారం శ్రీలంకపై 41 పరుగుల తేడాతో గెలుపొందిన భారత్‌మహిళలజట్టు ఈరోజు మలేసియాతో జరిగిన రెండోమ్యాచ్‌లో 30 పరుగుల తేడాతో డక్వర్త్‌లూయిస్‌పద్ధతిలో గెలిచింది. ఇక తర్వాత మ్యాచ్‌ని యుఎఇ వేదికగామంగళవారం ఆడనున్నది. మ్యాచ్‌లో టాస్ గెలిచిన మలేసియా భారత్‌ని ఫస్ట్ బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. దాంతో భారత్ ఇన్నింగ్స్‌ని ప్రారంభించిన షెఫాలివర్మ 46 పరుగులుచేసింది. 39 బంతుల్లో ఒకఫోరు, మూడు సిక్స్‌లు సాధించింది. మేఘన 53 బంతుల్లో 11ఫోర్లు, ఒకసిక్స్‌తోకలిపి 13.5 ఓవర్లకే 116 పరుగుల భాగస్వామ్యం సాధించారు. ఆ తర్వాత వచ్చిన రిచాఘోష్ 19 బంతుల్లో ఐదుఫోర్లు ఒక సిక్స్‌తో కలిపి 33 పరుగులుచేసి క్రీజులో ఉన్నంతసేపు దూకుడుగా ఆడింది. చివరిలో కిరణ్, రాధా యాదవ్ ఎనిమిదిపరుగులు, హేమలత పది పరుగులు నాటౌట్‌గా నిలిచి తక్కువ స్కోరుతో సరిపెట్టారు. అయినప్పటికీ భారత్ నాలుగు వికెట్ల నష్టానికి 181పరుగులు చేయగలిగింది. 182 పరుగుల లక్ష్యఛేదనలో మలేసియా టీమ్ 5.2 ఓవర్లు ముగిసే సమయానికి 16/2తో నిలిచింది. ఈ సమయంలో భారీ వర్షం పడటంతో మ్యాచ్‌కి అంతరాయం ఏర్పడగా ఔట్‌ఫీల్డ్ చిత్తడిగా మారింది. దాంతోమ్యాచ్‌జరిగే అవకాశం లేనందున డక్వర్త్‌లూయిస్ పద్దతిలో భారత్‌జట్టు 30 పరుగుల తేడాతో గెలుపొందినట్లు అంపైర్లుప్రకటించారు. మ్యాచ్‌కి వర్షం అంతరాయం కలిగించే సూచనలుండటంతో స్పిన్నర్లు దీప్తిశర్మ, రాజేశ్వరి గైక్వాడ్‌తో ఫస్ట్ ఐదు ఓవర్లని వేగంగా భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ వేయించడంగమనార్హం. చివరికి ఆమె ప్లాన్ వర్కవుట్ అయింది.



## చివరిసారిగా చిన్నస్వామి స్టేడియంకు డివిలియర్స్

**ముంబయి:** దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఎబి డివిలియర్స్ చివరిసారి బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియానికి రాబోతున్నాడు. ఐపిఎల్ 2023 సీజన్ భారత్‌లోనే జరుగుతుందని ఇప్పటికే బిసిసిఐ చీఫ్ గంగూలీ స్పష్టంచేయగా అలాగే టోర్నీలోని పదిజట్లు తమ సొంతగడ్డపై సగం మ్యాచ్‌లు ఆడుతున్నట్లుకూడా దాదా వెల్లడించాడు. దాంతో ఐపిఎల్ 2023సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్ చిన్నస్వామి స్టేడియంలో ఆడేమ్యాచ్‌లకు తాను వస్తున్నట్లు డివిలియర్స్ ప్రకటించాడు.

2018లో అంతర్జాతీయ క్రికెట్‌కి రిటైర్మెంట్‌ప్రకటించిన ఎబిడి 2021లో ఐపిఎల్‌కి కూడా గుడ్‌బై చెప్పాడు. కానీ ఆతడు ఐపిఎల్ రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు ఇటీవలి వార్తలు వచ్చాయి. తాను మునుపటి రిటైర్మెంట్ నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్లు స్పష్టంచేసిన ఎబి డివిలియర్స్ చిన్నస్వామి స్టేడియానికి వచ్చే ఏడాదికేవలం అభిమానులకు క్షమాపణలు చెప్పడానికి వస్తున్నట్లు తాజాగా వెల్లడించాడు. చిన్నస్వామి స్టేడియానికి వచ్చే ఏడాది తాను వెళతానని, కానీ క్రికెట్ ఆడటానికి మాత్రం కాదని, ఆర్సీబి ఇప్పటివరకూ ఐపిఎల్ టైటిల్ గెలవలేకపోయినందుకు అక్కడి అభిమానులకు క్షమాపణలు చెప్పేందుకు వెళతానని అలాగే గత దశాబ్దకాలంగా వారు అందించిన సపోర్టుకు థ్యాంక్స్ చెప్పాలనుకుంటున్నానని, నేను ఇక క్రికెట్ ఆడలేనని, ఎందుకంటే తన కుడి కంటికి సర్జరీ జరిగిందని డివిలియర్స్ స్పష్టంచేసాడు.

## పఠాన్‌వర్సస్‌జాన్సన్ గ్రౌండ్‌లో బాహాబాహీకి దిగిన క్రికెటర్లు



**జోధ్‌పూర్:** లెజెండ్స్ లీగ్‌క్రికెట్ ఆటగాళ్లమధ్య భారీ ఘర్షణకువేదిక అయింది. జోధ్‌పూర్‌వేదికగా బిల్వారా కింగ్స్, ఇండియా క్యాపిటల్స్ మధ్య రెండోతేదీ జరిగిన మ్యాచ్‌లో ఈఘర్షణ జరిగింది. బిల్వారా కింగ్స్ బ్యాటర్ యూసఫ్ పఠాన్, ఇండియాక్యాపిటల్స బౌలర్ మిచెల్ జాన్సన్‌లు సుమారు కొట్టుకునేంతపనిచేసారు. నాలుగు జట్లతో లెజెండ్స్ లీగ్‌క్రికెట్‌టోర్నమెంట్ జరుగుతుంది. ఇండియా క్యాపిటల్స్ మనిపాల్ టైగర్స్ బిల్వార కింగ్స్, గుజరాత్ జెయింట్స్ జట్లతో ఈ టోర్నీ జరుగుతోంది. ఈ క్రమంలో లీగ్‌దశ ముగిసాక మూడుజట్లు నాకౌట్‌కు అర్హత సాధించాయి. ఇండియా క్యాపిటల్స్, బిల్వార కింగ్స్ గుజరాత్‌జెయింట్లు నాకౌట్‌కు చేరాయి. ఇండియా క్యాపిటల్స్, బిల్వార కింగ్స్ మధ్య క్వాలిఫయర్ మ్యాచ్‌జరిగింది. జాన్సన్ బౌలింగ్‌లో యూసఫ్ పఠాన్ బౌండరీలు బాదాడు. ఇక ఓవర్ పూర్తయ్యాక వెళుతూ జాన్సన్ యూసఫ్‌పై నోరు పారేసుకున్నాడు. పఠాన్‌కూడా జాన్సన్‌వద్దకు దూసుకు వెళ్లాడు. దాంతో ఇద్దరిమధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఒకానొక సమయంలో యూసఫ్‌పఠాన్‌ను జాన్సన్ తోసేసాడుకూడా. వెంటనే అంపైర్‌యూసఫ్ పఠాన్‌ను అక్కడినుంచి తీసుకెళ్లిపోవడంతో కొట్టుకునేపరిస్థితులు తప్పాయి. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

## మూడు నెలల కనిష్టానికి సేవల రంగం

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** భారత తయారీ రంగ కార్యకలాపాలు సెప్టెంబర్‌లో మూడు నెలల కనిష్టానికి పడిపోయాయి. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు తగ్గడం, బలమైన వ్యాపార విశ్వాసం ఉన్నప్పటికీ డిమాండ్, ఉత్పత్తి తక్కువ స్థాయిలో పెరగడంతో ఎస్అండ్‌పి గ్లోబల్ మానుఫాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) కాస్త నెమ్మదించింది. ఆగస్టులో పిఎంఐ సూచి 56.2 పాయింట్లుగా నమోదైన తర్వాత గత నెలలో ఇది 55.1కి తగ్గింది. ఇదే సమయంలో కొత్త ఎగుమతుల ఆర్డర్లు వరుసగా ఆరవ నెలలో పెరిగాయి. 2022, మే నెలలో అత్యంత వేగంగా కొత్త ఆర్డర్లు పెరుగుతున్నాయని ఎస్అండ్‌పి గ్లోబల్ నివేదిక తెలిపింది. గత రెండేళ్లలోనే తక్కువ రేటుకు ఇన్‌పుట్ ఖర్చులు తగ్గినప్పటికీ, ముడి పదార్థాల కోసం ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ తగ్గడం, మాంద్యం ఆందోళనల నేపథ్యంలో దేశీయంగా కొత్త ఆర్డర్లు పెరుగుతున్నాయని వెల్లడించింది. కాగా పిఎంఐ సూచి 50 పాయింట్ల కంటే ఎక్కువగా ఉంటే వృద్ధిగానూ, దానికంటే తక్కువగా నమోదైతే క్షీణతగా పరిగణిస్తారు. అంతర్జాతీయ పరిణామాలు, ప్రపంచ మాంద్యం భయాలు ఉన్నప్పటికీ భారత తయారీ పరిశ్రమ మెరుగైన స్థితిలోనే ఉందని ఎస్అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు.



## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, అక్టోబరు 3:** దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధర సోమవారం భారీగా పెరిగింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22క్యారెట్లు, 24క్యారెట్ల బంగారం ధరల క్రయ, విక్రయాల్లో రూ.350 నుంచి రూ.380 మేర పెరుగుదల చోటు చేసుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 350, 24 క్యారెట్లు రూ.380 వరకు పెరిగింది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.47,050లుగా నమోదు కాగా, 24 క్యారెట్ల ధర రూ.51,330గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,850గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,110, ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.47వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,280గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.46,850గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,110గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.46,900గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,160గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,850గా ఉండగా, 24క్యారెట్లధర రూ.51,110గా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.46,850గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,110గా పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.46,880, 24 క్యారెట్ల ధర రూ.51,140గా ఉంది. లక్నోలో 22 క్యారెట్ల ధర రూ.47వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,280గా ఉంది. కోయంబత్తూరులో 22క్యారెట్ల ధర రూ.47,050, 24క్యారెట్ల ధర రూ.51,330 మేర ఉంటోంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.46,850గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,110గా నమోదైంది.




### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 113 |
| డ్రెస్డ్ | (Dressed) | 135 |
| విత్ స్కిన్ | (with skin) | 196 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 223 |

## స్టాక్ మార్కెట్లో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల లిస్టింగ్



**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు (ఆర్ఆర్‌బి)లను లిస్టింగ్‌కు అనుమతించడం ద్వారా పెట్టుబడుల సమీకరణ మార్గాలను పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ దిశలో ఆర్ఆర్‌బిలు పబ్లిక్ ఇష్యూలను చేపట్టేందుకు వీలుగా ఆర్థిక శాఖ ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసింది. ప్రాథమిక మూలాలు తదితర అంశాలను రూపొందించింది. వీటి ప్రకారం గత మూడేళ్లలో కనీసం రూ.300 కోట్ల నెట్‌వర్త్‌ను కలిగి ఉండాలి. అంతేకాకుండా నిబంధనలు డిమాండ్ చేస్తున్న 9శాతం లేదా అంతకు మించిన కనీస మూలధన నిష్పత్తిని గత మూడేళ్లలో నిలుపుకుని ఉండాలి. ఈ బాటలో మూడేళ్లుగా లాభాలు ఆర్జిస్తుండడంతోపాటు గత ఐదేళ్లలో మూడేళ్లు కనీసం రూ.15 కోట్లు నిర్వహణ లాభం సాధించిన సంస్థలే లిస్టింగ్‌కు అనుమతిస్తారు. సంస్థ నష్టాలు నమోదు చేసి ఉండకూడదు. గత ఐదేళ్లలో మూడేళ్లపాటు ఈక్విటీపై కనీసం 10 శాతం రిటర్నులు అందించిన సంస్థకు పబ్లిక్ ఇష్యూ చేపట్టేందుకు అర్హత లభిస్తుంది.

## ఇకపై ఔషధాలకు క్యూఆర్ కోడ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** దేశంలో నకిలీ మందుల బెడదను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకురాబోతోంది. బహిరంగ మార్కెట్లోకి వస్తున్న మందులపై ఇకపై క్యూఆర్ కోడ్ ముద్రణను తప్పనిసరి చేయాలని కేంద్రం యోచిస్తోంది. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వినియోగదారులు అవి అసలైనవా, నకిలీవా గుర్తించేందుకు వీలు పడుతుంది. ఔషధాలు ప్యాక్‌చేసే బాటిల్స్, జార్, ట్యూబ్, స్ట్రిప్‌లపై ఈ క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తారు. తొలుత 300 ఔషధాలపై ఈ క్యూఆర్ కోడ్‌లను ముద్రించేందుకు ప్రభుత్వం యోచిస్తోందని తెలిపింది. 100 రూపాయల కంటే ఎక్కువ విలువైన ఔషధాలపై




తొలిదశలో క్యూఆర్ కోడ్ ముద్రించి, అనంతరం మిగిలిన మందులకూ విస్తరించాలని భావిస్తోంది. ముఖ్యంగా విస్తృతంగా వినియోగించే బిపి, యాంటీ బయోటిక్స్, పెయిన్ కిల్లర్స్, విటమిన్ ఔషధాలను తయారుచేసే కంపెనీలకు క్యూఆర్ కోడ్ ముద్రణను తప్పనిసరి చేయనున్నట్లు తెలుస్తోంది. దేశంలో పలు చోట్ల ప్రముఖ కంపెనీల పేరిట నకిలీ మందులను విక్రయిస్తున్న ఉదంతాలు బయటకొస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## వాణిజ్యం

### వంట నూనె ధరలపై గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** దేశంలో వంటనూనె ధరలను స్థిరంగా ఉంచేందుకు ఇప్పటికే దిగుమతులపై రాయితీని కేంద్రం అమలుచేస్తోంది. తాజాగా పండుగల వేళ ఈ రాయితీని మరో ఆరు నెలలు అంటే మార్చి 31, 2023 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఆఫ్ ఇన్ డెరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ (సిబిఐసి) నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. దేశీయంగా సరఫరాను పెంచడంతో పాటు ధరలను అదుపులో ఉంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎడిబుల్ ఆయిల్ దిగుమతులపై రాయితీకస్టమ్స్ సుంకం తగ్గింపు గడువు 2023 మార్చి వరకు పెంచటం వల్ల ధరలు మరింతగా తగ్గే అవకాశం ఉంది. అంతర్జాతీయంగా ధరల పతనం అవుతున్నందున నూనెల ధరలు భారీగా తగ్గుతున్నాయి. సరఫరా వ్యవస్థలు మెరుగుపడడం, అంతర్జాతీయంగా ధరలు తగ్గదల, కొన్ని



దేశాల్లో ఉత్పత్తి పెరగడం, దేశంలోకి దిగుమతి సుంకం తగ్గుదల వంటి అనేక కారణాల వల్ల మన దేశంలో కుకింగ్ ఆయిల్స్ రిటైల్ ధరలు గణనీయంగా తగ్గాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం కారణంగా మార్చి 31, 2023 వరకు క్రూడ్ పామాయిల్, ఆర్‌బిడి పామోలిన్, క్రూడ్ సోయాబీన్ ఆయిల్, రిఫైండ్ సోయాబీన్ ఆయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్, రిఫైండ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌లపై ప్రస్తుత డ్యూటీ విధానంలో ఎలాంటి మార్పు ఉండదు. ప్రస్తుతం వీటిపై దిగుమతి సుంకం సున్నా రూపాయలుగా ఉంది. అయితే 5శాతం వ్యవసాయ, 10శాతం సామాజిక సంక్షేమ సెస్‌ను పరిగణనలోకి తీసుకుంటే, ముడి ఆయిల్స్‌పై సుంకం 5.5శాతానికి చేరుకుంటుంది. రిఫైండ్ పామాయిల్‌పై ప్రాథమిక కస్టమ్స్ సుంకం 12.5శాతం కాగా, సాంఘిక సంక్షేమ సెస్ 10 శాతంగా ఉంది. కాబట్టి ప్రభావవంతమైన ఛార్జ్ 13.75 శాతంగా ఉంది. రిఫైండ్ సోయాబీన్, రిఫైండ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై ప్రాథమిక కస్టమ్స్ సుంకం 17.5శాతం ఉండగా, 10శాతం సామాజిక సంక్షేమ సెస్‌ను పరిగణనలోకి తీసుకుంటే అది 19.25శాతానికి చేరుకుంటుంది.

## స్మార్ట్‌ఫోన్ కొనాలనుకునే వారికి కొన్ని సూచనలు

5జి

**ముంబై, అక్టోబరు 3:** ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 5జి నెట్‌వర్క్ సేవలను ప్రారంభించిన విషయం విదితమే. దీంతో దేశంలో 5జి నెట్‌వర్క్ సేవలు అధికారికంగా వినియోగించుకునే సౌకర్యం కలిగింది. ప్రస్తుతం టెలికం సంస్థ ఎయిర్‌టెక్ మాత్రమే ఎంపిక చేసిన ప్రాంతాల్లో 5జి సర్వీసుల్ని ప్రారంభించగా, జియో, వొడాఫోన్ ఐడియా, బిఎస్ఎన్ఎల్‌లు ఈ లేటెస్ట్ టెక్నాలజీ నెట్‌వర్క్‌లను వినియోగదారులకు అందించేందుకు ప్రయత్నాల్ని ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో 5జి5 నెట్‌వర్క్‌ల పనితీరు, సిమ్‌లు, నెట్‌వర్క్ ప్లాన్ ధరల సంగతి పక్కన పెడితే, కస్టమర్లు 5జి సపోర్ట్ చేసే ఫోన్‌లను కొనుగోలుచేసేందుకు అన్వేషిస్తున్నారు. 5జి నెటవర్క్‌లకు సపోర్ట్ చేసేలా మీ ఫోన్‌లో తప్పనిసరిగా 5జి చిప్‌సెట్ ఉండాలి. ఇక్కడ శుభ పరిణామం ఏంటంటే, ఇప్పటికే తయారుచేసిన కొత్త చిప్‌సెట్‌లు మిడ్ రేంజ్, ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌లకు 5జి నెట్‌వర్క్ సపోర్ట్ చేస్తున్నాయి. క్వాల్కమ్ ప్రాసెసర్ సపోర్ట్ చేసే ఫోన్‌లలో స్నాప్‌డ్రాగన్ 695, స్నాప్‌డ్రాగన్ 765జి, స్నాప్‌డ్రాగన్ 865, చిప్ సెట్‌లు డిఫాల్ట్‌గా 5జి నెట్‌వర్క్‌కి మద్దతు ఇస్తాయి. మీడియా టెక్ ప్రాసెసర్‌కు సపోర్ట్ చేసే ఫోన్‌లలో మీడియా టెక్ డైమెన్సిటీ సిరీస్ చిప్‌సెట్ ఉంటే 5జి నెట్‌వర్క్‌ను వినియోగించుకోవచ్చు. ఇందులో డైమెన్సిటీ 700 వంటి తక్కువ స్థాయి ఫోన్‌లు, అలాగే హై-ఎండ్ డైమెన్సిటీ 8100, డైమెన్సిటీ 9000 ఉన్నాయి. పాత జీ-సిరీస్, హీలియో సిరీస్ ఫోన్‌లు 5జీని వినియోగించుకోలేం.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.